WWW.ninadam.co.in
# నినాదం
తెలుగు దినపత్రిక
ఆదివారం ఏప్రిల్ 20, 2025
సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 213 | వెల - 7
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## త్వరలో భారత్‌కు ఎలాన్ మస్క్
### స్వయంగా ప్రకటించిన టెస్లా బాస్



**న్యూఢిల్లీ, (నినాదం):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలక డోజ్ శాఖ అధిపతిగా వ్యవహరిస్తున్న టెక్ టైకూన్, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ భారత పర్యటనకు రాబోతున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా

TV3 CHANNEL

చర్యలు అందరిపైనా...
### తనపైనేనా
మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్



2



# మరోమారు హైడ్రా దూకుడు
### ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌస్ కూల్చివేత - మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు

2లో..

**హైదరాబాద్, (నినాదం):** హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడిరది ఎవరన్నది చూడ కుండా కూల్చివేతలే టార్గెట్‌గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్‌ను కూల్చే శారు హైడ్రా అధికారులు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు.



# గాజాపై బాంబు దాడి

ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం మరోసారి భీకర స్థాయికి చేరుకుంది. గాజాపై ఇజ్రాయెల్ తీవ్రంగా విరుచుకుపడుతోంది. దీంతో కేవలం 48 గంటల్లోనే 90 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్టు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

48 గంటల్లోనే 90 మంది పాలస్తీనియన్లు మృతి

వివరాలు 2లో..

## గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం
- కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం
- మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్



**అహ్మదాబాద్,(నినాదం):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆర్‌ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడిరచగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను

▸▸తరువాయి2లో

## అభివృద్ధిలో ప్రపంచంతో
# తెలంగాణ పోటీ
### తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలి



**అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సీఎం రేవంత్

**హైదరాబాద్, (నినాదం):** అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

2



తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీ నది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీపరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు.

## పేదల కడుపునింపేందుకే
# సన్న బియ్యం
### అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- రూ.500 రూపాయల బోనస్ తో పెరిగిన సన్న బియ్యం సాగు
- పంపిణీతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ కు అడ్డుకట్ట
- రఘునాథపాలెం మండలంలో సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన చేసిన మంత్రి తుమ్మల, కలెక్టర్, సిపి



వివరాలు 12లో..

## కాంగీ కాకుల్లారా
- మీరెన్ని కుట్రలు చేసినా, ఏప్రిల్ 27న మొత్తం తెలంగాణ వరంగల్లో ఉండబోతున్నది
- బీఆర్‌ఎస్ సీనియర్ లీడర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్

▸▸తరువాయి2లో

## తెలంగాణలో రెండు
# రోజులు వర్షాలు
### ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్



2

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు– చేసుకోనున్నట్లు– తెలిపింది.

## ఎస్ఎల్బీసీలో డేంజర్ జోన్‌కు చేరిన
# సహాయక చర్యలు
### 24న తదుపరి చర్యలపై సమీక్ష ?



2

# వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం
### రేవంత్ పిచ్చి పనులతో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో అసహ్యం పెరిగింది



2

- కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు, దొంగనాటకాలు పనిచేయవు
- మూసీతో మురిసే రైతులు ఎందరు? వచ్చే ఉద్యోగాలు ఎన్ని ?
- 27న జరిగే ఆవిర్భావ సభకు దండులా కదలాలి
- బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో కేటీఆర్

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్‌లోని కాలనీలు, బస్తీల్లో పార్టీ జెండా ఎగురవేసి, 27న జరిగే ఆవిర్భావ సభ కోసం దండులా కదలాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ఈ-వేస్ట్ సేకరణలో
# ముందుండాలి
### అధికారులకు సూచించిన మంత్రినారాయణ
నెల్లూరు స్వచ్ఛకార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



**అమరావతి/నెల్లూరు, (నినాదం):** వైసీపీ ప్రభుత్వం చెత్తపన్నుపై పెట్టిన శ్రద్ధ పారిశుద్ధంపై పెట్టలేదని మంత్రి నారాయణ మండి పడ్డారు. మున్సిపాలిటీల నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. తరువాయి2లో

# మద్యం కుంభకోణంతో సంబంధం లేదు
### విజయసాయి చరిత్ర బయటపెడతా
### రాజ్‌కసిరెడ్డి ఆడియో విడుదల

**అమరావతి (నినాదం):** మద్యం కుంభకోణం కేసులో కొన్నాళ్లుగా తనపై అసత్య ప్రచారం జరుగుతోందని రాజ్ కసిరెడ్డి (కసిరెడ్డి రాజశేఖ ర్‌రెడ్డి) అన్నారు. తాను లేనప్పుడు సిట్ అధికారులు ఆఫీసుకు, ఇంటికి వచ్చి నోటీసులు ఇచ్చారన్నారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనపై చేసిన ఆరోపణలపై త్వరలోనే మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడిస్తానని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ఆడియోను విడుదల చేశారు. మద్యం స్కామ్‌లో సిట్ రెండు సార్లు నోటీసులు ఇచ్చింది. దీనిపై న్యాయస్థానానికి వెళ్లాను. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.



8గంటలపాటు
మిథున్ రెడ్డి
## విచారణ
లాయర్‌తో కలసి సిట్ విచారణకు హాజరు



వివరాలు 2లో..

## జిల్లాకో సైబర్ క్రైమ్
# పోలీస్ స్టేషన్
### గుంటూరు రేంజ్ అధికారులతో హోంమంత్రి సమీక్ష




**గుంటూరు, (నినాదం):** కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాని కూడా అన్నారు.

వివరాలు 2లో..

# విశాఖ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం




### ఓటింగ్‌లో పాల్గొన్న 74 మంది కూటమి సభ్యులు
ఎన్నికను బహిష్కరించిన వైకాపా - మేయర్ రేసులో పీలా శ్రీనివాస్
అభివృద్ధి కోసమే అవిశ్వాసం అన్న పల్లా శ్రీనివాస్

**విశాఖపట్నం, (నినాదం):** విశాఖ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయవంతమైంది. సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరుకావడంతో అవిశ్వాసం నెగ్గింది. శనివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం ప్రారంభమవగా.. ▸▸తరువాయి2లో

## అవిశ్వాసం గెలిచినా..
# విశ్వాసం కోల్పోయారు
- మేయర్ పీఠంతో భూములు కాజేసే యత్నం
- మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు

**విశాఖపట్టణం, (నినాదం):** గ్రేటర్ విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి దక్కించుకున్నా ప్రజల మనసుల్లో మాత్రం కూటమి ఓడిరదని మాజీమంత్రి వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ అన్నారు. మేయర్ పీఠాన్ని అడ్డం పెట్టుకుని



2

# తిరుమల పవిత్రతను కాపాడండి
**చెత్తా చెదారంతో అపవిత్రం చేయవద్దు - ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని పాటించాలి**
స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో అదనపు ఇవో

**తిరుమల, (నినాదం):** పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం ▸▸తరువాయి2లో



# గాజాపై బాంబుదాడి

గాజా, (నినాదం): మరణించిన వారిలో మహిళలు, పిల్లలే ఎక్కువగా ఉన్నారు. ఖాన్ యూనిస్, రఫా నగరాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వైమా ణిక దాడులు చేసింది. ఉగ్రవాద సంస్థ హమాస్ తమ బందీలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులను ముమ్మరం చేసినట్టు తెలుస్తోంది. గాజా అంతటా దాడులను తీవ్ర తరం చేస్తామని, ఆ ప్రాంతంలో భారీ భద్రతా మండలాలను ఆక్ర మించుకుంటామనిఇజ్రాయెల్ ప్రతిజ్ఞ చేసిన విషయం తెలిసిందే. ఈ నేప థ్యంలోనే దాడులను తీవ్ర తరం చేసింది. గాజాలో వేలాది మంది పిల్లలకు పోష కాహారలో పంతో బాధపడుతున్నారని, ప్రజ లు రోజుకు ఒకసారి కూడా ఆహా రం తినలేకపోతున్నారని ఐక్యరా జ్యసమితి ఇటీవల ఆందోళన వ్యక్తం చేసింది. గాజా ప్రజలకు మెడిసిన్, ఆహారం అత్యంత అత్యవరసమని తెలిపింది. అయితే గతకొన్ని రోజు లుగా గాజాకు ఆహార సరఫరాను ఇజ్రాయెల్ నిషేధి చింది. దీంతో గాజాలో తీవ్ర ఆందోళన నెలకొంది. కాగా, 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం ప్రారంభమైన ప్పటి నుంచి ఇప్పటి వరకు గాజా లో 51,700 మంది పాలస్తీని యన్లు మర ణించారు. 1,16, 505 మంది గాయపడ్డారు. అంతేగాక వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

# చర్యలు అందరిపైనా... తనపైనేనా

**హైదరాబాద్, (నినాదం):**తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవ హారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవ హారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలం గాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు– చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీ సులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు– తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు– స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ–`వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ–సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

సుప్రీం కోర్టులో కేసు పెండిరగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకు న్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు– సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికా రులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరా టమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశిం చినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపు తున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడండి

మొదటి ఘాట్ రోడ్ లోని కుంకాల పాయింట్ వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసు కొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు– పోలీ సులు, తిరు మల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమ య్యారని చెప్పా రు. చెత్తను శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డుపై చెత్త విసరకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ ఆ డస్ట్ బిన్ లలో చెత్త వేయాలి తప్పా వాహనంలో ప్రయాణిస్తూ రోడ్డుపై చెత్త విసరడం మంచి పద్ధతి కాదని అన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచేం దుకు 6వేల మంది సిబ్బం ది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల నుండి బయ టకు చెత్త విసరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ ఈ విష యాన్ని గుర్తుంచుకుని, స్వచ్ఛాం ధ్ర–స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా దిగువ ఘాట్ మార్గంలో ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త తొలిగించే కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ– డైరెక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీవోలు సురేంద్ర, సదాలక్ష్మి, ఇతర పోలీసు అధికారులు పలు శ్రీవారిసేవకులు,వి ద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీలో డేంజర్ జోన్‌కు చేరిన సహాయక చర్యలు




**అచ్చంపేట (నినాదం):**
దోమలపెంట శ్రీశైలం ఎడమగట్టు సొరంగంలో ప్రమాద సంఘటన ప్రాంతంలో సహాయకచర్యలు కొనసాగుతు న్నాయి. టన్నెల్‌లో గల్లంతైన ఆరుగురి కోసం కేంద్ర, రాష్ట్ర విభాగాలకు చెందిన రెస్క్యూ సిబ్బంది 56 రోజులుగా సహాయక చర్యలు చేపడుతున్నారు. అయితే సొరంగంలో చివరిదశకు సహాయక చర్యలు వెళ్లగా మిగిలిన ప్రదేశంలో సహాయక చర్యలకు ప్రమాదకరంగా మారాయి. అక్కడికి వెళ్లడానికి అవకాశం లేకుండా పోయింది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో చివరనా 45 మీటర్ల వద్ద డేంజర్ జోన్ అంటూ కంచే ఏర్పాటు చేసి సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. డేంజర్ జోన్‌లో మిగిలిన ఆరుగురి మృతదేహాలు ఉంటాయని భావిస్తున్నారు. టన్నెల్ లోపల 13.730 కిలో మీటర్ల నుంచి 19.800 కిలోమీటర్ల వరకు కన్వేయర్ బెల్టును పునరుద్దరించి లోపలి నుంచి మట్టి, బురద, టీబీయం మీషన్ కటింగ్ పరికరాలను బయటకు తరలిం చారు. డేంజర్ జోన్ ప్రదేశం నుంచి భారీగా పేరుకుపో యిన మట్టి, బురదను కన్వేయర్ బెల్టుద్వారా తరలిస్తు న్నారు. ఆ ప్రదేశంలో ఇంకా కొద్దిపాటి బండరాళ్లు, మట్టి, స్టీల్ పరికరాలు ఉండడంతో వాటిని తొలగించారు. లోపలి ఊటనీరు భారీగా వస్తోంది. వస్తున్న నీటిని వస్తున్నట్లుగా భారీ సామర్థ్యంగల మోటర్ల ద్వారా బయటకు తరలించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. డేంజర్ జోన్ వరకు రెండు, మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేయను న్నారు. డేంజర్ జోన్ ఆవతల పరిస్థితి ఏమిటనేది ప్రభుత్వ నిర్ణయం బట్టి ఉంటుంది. టన్నెల్ ప్రత్యేక అధికారి శివశం కర్ లోతేటి శనివారం టన్నెల్ లోపలికి సహాయక చర్యలు పరిస్థితి గమనించారు. టన్నెల్ లోపల సహాయక చర్యలు తుదిదశకు చేరుకోవడంతో మిగిలిన డేంజర్ జోన్ ప్రదేశంలో సహాయక చర్యలు ప్రారంభించేందుకు ఈ నెల 24న ఉన్నతాధికారులు, ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ సమావేశం అవుతున్నట్లు సమాచారం. ఈ సమావే శంలో డేంజర్ ప్రదేశంలో తవ్వకాలు జరుపడమా? లేక బ్లాస్టింగ్ విధానమా? ప్రభుత్వ నిర్ణయం బట్టి తదుపరి సహాయక చర్యలు చేపట్టనున్నారు. 24న టెక్నికల్ కమిటీ, సహాయక చర్యలు కొనసాగిస్తున్న ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసింది. అయితే ప్రమాదం జరిగిన ప్రదేశంలో పై నుంచి గుట్టను తొలగించడమా? అనేది అధికారులు ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్

గుంటూరు రేంజ్ పరిధిలో అధికారులతో సమీక్ష నిర్వహించా రు హోంమంత్రి.. గుంటూరు, రాజధాని అమ రావతి, హైకోర్టు, పొలిటికల్ పార్టీల ఆఫీసులు ఈ ప్రాం తంలో ఉన్నాయని.. పల్నాడులో ఫ్యాక్షన్ కొన్నిచోట్ల ఉంది.. నలభై గ్రామాల్లో ఫ్యాక్షన్ కనిపిస్తుందన్నారు.. ఇక, సైబర్ క్రైమ్ ప్రకాశం జిల్లాలో జీరో వెల్లడిరచారు. గుంటూరు జిల్లాలో అనేక కేసుల్లో రికవరీ బాగుందన్న ఆమె.. పోలీసుల భద్రత చూడాల్సిన అవసరం ఉంది.

గుంటూరు జిల్లాలో పోలీసులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇక, కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముప్పై పోక్సో కేసుల్లో శిక్షలు పడ్డాయని హోం మంత్రి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత 12 కోట్లు– ఖర్చు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పబ్లిక్, ప్రైవేట్ ప్లేసులలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు.. మరోవైపు, బాపట్ల సముద్రతీరప్రాంతంలో డ్రోన్ల ద్వారా పర్య వేక్షణ చేస్తున్నాం. ప్రజల రక్షణే భద్రతగా పోలీసులు పనిచే స్తున్నారు. కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నా యి. ప్రమోషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి... వాటిపై దృష్టి పెడతామన్నారు.. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా అక్కడ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చీపురు పట్టారు. పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించారు.

## తెలంగానలో రెండ్రోజులు వర్షాలు

ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువ నగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్క డక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కు వగానే ఉంటు–ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మా యిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశ ముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## అభివృద్ధిలో ప్రపంతో తెలంగాణ పోటీ

మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభి వృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ– పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపుని చ్చారు. తెలంగాణలో ఐటీ–, ఫార్మా రంగంలో సాధించాల్సి నంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటుతో ప్రపంచంతోనే మనం పోటీపడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# భూసమస్యలు తీర్చేందుకే భూభారతి

## ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడి

మెదక్:భూ సమస్యలు తీర్చేందుకే ప్రభుత్వం భూభారతిని తీసు కువచ్చిందని ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. రామాయం పేట రైతు వేదికలో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఉన్న ధరణి అంతా తప్పుల తడక అన్నారు. అది కేవలం మాజీ ముఖ్యమంత్రి కుటుంబీకులకే ఉపయోగ పడ్డదన్నారు. నేడు ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. పదేళ్లలో మెదక్ నియోజక వర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. తాను ప్రజలకు కష్టాలు తీర్చేందుకు పనిచేస్తున్నారు. కార్యక్ర మంలో కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ రజిని ఉన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. అల్లాదుర్గ మండలం చేవెళ్ల రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ నగేశ్, ఆర్డీవో రమాదేవి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడినా పరిష్క రించుకోవడానికి భూభారతి ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూమి విలువ రూ.5 లక్షల లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, అంతకంటే పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న అంశాలపై అవగాహన కల్పించారు.

# నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి చదివిస్తోంది

- **అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా**
- **కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం**
- **భావోద్వేగానికి గురైన హరీష్ రావు**



సిద్దిపేట : ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్ప టినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబె ట్టుకుని ఆ పాపను ఓదార్చారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమ య్యేట్టు– చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు– చెప్పి, మనంద రికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినం దించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుం టున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## అమాయక యువతులతో వ్యభిచారం : గుట్టురట్టు చేసిన పోలీసులు

హైదరాబాద్: సికింద్రాబాద్ పరిధిలో వ్యభిచారం నిర్వహి స్తున్న ముఠా గుట్టు రట్టు అయ్యింది. రాంగోపాల్‌పేటలోని బాపుబాగ్ కాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వచ్చిన అమాయక యువతు లకు మాయమాటలు చెప్పి వ్యభిచారంలోకి దింపుతున్నారు. ఈక్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు.. స్వప్న అనే మహిళ యువతులను వ్యభిచారంలోకి లాగుతున్నట్లు గుర్తించారు. దీంతో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ముఠా నుంచి ఇద్దరు యువతు లను రక్షించారు. ముఠాలోని మహమ్మద్ అవియాస్, హుస్సేన్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

# వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తెలంఆణ ప్రజల ఇంటి పండుగ అని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తామని తెలిపారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుం టామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి పనులతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అసహ్యం పెరు గుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సాధించిన విజయాలు అసమాన్యమైనవని, అనితర సాధ్యమై నవని కొనియాడారు. 2017 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150కి 99 కార్పొరేట్ స్థానాలు గెలిచి బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిందని చెప్పారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో క్లీన్ స్వీప్ చేశామన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓఆర్ఆర్ లోపల గులాబీ జెండానే ఎగిరిందని తెలిపారు. హైదరాబాద్ వాసుల ముందు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు, దొంగనాటకాలు పనిచేయవని అన్నారు. హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచకం సృష్టించారని కేటీఆర్ అన్నారు. తన అన్న ఇంటిని కూల్చలేదు, ధనవంతుల ఇళ్లను ముట్టుకోలేదని తెలిపారు. గరీబోళ్ల ఇండ్లను కోర్టు సెలవులు చూసుకుని హైడ్రా ప్రతాపం చూపించిందని విమ ర్శించారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా హైడ్రా తన పనితీరు మార్చుకోలేదని అన్నారు. హైడ్రా దెబ్బ, రేవంత్ చేతగానితనానికి హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పతనమైందని తెలిపారు. లక్ష మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల కడుపు కాంగ్రెస్ కొట్టిందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులు లేవని అంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటున్నారని మండిపడ్డారు. మూసీతో మురిసే రైతులు ఎందరు? వచ్చే ఉద్యోగాలు ఎన్ని? అని అంటే రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్టీపీలను కట్టి మూసీలోకి వ్యర్థాలు పోకుండా చేశామని గుర్తుచేశారు. మూసీ కోసం ఇండ్లను కోల్పోయినవారు బూతులు తిడితే కేసులు పెడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఈ సన్నాహక సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ పరి ధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగీ కాకుల్లారా..



**హైదరాబాద్, (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. చెన్నూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ రైటింగ్స్‌ను చెరిపేయడంపై ఆర్ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సూచన మేరకు మున్సిపల్ అధికారులు వాల్ రైటింగ్స్‌ను చెరిపేయడం సరికాదన్నారు. అధికారుల అత్యుత్సాహంపై ఆర్ఎస్పీ మండిపడ్డారు. కాంగీ కాకుల్లారా.. మీరెన్ని కుట్రలు చేసినా, ఏప్రిల్ 27న మొత్తం తెలంగాణ వరంగల్లో ఉండబో తున్నది. ఆ రోజు మిగిలేది కేవలం రేవంత్ రెడ్డి ఆయన అసిస్టెంట్లు మాత్రమే. గాంధీ భవన్‌లో మా సభ లైవ్ చూస్తూ చక్కగా కాలక్షేపం చేసుకోండి అని ఆర్ఎస్పీ కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# త్వరలో భారత్‌కు ఎలాన్ మస్క్..

ఎక్స్ వేదికగా ప్రకటించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఎలాన్ మస్క్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ టెస్లా బాస్ నుంచి ఈ ప్రకటన రావడం విశేషం. 'ప్రధాని మోదీతో మాట్లాడటం గౌరవంగా ఉంది. ఈ ఏడాది చివర్లో భారతదేశాన్ని సందర్శించ డానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. ఎలాన్ మస్క్‌తో ప్రధాని మోదీ శుక్రవారం ఫోన్‌లో సంభాషించిన విషయం తెలిసిందే. సాంకే తికత, నూతన ఆవిష్కరణల్లో సహకారం, భాగస్వామ్యం గురించి వారు చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎలాన్ మస్క్‌తో పలు అంశాలపై మాట్లాడినట్లు చెప్పారు. ఈ ఏడాది ఆరంభంలో యూఎస్ పర్యటన సందర్భంగా వాషింగ్టన్ డీసీలో మస్క్‌తో భేటీలో చర్చకు వచ్చిన అంశాలను ప్రస్తా వించినట్లు చెప్పారు. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న ప్రాముఖ్యతపై చర్చించినట్లు తెలిపారు. ఈ రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు భారత్ కట్టుబడి ఉంది అంటూ ప్రధాని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. టారిఫ్‌ల విషయంలో భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చల అంశం కొనసా గుతోన్న వేళ వీరిద్దరి మధ్య ఫోన్ సంభాషణ ఆసక్తి కరంగా మారింది.

# మద్యం కుంభకోణంతో సంబంధం లేదు

న్యాయరక్షణ కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాను. సుప్రీంకోర్టు ఉత్తర్వుల కోసం నిరీక్షిస్తున్నాను. మద్యం కుంభకోణంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై విజయసాయిరెడ్డి ఆరోపణలు చేశారు. నా న్యాయపోరాటం పూర్తయిన తర్వాత మీడియా ను పిలిపించి.. ఆయన చరిత్ర బయటపెడతానని రాజ్ కసిరెడ్డి ఆడియోలో పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్‌లో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి.. ఎట్టకేలకు స్పందించాడు. అయితే, ప్రత్య క్షంగా కాకుండా.. ఓ ఆడియో సందేశం పంపి సంచ లనానికి తెరలేపాడు. తనపై వస్తున్న ఆరోపణలకు క్లారిటీ– ఇచ్చాడు. అంతేకాదు.. తనపై ఆరోపణలు చేసిన వారిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశా డు. ముఖ్యంగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సంచలన కామెంట్స్ చేశాడు. లిక్కర్ స్కామ్ వ్యవహారంలో తనకు సిట్ బృందం ఇచ్చిన నోటీసులపై లీగల్‌గా పోరాడుతున్నానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. విజయసాయిరెడ్డి బట్టేబాజ్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన న్యాయ పోరాటం పూర్తయిన తరువాత.. విజయసాయి రెడ్డి చరిత్ర బయటపెడతానని రాజ్ కసిరెడ్డి ప్రకటిం చారు. మీడియా ప్రతినిధులందరినీ పిలిచి బట్టేబాజ్ విజయసాయిరెడ్డి చరిత్ర మొత్తం బయటపెడతానని చెప్పారు. ఒకవైపు వాదన విని కథనాలు రాయొద్దంటూ మీడియాను కోరారు రాజ్. తనపై అసత్య కథనాలు సరికాదని విజ్ఞప్తి చేశారు.

### 8గంటలపాటు మిథున్ రెడ్డి విచారణ

విజయవాడ : మద్యం కుంభకోణం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డిపై సిట్ అధికారుల విచారణ శని వారం ముగిసింది. శనివారం ఉదయం విజయవాడ సిట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన్ను దాదాపు 8 గంటల పాటు–సిట్ బృందం విచారించింది. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి సంతకాలు తీసుకుంది. వివిధ అంశాలపై ఆరా తీసిన అధికారులు కీలక సమా చారాన్ని రాబట్టినట్లు– తెలుస్తోంది. ఈ వ్యవహారంపై మరోసారి ఆయన్ను పిలిచే అవకాశముంది. మిథున్ రెడ్డి తన లాయర్‌తో కలసి వియాచరణకు హాజర య్యారు. కోర్టు ఉత్తర్వుల మేరకు న్యాయవాది సమక్షంలో మిథున్‌రెడ్డిని విచారించారు. మద్యం పాలసీ రూపకల్పన, మిథున్‌రెడ్డి ప్రమేయం, డిస్టిలరీ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగో ళ్లపై సుదీర్ఘంగా ప్రశ్నలు సంధించినట్లు– తెలుస్తోంది. రాజ్ కసిరెడ్డికి చెందిన అడాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎంతమేర కొనుగోళ్లు చేసిందని ప్రశ్నించినట్లు– సమాచారం. రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరులు చాణక్య రాజ్, అవినాష్‌రెడ్డిలతో మిథున్‌రెడ్డికి ఉన్న సంబంధాలు, ఆర్థిక లావాదేవీల గురించి సిట్ అధికారులు ప్రశ్నించారు. కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానాలు దాటవేసినట్లు– సమాచారం. అయితే రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోందని వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి ఆరోపిం చారు. ఇప్పటి వరకు తమ కుటు–ంబం ఎన్నో కేసులు పెట్టినా.. ఏ ఒక్కటీ నిరూపించలేక పోయిందని ఆయన విమర్శించారు. మద్యం కేసు కూడా రాజకీయ వేధింపుల్లో భాగమేనన్నారు. సిట్ విచారణ అనంతరం బయటకు వచ్చిన మిథున్‌రెడ్డి మీడియా తో మాట్లాడారు. తాను దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ కోర్టులో ఉన్నందున, ఈ వ్యవహారంలో ఇప్పుడేమీ మాట్లాడలేనని చెప్పారు.

# అవిశ్వాసం గెలిచినా.. విశ్వాసం కోల్పోయారు

అప్పనంగా భూములు దోచుకునే కార్యక్రమంలో కూటమి నేతలు ఉన్నారని విమర్శించారు. వైసీపీ మేయర్‌పై అవిశ్వాస పరీక్షలో ఓటమిపాలయ్యారు.. అయితే, మేయర్ మీద అవిశ్వాసం గెలిచారు.. కానీ, విశాఖ ప్రజల మనసుల్లో విశ్వాసం కోల్పోయారు అంటూ వ్యాఖ్యానించారు. విశాఖ మేయర్ ఎన్నికల్లో పరిణామాలపై ఆయన స్పందిస్తూ.. బలం లేకుండా అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారని.. ధర్మం, న్యాయం గురించి మాట్లాడే హక్కు కూటమి నాయ కులకు లేదని దుయ్యబట్టారు.. అయితే విప్ ఉల్లం ఘించిన వారి పదవులు పోవడం ఖాయం అన్నారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళకు మా నాయకుడు జగన్.. మేయర్ పదవి ఇచ్చారు.. కానీ, ప్రత్యేక విమానాలు ఏర్పాటు– చేస్తామని ప్రలోభ పెట్టారని మండిపడ్డారు. ఇక, 99 పైసలకే విశాఖ భూములను ఇష్టానుసారంగా కట్టబడుతున్నారు. ఇదే తరహాలో భూముల కట్టబెడతామని మంత్రి నారా లోకేష్ చెప్తున్నారు.. అసలు టీ–సీఎస్ విశాఖ రాకముందే భూములు అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు.. విశాఖ మేయర్ పీఠం చేతిలో ఉంచుకొని విశాఖను దోచుకోవాలను చూస్తు న్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాస పరీక్షపై స్పందించిన వైసీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు.. కూటమి చావు బతుకుల మీద మ్యాజిక్ ఫిగర్ చేరుకుంది.

చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు గెలిచారు. కుట్రలు, కుతంత్రాలకు తెర తీశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని మండిపడ్డారు.. విలువలు విశ్వాసనీయత లేని వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళను జగన్ కూర్చోబెట్టారు.. కూటమిని తట్టుకొని నిలబడ్డ వైసీపీ కార్పొరేటర్లకు చేతులెత్తి నమ స్కరిస్తున్నాం అన్నారు.. జగన్ సీఎంగా ఉన్నా టీడీపీ గెలిచిన మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్ల పదవులు లాక్కోలేదన్నారు కురసాల కన్నబాబు..

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (భారత ప్రభుత్వరంగ సంస్థ) — మహబూబ్‌నగర్-2 బ్రాంచ్ (Sol Id : 03501)

మహబూబ్‌నగర్ రీజియన్ : పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా, మహబూబ్‌నగర్ - 509001, ఫోన్ నెం.9490501008

Ref:03501/SARFAESIA/Sale Notice/57579350-4/2025-26 తేది : 15-04-2025

## అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 6(2)/ 8(6)

దిగువ వారికి

**రుణగ్రహీత/ దరఖాస్తుదారు : శ్రీమతి బాలమణి శంబు భర్త మధుసూదన్ శంబు**
**చిరునామా-1 :** ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, శ్రీ సాయి బాలాజీ టవర్స్, రాయచూర్ రోడ్, మహబూబ్ నగర్, తెలంగాణ-509001, **చిరునామా-2:** ఇం.నెం.2-3-13/ఎ, రాయచూర్ రోడ్, మహబూబ్ నగర్, తెలంగాణ-509001, **చిరునామా-3:** 1-7-153/ఎ/1, న్యూ గంజ్, మహబూబ్ నగర్ టౌన్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం -509001 **చిరునామా-4:** ఇం.నెం.2-1-311 నుండి 2-1-326 వరకు, సర్వే నెం.512, ఫ్లాట్ నం. 204, 2వ అంతస్తు, వైష్ణవి లక్ష్మీ వెంకట విల్లా, పట్వారీ కాంపౌండ్, కూరగాయల మార్కెట్, యాక్సిస్ బ్యాంక్ పైన, నల్లకుంట, హైదరాబాద్, తెలంగాణ-500044, మొబైల్ నెం. 9885295084.

**సహ దరఖాస్తుదారు: శ్రీ శంబు మధుసూధన్ తండ్రి శంబు శంకరయ్య, (యజమాని, మెస్సర్స్ అక్షయ ట్రేడర్స్ & భాగస్వామి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఇండస్ట్రీస్),**
**చిరునామా-1:** ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, శ్రీ సాయి బాలాజీ టవర్స్, రాయచూర్ రోడ్, మహబూబ్‌నగర్, తెలంగాణ-509001, **చిరునామా-2:** ఇం.నెం.2-3-13/ఎ, రాయచూర్ రోడ్, మహబూబ్‌నగర్, తెలంగాణ-509001, **చిరునామా-3:** 1-7-153/ఎ/1, న్యూ గంజ్, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం- 509001 **చిరునామా-4:** ఇం.నెం.2-1-311 నుండి 2-1-326, సర్వే నెం.512, ఫ్లాట్ నం. 204, 2వ అంతస్తు, వైష్ణవి లక్ష్మీ వెంకట విల్లా, పట్వారీ కాం-పౌండ్, కూరగాయల మార్కెట్, యాక్సిస్ పైన బ్యాంక్, నల్లకుంట, హైదరాబాద్, తెలంగాణ-500044, మొబైల్ నెం.9885295084.

**హామీదారు: శ్రీమతి వేపూరి రాజేందర్ రెడ్డి తండ్రి వేపూరి చిన్నా రెడ్డి,**
**చిరునామా-1:** ఇం.నెం.6-1-89/1, హనుమాన్ పురా, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ -509001, **చిరునామా-2:** డి.నెం.45/ఎ, అల్లీపూర్, రాయచూర్ రోడ్, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ-509001, మొబైల్ నెం. 9885166060.

సర్/మేడమ్

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీమతి బాలమణి శంబుకు చెందిన ఆస్తుల అమ్మకము.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహబూబ్‌నగర్-2 (03501),** (గతంలో ఆంధ్రా బ్యాంక్) పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా మహబూబ్‌నగర్- 509001 యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్, **తేది: 25.09.2024**తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్ ఆస్తులను **తేది: 01.01.2024**న **స్వాధీనము** చేసుకోవడమైనది.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనము చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువు లోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరు.

**షెడ్యూల్ ఆస్తి-1 :**
శ్రీ శంబు మధుసూదన్ తండ్రి శంబు శంకరయ్య మరియు శ్రీ శంబు లక్ష్మన్ తండ్రి శంబు శకరయ్యకు చెందియుండి తెలంగాణ రాష్ట్రం- 509001, మహబూబ్‌నగర్ పట్టణం మరియు జిల్లా బోయపల్లి రైల్వే గేట్, మార్కెట్ యార్డు దగ్గర, కొత్త చెరువు రోడ్, ఇం.నెం.1-7-153/ఎ/1, 137 చ.గ.ల విస్తీర్ణం నివాస ఇల్లు ఇఎండి. **సరిహద్దులు: తూర్పు:** రైల్వే సరిహద్దు, **పడమర:** గంజి రోడ్, **ఉత్తరం:** శేరి, **దక్షిణం:** శంబు వీరయ్య నివాసం.

**షెడ్యూల్ ఆస్తి-2 :**
శ్రీమతి బాలమణి శంబు భర్త మధుసూదన్ శంబు కు చెందియుండి తెలంగాణ రాష్ట్రం- 509001, మహబూబ్‌నగర్ పట్టణం మరియు జిల్లా రాయచూర్ రోడ్, అశోక్ టాకీస్ క్రాస్ రోడ్ దగ్గర, శ్రీ సాయి బాలాజి టవర్స్ 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.402, వార్డు నెం.2, బ్లాక్ నెం.3, ప్లింత్ ఏరియా 750 చ.అ.లు, ఇం.నెం.2-3-13/ఎ & 2-3-13/ఎ/1 గల నివాస ఇంటి ఇఎండి. **సైట్ సరిహద్దులు : తూర్పు:** 80'-0" వెడల్పు రోడ్, **పడమర:** నాలా, **ఉత్తరం:** పొరుగువారి ఆస్తి, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి. **ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు:** ఖాళీ ప్రదేశం/ ఖాళీ ప్రదేశం అవతల ఫ్లాట్ నెం.401, **పడమర:** ఖాళీ ప్రదేశం/ ఖాళీ ప్రదేశం అవతల ఫ్లాట్ నెం.403, **ఉత్తరం:** 5' వెడల్పు కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం.

**తేది: 15.04.2025**
**ప్రదేశం: మహబూబ్‌నగర్,**
**సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, మహబూబ్‌నగర్-2 బ్రాంచ్ (Sol Id : 03501) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

# బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**- స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం చంద్రమోహన్ రెడ్డి**



**మల్లాపూర్, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ మండలంలోని పాత దాంరాజ్ పల్లి లో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు బడిబాట కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే ఉద్దేశంతో ఉపాధ్యాయులు బడిబాట కరపత్రాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి తల్లిదండ్రులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. విద్యార్థుల సంఖ్యను పెంచి వారి సర్వతోముఖాభివృద్ధికి, పాఠశాల అభ్యున్నతికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం గ్రామంలోని పలు కాలనీల్లో ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల కు పంపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల కొమ్ముల చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ మైదాసు శ్రీనివాస్, వీడీసీ చైర్మన్ గట్ట రాజారెడ్డి, సుతారి రాజేందర్, బోయిని హన్మాండ్లు, బుస్సెల్లి గణేష్, మొగిలి రాజేందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వనిత, ఉపాధ్యాయులు భవాని, అరుణ్, అనురాధ, రమ్య, అంగన్ వాడీ టీచర్లు శారద తదితరులు పాల్గొన్నారు

**HINDUJA HOUSING FINANCE LIMITED**
హెడ్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600015.

## అనుబంధం-4 (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఖాతా నెం. & రుణగ్రహీతల పేరు/ చిరునామా

**1** **AP-KRM-PDPL-A000000124 & CO/CPC/CPOF/A000002184.** 1. శ్రీ తుడి శ్రావణ్ కుమార్ 2. శ్రీ తుడి సృజన. ఇం.నెం. 17-5-89, చంద్రశేఖరనగర్, గోదావరిఖని, అర్బన్, రామగుండం, తెలంగాణ, భారతదేశం - 505209 స్వాధీనత తేదీ: 17.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ. 25,64,031/-**
ఆస్తి షెడ్యూల్: షెడ్యూల్ - ఎ ఆస్తి/భూమి: తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం & మున్సిపల్ కార్పొరేషన్, జనగాం రెవెన్యూ గ్రామం, శాంతినగర్ ఎఫ్‌సిఐ లొకాలిటీ వద్ద ఉన్న మొత్తం 1936.00 చ.గ.లు 1618.74 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో ప్రభావితమైన రోడ్డు తీసివేసిన తరువాత 1840.96 చ.గ.లు లేదా 1539.27 చ.మీ.ల విస్తీర్ణము గల నికర ఏరియా, సర్వే నెం. 589లోని ఓపెన్ ప్లేస్/ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు ఉత్తరం: విలియమ్స్ ఇం.నెం.21-3-178/ఎ గల ఇల్లు, దక్షిణం: ఎండి అంకూస్ యొక్క ఓపెన్ ప్లేస్, బి. రాజయ్య యొక్క ఇం.నెం.21-3-178/4, కె. వెంకటయ్య యొక్క ఇం.నెం. 21-3-178/5 మరియు కె. ఆనందం యొక్క ఇంటి నెం. 21-3-178/2. తూర్పు: టి. ప్రకాష్ ఇంటి నెం. 21-3-162 & 21-3-162/1, మరియు జె. శాంతమ్మకు చెందిన ఇంటి నెం. 21-3-161. పశ్చిమం: ప్రస్తుతం ఉన్న 60 అడుగుల వెడల్పు రోడ్డు. షెడ్యూల్ - బి అపార్ట్‌మెంట్/ఫ్లాట్- తెలంగాణ రాష్ట్రం- 505209, పెద్దపల్లి జిల్లా, గోదావరిఖని టౌన్, రామగుండం మండలం & మున్సిపల్ కార్పొరేషన్, జనగాం రెవెన్యూ గ్రామం, ఎఫ్‌సిఐ లొకాలిటీ, శాంతినగర్ వద్ద ఉన్న షెడ్యూల్-ఎ భూమిలోని 45.4 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు "మెట్రో ఎలైట్"గా పిలువబడే నివాస అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని సెల్లార్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ నెం. 14తో పాటు 2వ అంతస్తులో అపార్ట్‌మెంట్/ఫ్లాట్ నెం. 203 గల కామన్ ఏరియాలతో కలుపుకొని 1221 చ.అ.ల సూపర్ బిల్ట్‌అప్ ఏరియా కలిగిన నివాస అపార్ట్‌మెంట్/ఫ్లాట్ యావదాస్తి. అపార్ట్‌మెంట్/ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కారిడార్, ఫ్లాట్ నెం.204 తూర్పు: కారిడార్, & ఫ్లాట్ నెం: 201, పడమర: డక్ట్ & ఖాళీ ప్రదేశం, ఫ్లాట్ నెం.205.

**2** **AP-WGL-KMAM-A000000044.** 1. శ్రీ ప్రవీణ్ కుమార్ బానోతు 2. శ్రీమతి శశికళ ధరావత్. 6-150, రఘునాథపాలెం, మెయిన్ రోడ్, రూరల్, ఖమ్మం (రూరల్), తెలంగాణ, భారతదేశం - 507002, స్వాధీనత తేదీ: 16.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ.10,02,839/-**
ఆస్తి షెడ్యూల్: ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, రఘునాథపాలెం గ్రామం మరియు రెవెన్యూ పరిధిలోని 208 చ.గ.ల విస్తీర్ణము గల స్థలములో నిర్మించబడిన నివాస ఇం.నెం. 6-50 గల గృహం యావదాస్తి. ఆర్.సి.సి రూఫ్ ప్లింత్ ఏరియా 558-00-24. సరిహద్దులు: ఉత్తరం:- గుగులోతు చందర్ ఇల్లు, దక్షిణం: జి.పి. రోడ్డు, తూర్పు:- బానోతు శంకర్ ఇల్లు, పశ్చిమం:- జి.పి. రోడ్డు.

**3** **AAP-WGL-KMAM-A000000069.** 1. శ్రీ వెంకటరెడ్డి మాలి 2. శ్రీమతి శోభా రాణి మాలి. 5-3, మరిపెడ బంగ్లా, గ్రామం, మెయిన్ రోడ్, రూరల్, మహబూబాబాద్, తెలంగాణ, భారతదేశం- 506315 మరియు 5-3, మన్మథపురం గ్రామం, తిరుమలాయపాలెం మండలం, మరిపెడబంగ్లా, మెయిన్ రోడ్, రూరల్, ఖమ్మం, తెలంగాణ, భారతదేశం - 507163. స్వాధీనత తేదీ: 15.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ.31,50,451/-**
ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం- 506315, ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం గ్రామం, మండలం, సర్వే నెం. 127 లో ఉన్న 400-00 చ.గ.లు లేదా 334.44 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 5-3 గల నూతనముగా నిర్మిస్తున్న ఇంటి యావదాస్తి. సరిహద్దులు:- ఉత్తరం: ఒంటికమ్ము అప్పయ్య మరియు ఇతరుల భూమి, దక్షిణం: ర & భ రోడ్డు, తూర్పు: ప్లాట్ నం. 05 భాగం, పశ్చిమం: ప్లాట్ నం. 02 భాగం.

**4** **AP-WGL-KRNR-A000000289.** 1. శ్రీ జంగిరాల దీప 2 శ్రీ మాణిక్య రావు జంగిరాల. ఇం.నెం. 8-168 కల్‌కుంట్ల కాలనీ, ప్రశాంత్ నగర్, సిద్దిపేట, సెమిఅర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం-502103, మరియు 18-6-01 సర్వే నెం. 1965/5 గాడిచెర్ల, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502103. స్వాధీనత తేదీ: 17.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ. 9,62,476/-**
ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ మెదక్ (సంగారెడ్డి) మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిద్దిపేట (అర్బన్) అధికార పరిధిలోని సిద్దిపేట్ మండలం, సిద్దిపేట్ మున్సిపల్ కౌన్సిల్, గడిచెర్లపల్లి పాత గ్రామ పంచాయతీ, సిద్దిపేట్ రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న 200 చ.గ.లు లేదా దానికి సమానమైన 167.22 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 1965/5లోని నం. 18-6-01 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: షెడ్యూల్: తూర్పు: ఇతరులు ప్లాట్, పశ్చిమం: ఇతరులు ప్లాట్, ఉత్తరం: ఇతరులు ఇల్లు, దక్షిణం: 30 అడుగుల రోడ్డు.

**5** **AP-WGL-KRNR-A000000466 & AP/WGL/SDPH/A000000112.** 1. శ్రీ యెర్రన్నగారి వినయ రెడ్డి 2. శ్రీమతి యెర్రన్నగారి లత. ఇంటి నెం. 1-95. తొగుట మండలం, వేములఘాట్ సిద్దిపేట, పిన్ 502301, తొగుట, గ్రామీణ, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502301. స్వాధీనత తేదీ: 16.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ.42,15,811/-**
ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ జిల్లా సిద్దిపేట్, సబ్ జిల్లా సిద్దిపేట్, సిద్దిపేట్ జిల్లా, మండల్ పరిషత్ ఆర్ సిద్దిపేట్, సిద్దిపేట్ యొక్క మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ పి.ఎం. గ్రామం (కోడ్ నెం. 502103) లొకాలిటీ సిద్దిపేట్ మెయిన్ రోడ్ హైదరాబాద్ ఏరియా, ప్రశాంత్ నగర్ వద్ద ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ 160.48 చ.అ.లు మరియు ఆర్‌సిసి రూఫ్ టాయిలెట్స్ ప్లింత్ ఏరియా 160.8.00 చ.అ.లు ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా కలిగిన 160.48 చ.గ.లు లేదా దానికి సమానమైన 160.48 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 1644లోని ఇంటి ఫ్లాట్ నెం. 15 గల ఆర్‌సిసి రూఫ్ భవనము యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం: 16, దక్షిణం: ఫ్లాట్ నం: 14, తూర్పు: 24 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఇతరుల ప్లాట్లు.

**6** **AP-WGL-KRNR-A000000496.** 1. శ్రీ కనికి స్వామి 2. శ్రీమతి కనికి అరుణ. ఇం.నెం. 1-88, సిద్దిపేట మండలం ఇమాంబాద్ రామంచ పిన్.502276, రూరల్ సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502276. స్వాధీనత తేదీ: 16.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ. 19,94,850/-**
ఆస్తి షెడ్యూల్: సిద్దిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్దిపేట్ ప్రాపర్ మరియు జిల్లా, ఇమామ్‌బాద్ వద్ద ఉన్న 189.00 చ.గ.లు లేదా 158.02 చ.మీ.ల విస్తీర్ణము గల డోర్ నెం. 14-1-88 గల నివాస గృహం యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: జిపి రోడ్, దక్షిణం: బత్తుల నారాయణ మరియు ఇతరుల ఇల్లు , తూర్పు: పయ్యావుల నర్సయ్య ఇల్లు, పశ్చిమం: భత్తుల నారాయణ ఇల్లు.

**7** **AP-WGL-KRNR-A000000639.** 1. శ్రీ కంది భీమయ్య 2. శ్రీమతి కంది పద్మ, ఇం.నెం 2-32, పద్కల్, కొత్తపేట్, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా -505526, మరియు ఇం.నెం 2-70, పద్కల్, వెల్గటూర్, జగిత్యాల, రూరల్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం- 505526. స్వాధీనత తేదీ: 15.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ. 10,28,455/-**
ఆస్తి షెడ్యూల్: ఇంటి నెం. 2-70 కలిగి ఉన్న ఆస్తి మరియు దాని వైశాల్యం క్రింది విధంగా ఉంది:- వైశాల్యం-ప్లింత్ ఏరియా :- ఆర్.సి.సి. రూఫ్ 692.64 చదరపు అడుగులు. 76.96 చదరపు గజాలు. 64.37 చదరపు మీటర్లు. ఓపెన్ ఏరియా 219.51 చదరపు గజాలు. 83.59 చదరపు మీటర్లు మొత్తం వైశాల్యం 296.46 చదరపు గజాలు. 247.96 చదరపు మీటర్లు. సరిహద్దులు:- తూర్పు:12 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఆకుల చంద్రయ్య స్థలం, ఉత్తరం: ఆకుల చంద్రయ్య స్థలం, దక్షిణం: కంది ప్రతాప్ ఇల్లు. ఈ భూమి పడకల్ గ్రామ శివారులో, రెవెన్యూ మండలం వెల్గటూర్ వద్ద, గ్రామ పంచాయతీ పడకల్ పరిధిలో, రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ జగిత్యాల మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ పరిధిలో ఉంది.

**8** **AP-WGL-KRNR-A000000751.** 1.శ్రీ గుర్రపు కుమార్ 2. శ్రీమతి గుర్రపు సమ్మక్క 7-4-129 ఎంప్లాయ్ కాలనీ, జమ్మికుంట, సెమిఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505122. స్వాధీనత తేదీ: 15.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ. 10,28,770/-**
ఆస్తి షెడ్యూల్: జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ మరియు సబ్ రిజిస్ట్రార్ హుజూరాబాద్ అధికార పరిధిలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం, జమ్మికుంట గ్రామం వద్ద ఉన్న 660.00 చ.అ.ల ఆర్.సి.సి. స్లాబ్ ప్లింత్ ఏరియాతో కవర్ చేయబడి ఉండి 100.22 చ.మీ.లకు సమానమై 119.88 చ.గ.ల విస్తీర్ణము గల ఓపెన్ ప్లేస్‌తో మున్సిపాలిటీ నెం. 7-4-129 గల ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు. పడమర: ముద్రగడ నవీన్ కుమార్ ఓపెన్ ప్లేస్, ఉత్తరం: రెబెల్లి నారాయణ స్వామి ఓపెన్ ప్లేస్, దక్షిణం: డింగరి శ్రీరంగా చారి ఇల్లు.

**9** **AP-WGL-MHIL-A000000004.** 1. తాళ్ల రవికుమార్ 2. శ్రీమతి తాళ్ల రజిత. ఇం.నెం. 16-4సి/1 గంగాపురి, మంథని, రూరల్, మంథని, తెలంగాణ, భారతదేశం - 505184, మరియు సర్వే నెం. 979, పాత సర్వే నెం. 8/46, ఇం.నెం. 20-56/హెచ్/1, గంగాపురి, మంథని, పెద్దపల్లి, అర్బన్, మంథని, తెలంగాణ భారతదేశం- 505184. స్వాధీనత తేదీ: 17.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ.14,88,093/-**
ఆస్తి షెడ్యూల్: పెద్దపల్లి జిల్లా, మంథని మున్సిపాలిటీ, గంగపురి స్ట్రీట్ లొకాలిటీ వద్ద ఉన్న మొత్తం 484 చ.గ.లు లేదా 404.67 చ.మీ.ల విస్తీర్ణము, 1227 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి భవనము, సర్వే నెం. 979, పాత సర్వే నెం. 8/46లోని డోర్ నెం. 20-56/హెచ్/1 గల ఆర్‌సిసి భవనము గృహం యావదాస్తి. సరిహద్దులు: - తూర్పు: రోడ్డు. పడమర: నల్ల బుచ్చిరెడ్డి & ప్రతాప్ రెడ్డి ఓపెన్ ప్లేస్, ఉత్తరం: దారి, దక్షిణం: నీరతి సంగీత యొక్క ఓపెన్ ప్లేస్.

**10** **AP-WGL-SDPH-A000000055 & AP/WGL/KRNR/A000000918.** 1. శ్రీ వల్లాల స్వామి 2. శ్రీమతి వల్లాల రాజేశ్వరి. ఇం.నెం.2-52 లక్ష్మీనగర్ మిరుదొడ్డి సిద్దిపేట బస్టాండ్ సమీపంలో, సెమిఅర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502108. స్వాధీనత తేదీ: 16.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ. 38,76,868/-**
ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ (అర్బన్) మండలం, పాత గ్రామ పంచాయతీ రంగథంపల్లి, ప్రస్తుత మున్సిపాలిటీ సిద్దిపేట్, మిట్టపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 974, 975, 978 & 979 లలోని ఫ్లాట్ నెం.లు 14, 15, 16, 17, 18 & 19 లలో మొత్తం 1075.93 చ.గ.లు లేదా దానికి సమానమైన 899.58 చ.మీ.ల విస్తీర్ణములో 44 చ.గ.ల విస్తీర్ణము గల భూమి దామాషా అవిభాజ్య వాటాతో పాటు 1190 చ.అ.లు (కామన్ ఏరియా, కార్ & టూ వీలర్ పార్కింగ్, బాల్కనీలు, కారిడార్లు, గోడ మందం, బోర్ బావి, విద్యుత్ కనెక్షన్ & మోటార్, సంప్, మురుగునీటి లైన్లు, నీటి ట్యాంక్, లిఫ్ట్ మొదలైన సౌకర్యాలతో సహా) విస్తీర్ణము కలిగిన "గ్రో గ్రీన్ అర్బన్ రెసిడెన్సీ"లోని మొదటి అంతస్తులో (డెవలపర్ షేర్) లో నెం. 102 గల 2 బిహెచ్‌కె ఫ్లాట్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: లిఫ్ట్ & డక్ట్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్ 7'-6" & మెట్లు.

**11** **AP-WGL-SDPH-A000000060 & AP/WGL/SDPH/A000000315.** 1. శ్రీమతి ముత్యాల మంజుల 2. శ్రీ ముత్యాల రామేశ్వర్ రెడ్డి. ఇంటి నెం. 1-66/2, వెంకటాపూర్, గ్రామీణ, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం 502114, మరియు సర్వే నంబర్:-293/ఎ/3/1/1/2, ఇంటి నెం. 3-44/1, వెంకటాపూర్, గ్రామీణ, సిద్దిపేట తెలంగాణ, భారతదేశం 502103. స్వాధీనత తేదీ: 15.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ. 23,41,303/-**
ఆస్తి షెడ్యూల్: సిద్దిపేట్ (రూరల్), వెంకటాపూర్ వద్ద ఉన్న 1597-00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్, 485.00 చ.గ.లు లేదా దానికి సమానమైన 405.50 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 293/5/3/1/1/2 లోని డోర్ నెం. 3-44/1 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ముత్యాల దామోదర్ రెడ్డి ఓపెన్ ప్లేస్, పడమర: ముత్యాల కిష్ట రెడ్డి ఓపెన్ ప్లేస్, ఉత్తరం: రోడ్డు వెడల్పు 18 అడుగులు, దక్షిణం: ముత్యాల దామోదర్ రెడ్డి ఓపెన్ ప్లేస్.

**12** **AP-WGL-SDPH-A000000070.** 1. శ్రీ బండా బాలకిషన్ 2. శ్రీమతి బండా రేణుక. ఇం.నెం. 12-20 ఇంద్ర నగర్ జీపి ప్రశాంత్ నగర్ అర్బన్, సిద్దిపేట్, తెలంగాణ, భారతదేశం - 502103, మరియు ఇం.నెం. 18-19-27/4/3/1, వార్డ్ నెం 18, బ్లాక్ నెం 9, సిద్దిపేట సుభాష్ నగర్, పాత బస్టాండ్ దగ్గర, అర్బన్, సిద్దిపేట, భారతదేశం - 502103. స్వాధీనత తేది: 16.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 9,98,128/-**
ఆస్తి షెడ్యూల్: సిద్దిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి మరియు సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట్ (అర్బన్) అధికార పరిధి క్రింద సిద్దిపేట్ జిల్లా, పాత జి.పి. ప్రశాంత్ నగర్, సిద్దిపేట్‌లో కల్లకుంట కాలనీ/ సుభాష్ నగర్ రెసిడెన్షియల్ ఏరియా వద్ద ఉన్న ఆర్.సి.సి. ప్లింత్: 420 చ.అ.లు, 134.34 చ.గ.లు లేదా 112.32 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 18-9-27/4/3/1 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు 30 అడుగులు, పశ్చిమం: ఇతరుల ఓపెన్ ప్లేస్, ఉత్తరం: నాగభూషణం ఇల్లు, దక్షిణం: నాగరాజు ఇల్లు.

**13** **AP-WGL-SDPH-A000000137.** 1. శ్రీ బోదాస్ నర్సింలు 2. శ్రీమతి బోదాస్ రేణుక. ఇం.నెం. 5-1/3, రామంచ, చిన్నకోడూర్, హనుమాన్ టెంపుల్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణా, భారతదేశం 502276, మరియు ఇం.నెం. 18-1-103/బి, సర్వే నెం. 1907, ప్రశాంత్ నగర్, సిద్దిపేట, రూరల్, సిద్దిపేట, తెలంగాణా, భారతదేశం- 502103. స్వాధీనత తేదీ: 15.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 8,61,699/-**
ఆస్తి షెడ్యూల్: సబ్ జిల్లా సిద్దిపేట్ (అర్బన్) రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ (అర్బన్) మండలం, మెర్జెడ్ మున్సిపాలిటీ సిద్దిపేట్, ప్రశాంత్ నగర్ (ఓల్డ్ జి.పి), రెసిడెన్షియల్/వడ్డెరవాడ/బీడి వర్కర్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 1907లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 804 చ.అ.లు కలిగి ఉండి 101.00 చ.గ.లు లేదా 84.44 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో ఆర్.సి.సి. ఇంటి నంబర్ 18-1-103/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పర్శరాములు ఇల్లు. పశ్చిమం: కె. యెల్లయ్య ఇల్లు. ఉత్తరం: కుమ్మరి శివయ్య ఇల్లు. దక్షిణం: రోడ్డు.

**14** **AP-WGL-SDPH-A000000290.** 1. శ్రీ ఇస్తారిగల్ల ఎల్లయ్య 2. శ్రీమతి ఇస్తారిగల్ల కవిత. 9-115, సిద్దిపేట, సెమిఅర్బన్, దుబ్బాక, తెలంగాణ, భారతదేశం 502108. మరియు 3-2-148, సిద్దిపేట, అర్బన్, దుబ్బాక, తెలంగాణ, భారతదేశం - 502108. స్వాధీనత తేదీ: 15.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 7,97,144/-**
ఆస్తి షెడ్యూల్: సిద్దిపేట్ జిల్లా, దుబ్బాక టౌన్ & మున్సిపాలిటీ వద్ద ఉన్న సర్వే నెం. 13/ఇలోని 104.00 చ.గ.లు లేదా 86.95 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో ఇం.నెం. 3-2-148 కలిగిన ఆర్.సి.సి. ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇస్తారిగల్ల అశోక్ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: దొమ్మట నర్సయ్య ఇల్లు.

**15** **AP-WGL-SDPH-A000000317.** 1. శ్రీ బైతి సందీప్ 2. శ్రీమతి బైతి భాగ్యమ్మ 3. శ్రీ బైతి తిరుపతి. ఇం.నెం. 5-9/1, రాఘవపూర్, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502107, ఇంకా: ఇం.నెం. 7-79/1, రాఘవాపూర్, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502107. స్వాధీనత తేదీ: 16.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 10,90,748/-**
ఆస్తి షెడ్యూల్: సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ (రూరల్) మండలం, రాఘవపూర్ గ్రామం వద్ద ఉన్న 210.00 చ.గ.లు లేదా 175.58 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో ఆర్.సి.సి. ఇం.నెం. 7-79/1 కలిగిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కోల్పుల తిరుపతి ఇల్లు, పడమర: తుమ్మల రేణుక ఇల్లు & మార్గం, ఉత్తరం: తుమ్మల లక్ష్మీనర్సవ్వ యొక్క ఓపెన్ ప్లేస్, దక్షిణం: రోడ్డు.

**16** **AP-WGL-WRNG-A000000474.** 1. శ్రీ రవి గోపు 2. శ్రీమతి సంధ్యా రాణి గోపు. ఇం.నెం. 1-212, గోపాలపురం, మల్లంపల్లె, దుగ్గొండి, వాటర్ ట్యాంక్ దగ్గర, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506331. స్వాధీనత తేదీ: 15.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 5,95,424/-**
ఆస్తి షెడ్యూల్: ఎస్.ఆర్.ఓ. నర్సంపేట (ఆర్.ఓ) పరిధిలోని తెలంగాణ, వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం, గొల్లపల్లి, డోర్ నెం. 1-212 గల భూమిలో 375 చ.గ.లు విస్తీర్ణము మరియు 528 చ.అ.ల ప్లింత్ ఏరియాతో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్.సి.సి. భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గోపు రవి ఓపెన్ ప్లేస్, పడమర: గాజుల రజిత ఓపెన్ ప్లేస్, ఉత్తరం: గోపు రవి ఓపెన్ ప్లేస్, పడమర: ర & భ రోడ్డు (దుగ్గొండి నుండి మల్లంపల్లి వరకు).

**17** **AP-WGL-WRNG-A000000501.** 1. శ్రీ చంద్రమౌళి కొత్తకొండ 2. శ్రీమతి శారద కొత్తకొండ. ఇం.నెం. 3-78, పొనకల్, దుగ్గొండి, వరంగల్, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506331. స్వాధీనత తేదీ: 14.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 8,42,549/-**
ఆస్తి షెడ్యూల్: వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం, పోనకల్ గ్రామం వద్ద ఉన్న 83.16 చ.గ.లు లేదా 69.46 చ.మీ.ల విస్తీర్ణము గల ఇంటి నంబర్ 3-78 గల ఖాళీ ప్రదేశముతో ఆర్.సి.సి గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పశ్చిమం: కె. సుధాకర్ ఇల్లు, ఉత్తరం: బి. ప్రేమలీల ఇల్లు, దక్షిణం: ర&భ రోడ్డు.

**18** **AP-WGL-WRNG-A000000622.** 1. బోనగిరి సంతోష్ కుమార్ 2. శ్రీమతి భువనగిరి మునేశ్వరి. ఇం.నెం. 1-41/18/డి/1, ఉప్పరపల్లె, కేసముద్రం, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506112. స్వాధీనత తేదీ: 15.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 7,04,911/-**
ఆస్తి షెడ్యూల్: ఎస్.ఆర్.ఓ. మహబూబాబాద్ ఆర్.ఓ. పరిధిలోని ఆధార్ నెం. 6011 6670 2091, తెలంగాణ- 506112, మహబూబాబాద్ (జిల్లా), కేసముద్రం (మం), ఉప్పరపల్లె (గ్రా), రెసిడెన్స్ భూమి 261.33 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన ఇంటి నెం. 1-41/18డి/1తో ఆర్.సి.సి. భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జి.పి. రోడ్డు, పశ్చిమం: గూడూరు వెంకన్న ఇల్లు, ఉత్తరం: బోనగిరి యాకస్వామి ఇల్లు, దక్షిణం: ఆవుల కట్టయ్య ఇల్లు మరియు ఓపెన్ భూమి.

**19** **AP-WGL-KRNR-A000000222.** 1. శ్రీ రాజేసు శ్రీనివాస్ 2. శ్రీ రాజేసు కనకవ్వ. ఇం.నెం. 5-35 తొగుట మండలం, కిస్తాపూర్ మెదక్ తొగుట సిద్దిపేట, హనుమాన్ టెంపుల్, సెమిఅర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502301. స్వాధీనత తేదీ: 16.04.2025
**డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ. 6,99,503/-**
ఆస్తి షెడ్యూల్: సిద్దిపేట్ జిల్లా, తొగుట మండలం, తొగుట జి.పి. వద్ద ఉన్న సర్వే నెం. 286, 287, 290 లలోని 245.50 చ.గ.లు లేదా 205.26 చ.మీ.ల విస్తీర్ణము గల ఫ్లాట్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 23 & 24, దక్షిణం: 50 అడుగుల రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం. 21, పశ్చిమం: ఇతరుల ఓపెన్ ప్లేస్.

ప్రత్యేకించి రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, మరియు సదరు ఆస్తితో వ్యవహరించినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి చార్జీకి లోబడి ఉండును. **సం/- అధీకృత అధికారి**
**ప్రదేశం: తెలంగాణ, తేది: 20.04.2025** **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

# చెరువులో పడి బాలుడు మృతి

**మల్లాపూర్, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** చెరువులో పడి బాలుడు మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మల్లాపూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ గ్రామానికి చెందిన మృతుడు పుట్ట రాజేష్ తండ్రి పోశెట్టి (13సం) శుక్రవారం ఉదయం పూట తన తండ్రికి జ్వరం రావడంతో తన తండ్రి మేపుతున్న పశువులను మల్లాపూర్ గ్రామ శివారు లింగన్న చెరువు వద్దకు మేపడానికి తీసుకువెళ్లాడని అక్కడ చెరువు ఒడ్డుకు మృతుడు ధరించి బట్టలు, చెప్పులు, తినుబండారాలు కనపడగా ఆచూకీ కొరకు వెతకగా లభించక పోవడం తో పోలీసులకు సమాచారం అందించారని అన్నారు. చెరువులో గజ ఈతగాళ్లతో వెతికినా ఆచూకీ లభించలేదని అన్నారు. శనివారం ఉదయం చెరువులో బాలుడి మృతదేహం నీటిపైకి తేలిందని అన్నారు. స్నానం కోసం చెరువులో దిగగా ప్రమాదవశత్తు (లేక) ఈత రాక నీటిలో మునిగి చనిపోయి ఉంటాడని తన తండ్రి పుట్ట పోశెట్టి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె. రాజు తెలిపారు

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)** — మహబూబ్‌నగర్-II బ్రాంచ్ (Sol Id: 03501) మహబూబ్‌నగర్ రీజియన్

నెం. పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా, మహబూబ్‌నగర్-509001, ఫోన్: 9490501008
e-Mail Id: UBIN0803502@UNIONBANKOFINDIA.BANK

Ref:03501/SARFAESIAe-AuctionNotice/33516420-5/2025-26 Date: 15-04-2025

## సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1) క్రింద వేలంకు సంబంధించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)

స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం యొక్క నియమ నిబంధనలు

**1. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత మరియు హామీదారుల పేరు మరియు చిరునామా**

**1. రుణగ్రహీత/దరఖాస్తుదారు: మెస్సర్స్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఇండస్ట్రీస్,** ప్రతినిధిగా భాగస్వాములు **1. శ్రీ శంబు మధు సూధన్, 2. శ్రీమతి శంబు బాలమణి, 3. శ్రీమతి వి. సుశీలమ్మ & 4. వేపూరి రాజేందర్ రెడ్డి, చిరునామా:** డి.నం. 45/ఎ, అల్లిపూర్, రాయచూర్ రోడ్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001, మొబైల్ నెం. 9885295084 & 9885166060. **ఇ-మెయిల్ ఐడి:** SLNSINDUSTRIES@YAHOO.COM

**2. పార్ట్‌నర్-1: శ్రీ శంబు మధుసూధన్ తండ్రి శంబు శంకరయ్య, చిరునామా-1:** ఇ.నెం. 1-7-153/ఎ/1, న్యూ గంజ్, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా, తెలంగాణ-509001, మొబైల్ నెం. 9885295084, **చిరునామా-2:** డి.నెం. 45/ఎ, అల్లిపూర్, రాయచూర్ రోడ్, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ - 509001. మొబైల్ నెం. 9885295084 & ఇ-మెయిల్ ఐడి: SLNSINDUSTRIES@YAHOO.COM

**3. పార్ట్‌నర్-2: శ్రీమతి శంబు బాలమణి భర్త శంబు మధుసూధన్, చిరునామా-1:** ఇ.నెం. 1-7-153/ఎ/1, న్యూ గంజ్, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా, తెలంగాణ-509001, మొబైల్ నెం. 9885295084, **చిరునామా-2:** డి.నెం. 45/ఎ, అల్లిపూర్, రాయచూర్ రోడ్, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ - 509001. మొబైల్ నెం. 9885295084 & ఇ-మెయిల్ ఐడి: SLNSINDUSTRIES@YAHOO.COM.

**4. పార్ట్‌నర్-3: శ్రీమతి వేపూరి సుశీలమ్మ భర్త వేపూరి చిన్నా రెడ్డి, చిరునామా-1:** ఇ.నెం. 6-1-89/1, హనుమాన్‌పుర, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. **చిరునామా-2:** డి.నం. 45/ఎ, అల్లిపూర్, రాయచూర్ రోడ్, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ-509001, మొబైల్ నం. 9885166060 & ఇ-మెయిల్ ఐడి: SLNSINDUSTRIES@YAHOO.COM.

**5. పార్ట్‌నర్-4: శ్రీ వేపూరి రాజేందర్ రెడ్డి తండ్రి వేపూరి చిన్నా రెడ్డి, చిరునామా-1:** ఇ.నెం. 6-1-89/1, హనుమాన్‌పుర, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. **చిరునామా-2:** డి.నం. 45/ఎ, అల్లిపూర్, రాయచూర్ రోడ్, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ-509001, మొబైల్ నం. 9885166060 & ఇ-మెయిల్ ఐడి: SLNSINDUSTRIES@YAHOO.COM.

**6. హామీదారు-1: శ్రీ శంబు నవీన్ కుమార్ తండ్రి శంబు మధుసూధన్, చిరునామా-1:** ఇ.నెం. 1-7-153/ఎ/1, న్యూ గంజ్, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా, తెలంగాణ-509001, **చిరునామా-2:** డి.నెం. 45/ఎ, అల్లిపూర్, రాయచూర్ రోడ్, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ - 509001. మొబైల్ నెం. 9885295084 & ఇ-మెయిల్ ఐడి: SLNSINDUSTRIES@YAHOO.COM.

**7. హామీదారు-2: శ్రీ వేపూరి చిన్నారెడ్డి తండ్రి వేపూరి వెంకట్ రెడ్డి, చిరునామా-1:** ఇ.నెం. 6-1-89/1, హనుమాన్‌పుర, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. **చిరునామా-2:** డి.నం. 45/ఎ, అల్లిపూర్, రాయచూర్ రోడ్, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ-509001, మొబైల్ నం. 9885166060 & ఇ-మెయిల్ ఐడి: SLNSINDUSTRIES@YAHOO.COM.

**8. హామీదారు/తనఖాదారు: శ్రీ ఎస్. రథంగ పాండు రెడ్డి తండ్రి ఎస్. కేసీ రెడ్డి, చిరునామా-1:** ఇ.నెం. 4-120, భగీరథ కాలనీ, మహబూబ్ నగర్ టౌన్ & జిల్లా, తెలంగాణ-509001. **చిరునామా-2:** డి.నెం. 45/ఎ, అల్లీపూర్, రాయచూర్ రోడ్, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ - 509001, మొబైల్ నం. 9849068867 & ఇ-మెయిల్ ఐడి: SLNSINDUSTRIES@YAHOO.COM.

**9. శ్రీ వేపూరి చిన్నారెడ్డి తండ్రి వేపూరి వెంకట్ రెడ్డి యొక్క చట్టబద్ధ వారసులు, చిరునామా-1:** ఇ.నెం. 6-1-89/1, హనుమాన్‌పుర, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. **చిరునామా-2:** డి.నెం. 45/ఎ, అల్లీపూర్, రాయచూర్ రోడ్, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ -509001, మొబైల్ నం. 9885166060, & ఇ-మెయిల్: ఐడి: SLNSINDUSTRIES@YAHOO.COM.

**2. అమ్మబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:**

**షెడ్యూల్ ఆస్తి-1**
శ్రీ శంబు నవీన్ కుమార్ తండ్రి శంబు మధుసూధన్‌కు చెందియుండి తెలంగాణ-500044, హైదరాబాద్, నల్లకుంట, యాక్సిస్ బ్యాంక్ పైన వెజిటేబుల్ మార్కెట్, పట్వారి కాంపౌండ్, సర్వే నెం. 512, ఇ.నెం. 2-1-311 నుండి 2-1-326, వైష్ణవి లక్ష్మీ వెంకట విల్లా, 2వ అంతస్తు, 1746.00 చ.అ.లు (50.00 చ.గ.లు) విస్తీర్ణము అర్బన్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 204. **సరిహద్దులు: తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశము, **ఉత్తరం:** ఖాళీ ప్రదేశము, **దక్షిణం:** ఖాళీ ప్రదేశము.

| | |
|---|---|
| 3. వేలం తేది & సమయం | **22.05.2025**న మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 5.00గం॥ల వరకు (ప్రతి 10 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో) ఇ-వేలం వెబ్‌సైట్: https://ebkray.in |
| 4. సెక్యూర్డ్ రుణము రాబట్టుకునేందుకు అమ్మబడే సెక్యూర్డ్ ఆస్తి | ఖాతా నెం. **035013100002731 & 035030100264313, తేది: 15.04.2025 నాటికి మొత్తం బకాయిలు: రూ. 4,26,78,541.39/- + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు** |
| 5. ఆస్తి/ ఆస్తుల రిజర్వు ధర ఈ మొత్తం కంటే తక్కువగా ఆస్తి విక్రయించబడదు. | రూ. 67,15,000/- |
| 6. చెల్లించవలసిన బయానా | రిజర్వు ధరలో 10%: రూ. 6,71,500/- |

**7.1 రిజిస్ట్రేషన్:** ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్/ వెబ్‌సైట్: https://ebkray.in ద్వారా 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో పైన తెలిపిన తేది మరియు సమయానికి నిర్వహించబడును. కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదారులు వారి మొబైల్ నెం. మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ఐడి ఉపయోగిస్తూ https://ebkray.in ద్వారా రిజిస్టర్ చేసుకోవలెను. కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదారులు కెవైసి డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయవలెను. కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదారులు వెబ్‌సైట్ హోమ్ పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యాన్యువల్ ద్వారా గైడ్ చేయబడుతారు.
**7.2 కెవైసి పరిశీలన:** రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తరువాత కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదారులు కెవైసి డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ ఖాతా వివరాలను అప్‌లోడ్ చేయవలెను. రిజిస్ట్రేషన్ మరియు అప్‌లోడింగ్ విధానాలు తగినంత ముందుగా పూర్తి చేయవలెను.
**7.3 బయానా మొత్తం:** కెవైసి పరిశీలన పూర్తి అయిన తరువాత కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదారులు లాగిన్ కావలెను మరియు బయానా చెల్లించవలెను. బయానా చెల్లింపు కొరకు కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదారులకు బయ్యర్‌గా లాగ్‌గిన్ తరువాత అందులో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యాన్యువల్ ద్వారా గైడ్ చేయబడుతారు. పేమెంట్ గేట్‌వే ద్వారా చెల్లించవచ్చును మరియు వ్యాలెట్‌లో సదరు మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా మరియు చలాన్‌లు కల్పించడం ద్వారా కూడా చెల్లించవచ్చును. నిర్ణీత కాలవ్యవధిలోగా తగినంత ముందుగా చెల్లించవలెను. ఒకవేళ అవసరమైన బయానా మొత్తాన్ని బయ్యర్ వ్యాలెట్‌లో లేనట్లయితే వారు పాల్గొనుటకు అనుమతించబడను.
**8.** బిడ్డింగ్ విషయంలో బిడ్ పెంపుదల రూ. 25,000/- బహుళ పెంపుదల విలువ ఉన్న సందర్భంలో అత్యధిక బిడ్డు మొత్తంలో లేదా దాని తరువాత బిడ్డు మొత్తంలో రూ. 25,000/- కంటే తక్కువగా ఉండరాదు.
**9.** అత్యధిక బిడ్డరు పేరున అమ్మకం నిర్ధారించబడుతుంది మరియు అమ్మకం నిర్ధారణ సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి ఉంటుంది.
**10.** ఒకసారి వేసిన బిడ్లు రద్దుచేయబడవు లేదా ఉపసంహరించుకోబడవు. ఇందులో పేర్కొన్న ఇ-వేలం యొక్క ఏవైనా నియమ నిబంధనలు పాటించడంలో బిడ్డరు విఫలమైతే బిడ్డరు చెల్లించిన మొత్తం స్వాధీనం చేసుకొనబడును.
**11.** అధీకృత అధికారిచే ప్రకటించబడిన గెలుపొందిన బిడ్డరు అమ్మకం ధరలో 25% (బయానాతో సహా) నగదు/ DD/RTGS/NEFT/ ఇంటర్‌నెట్ ట్రాన్స్‌ఫర్/ చెక్ రూపంలో వసూలుకు లోబడి అమ్మకం జరిగిన రోజున వెంటనే లేదా ఆ మరుసటి పని రోజులోగా ఖాతా నెం. 035011980050000 లో బ్యాంక్‌కు డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకం ధరలో మిగిలిన 75%ను అమ్మకం నిర్ధారించబడిన 15వ రోజున లేదా ఆలోగా లేదా 3 నెలలకు మించకుండా సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు కొనుగోలుదారు మధ్య వ్రాత పూర్వకముగా అంగీకరించబడిన అట్టి పొడిగించిన కాలంలోగా డిపాజిట్ చేయవలెను.
గెలుపొందిన బిడ్డరుచే అమ్మకం నిబంధన ప్రకారం అమ్మకం ధరలో 25% (15% + బయానా) చెల్లించడంలో విఫలమైతే అతను చెల్లించిన బయానా మొత్తం సెక్యూర్డ్ క్రెడిటార్ స్వాధీనం చేయబడుతుంది మరియు అంగీకరించిన బిడ్ ఆటోమేటిక్‌గా రద్దు అవుతుంది మరియు విఫలమైన బిడ్డరు ఆ తరువాత అమ్మబడే ఆస్తి మొత్తంపై లేదా అందులో భాగముపై ఎటువంటి క్లెయిము చేయలేదు.
**12.** కన్వెయన్స్ కోసం లీగల్ చార్జీలు, స్టాంప్ డ్యూటి, రిజిస్ట్రేషన్ చార్జీలు మరియు ఇతర అనుషంగిక చార్జీలను వర్తించు విధంగా గెలుపొందిన బిడ్డరు భరించవలెను.
**13.** ఏ కారణం తెలుపకుండా అత్యధిక బిడ్డును అంగీకరించుటకు/ తిరస్కరించుటకు లేదా అమ్మకాన్ని రద్దు చేయుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియున్నారు.
**14.** పైన తెలిపిన స్థిర సెక్యూర్డ్ ఆస్తులు "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే" "ఉన్నది ఉన్నట్లుగా" "అక్కడ ఏమున్నదో అదే" స్థితిలో అమ్మబడును.
**15.** అధికృత అధికారికి తెలిసిన సమాచారం మరియు పరిజ్ఞానం మేరకు ఆస్తిపై తాకట్టు రుణభారములు లేవు అయితే కాగోరు బిడ్డర్లు బిడ్డుదాఖలుకు ముందుగా ఆస్తిపై ప్రభావం చూపించే క్లెయిములు/ హక్కులు/ బకాయిలు/ వేలం వేయబడే ఆస్తి యొక్క టైటిల్, తాకట్టు రుణభారములకు సంబంధించి తమ స్వంత స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. ఆస్తి అమ్ముటకు సంబంధించి ఇ-వేలం ప్రకటన ఎటువంటి బాధ్యత కలిగియుండదు మరియు కలిగి ఉంటుందని భావించరాదు లేదా బ్యాంక్ వినతులకు తావులేదు. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ థర్డ్ పార్టీ క్లెయిములు/ హక్కులు, బకాయిలకు ఏ విధముగాను బాధ్యులు కారు.

**తేది: 15.04.2025**
**ప్రదేశము: మహబూబ్‌నగర్**
**సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహబూబ్‌నగర్-II బ్రాంచ్ (SOL ID: 03501)**

# డ్రగ్స్ నిర్మూలన పోరులో అందరు భాగస్వాములు కావాలి

**- స్త్రీశక్తి భవనంలో గోడపత్రిక ఆవిష్కరణ**



**భీమదేవరపల్లి ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో ప్రజా సంఘాల జేఏసీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ పోరు యాత్ర గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఈ నెల 21 నుండి మాణిక్యాపూర్ గ్రామంలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర జరుగనున్నదని ఈరోజు వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం వస్తున్నారు అని అన్నారు. మహిళా సంఘాలు ప్రజా సంఘాలు దళిత బహుజన సంఘాలు డ్రగ్స్ నిర్మూలన కోరుకునే ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పోరు యాత్రను విజయవంతం చేయాలని కోరుకున్నాము ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం జేవీసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి భీమదేవరపల్లి జేవీసీ చైర్మన్ ద్యాగల సారయ్య, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎస్సై సాయిబాబు, ఎంపిడిఓ సునీత, ఎంపీఓ వీరేశం ఏపిఎం దేవానందం, డాక్టర్ సుధాకర్ డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర కోఆర్డినేటర్ చెప్యాల ప్రకాష్, ఉప్పుల కుమారస్వామి, గంగ్ర పద్మ, మహిళా సమాఖ్య ఎండి షబానా కోఆర్డినేటర్, మేకల వీరన్న ఎండి ఇబ్రహీం లక్ష్మణ్ గౌడ్, దండు లక్ష్మి, మాజీ మహిళా అధ్యక్షురాలు రజిత, ఎర్ర కార్తీక్, వేముల జగదీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.





# ముకుంద జ్యువెలర్స్ షో రూమ్‌ను ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని గంగారాంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను శనివారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగారాంలో ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రజలకు కావాల్సిన అన్ని రకాల నగలు అందుబాటులో సరసమైన ధరలకు లభించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నగలు లభించడం గొప్ప విషయం అని, వినియోగదారులు దేవుళ్లతో సమానమని, వారి అభిరుచికి తగ్గట్టు వారి మన్ననలు పొంది జ్యువెలరీ రంగంలో దినదినాభివృద్ధి చెంది మార్కెట్ లో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని నిర్వాహకులను అభిలాషించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండీ ఇబ్రహీం, నరేందర్ బల్ల తదితరులు పాల్గొన్నారు.




# బెంగాల్లో మమతాబెనర్జీ రాజకీయ కుయుక్తులు !

సంపాదకీయం

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా..అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవంల రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ది చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునేందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షీదాబాద్, మాల్దా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీ-వల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అల్లర్లను ప్రేరేపించారనని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షీదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంట ప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం.గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షీదాబాద్ భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

## కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి !



కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన చేయాలి. అలా చేస్తే శరీరం అదుపులోకి వస్తుంది. కోపం జయిస్తే ఇంద్రియాలను జయించవచ్చు. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింప జేస్తాడు. ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు. విశ్వామిత్రుడు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటాడు. ఇలా పదేపదే చేసినా విశ్వామిత్రుడి ముఖంలో ప్రశాంతత చెదరకపోయేసరికి నిజంగానే బ్రహ్మర్షివయ్యావంటూ అభినందిస్తాడు. పతన హేతువైన క్రోధాన్ని గెలిచి చూడు, నువ్వే విశ్వామిత్రుడివవుతావు. అందుకే మనలో ఉన్న క్రోధాన్ని జయిస్తే..ప్రపంచాన్ని జయించడమే కాదు.. భగవంతుడినీ జయించవచ్చు.

# రగల్ వీరుల స్మరించుకుందాం

## ఇంద్రవెల్లి నెత్తుటి మరకలకు 46 ఏళ్ళు - ఆదివాసి తెగలకు న్యాయం జరగాలి - ఏబిసిడిలుగా వర్గీకరణ చేయాల్సిందే




"రగల్" ఇంద్రవెల్లి అమరవీరుల సాక్షిగా నేటికీ నెత్తుటి మరకలకు 46 సంవత్సరాలు గడిచింది. వారిని స్మరించుకుందాం.. వారి ఆశయాలతో పాటు అడుగు జాడలో ముందుకు సాగుదాం. ఇప్పటికీ ఈ భావి ప్రపంచంలో ఆదివాసుల సమస్యలు పరిష్కారం దాల్చలే..!! పాలకుల పాపానికి ఆదివాసి తెగలు ఇప్పటికీ గూడు లేక తిండి లేక ఎందరో మంది అమాయకులు గిరిజనులు చనిపోతున్నారు. అమరవీరుల సాక్షిగా మరోసారి ఆదివాసులు ఉద్యమం చేయవలసిన అవసరం ఉంది. ఆదివాసి 9 తెగలకు న్యాయం జరగాలంటే అమరవీరుల ఆశయాలు నెరవేరాలంటే, సంక్షేమ ఉద్యోగ ఆర్థికంగా బలపడాలంటే, ఆదివాసులను ఏబిసిడిలుగా వర్గీకరణ చేయాల్సిందే. చట్టబద్ధతలేని వలస లంబాడాలను వెంటనే తొలగించి ఆదివాసులకు న్యాయం చేయాలి, ఆనాడు న్యాయమైన హక్కుల కోసం మనుగడ కోసం ఆదివాసి 9 తెగల గిరిజనులు చేస్తున్న పోరాటాలను సిపిఐ ఎంఎల్ పీపుల్స్ వ్యవసాయ విప్లవం కింద సమీకరించింది. గిరిజన రైతు కూలీ సంఘం నాయకత్వన గిరిజనులు ప్రభుత్వ వ్యతిరేక పోరాటాన్ని తీవ్రంగా చేశారు. చంద్రవంకతో ఉండే గిరిజనుల సంప్రదాయమైన ఎర్రజెండా (రగల్ )జెండా స్థానంలో సుత్తి కొడవలి ఎర్రజెండా అదిలాబాద్ గిరిజన పదాలలో ఎగిరింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక పోలీస్ ఏపీఎస్పీ బెటాలియన్ ఒకటి కూడా ఇంద్రవెల్లి చేరుకుంది. స్థానిక అప్పర ప్రైమరీ స్కూల్ పోలీస్ క్యాంప్ ఏర్పాటు చేసి ఇంద్రవెల్లి గ్రామానికి చుట్టూ ఎనిమిది కిలోమీటర్ల దూరం పోలీసు వలయంగా ఏర్పడింది. దుర్గ మరణ్యాల మధ్య ఇంద్రవెల్లి ఆ రెండు రోజులు ఖాకి వానంగా మారింది. 19 ,20 తేదిలు రెండు రోజుల్లో ఇంద్రవెల్లి అప్రకటిత కర్ఫ్యూ అమల్లో ఉన్నది. 20వ తేదీన ఆ ఊర్లో కనబడిన తెల్లబట్టల మనుషులు ఇద్దరే ఇద్దరు ఒకరు ఆర్డిఓ ఇంకొక్కరు స్థానిక ఎమ్మెల్యే 20వ తేదీ ఉదయం నుంచి మహాసభకు తరలివస్తున్న జనాన్ని ఇంద్రవెల్లికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో అవతలి ఉంచే తరిమి కొట్టడం ప్రారంభించారు. అనడంత ఇంద్రవెల్లికి ఎవరిని ప్రవేశం నివ్వలేదు. లాటి చార్జీలు బస్పాయి ప్రయోగాలు ఆ రోజంతా గిరిజన ప్రజానీకాన్ని ఇంద్రవెల్లి రాకుండా అడ్డుకున్నాయి. సాయంత్రం ఐదు గంటలకు ఇంద్రవెల్లి మహాసభకు వస్తున్న జనం మీద పోలీసులు ఏ హెచ్చరికలు లేకుండా కాల్పులు జరిపించారు. ఎన్ని రౌండ్లో కాల్పులు జరిగాయో లెక్కలేదు కానీ 50 మంది మరణించారని, వందమంది గాయపడ్డారని తెలుస్తున్నది. ఆనాడే వీరోచితంగా నిజం వ్యతిరేక పోరాటం సాగించిన కొమురం భీం వారసత్వాన్ని శ్రీకాకుళ పతము అమరవీరుల కోరన్న, మంగన్న, రెంజీంల వారసత్వాన్నిఅందుకున్న ఈ 50 మంది ఆదివాసి గిరిజన అమరులకు పదును పెట్టిన లాలు సలాం తెలుపుతున్నాం అన్నారు. ఈ 50 మంది ఆదివాసులు కామ్రేడ్స్ పెట్టిన నెత్తుటి అప్పును చివరి నెత్తుటి బొట్టు ధార పోసైన తీరుస్తామని, మాతృభూమి ముందు శపథం చేస్తున్నమని, ఈ సంఘటనపై ఉన్నంత స్థాయి న్యాయ విచారణ జరిపించాల్సిందిగా దోషులను కఠినంగా శిక్షించాల్సిందిగా ఆనాడు ప్రభుత్వానికి డిమాండ్ చేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటన పై ఉన్నంతస్థాయి న్యాయ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, న్యాయ విచారణ తలకిందులు చేసే ప్రమాదం ఉంది కనుక విచారణ జరిగిందని రోజులు ఈ హత్యాకాండ కు బాధ్యులైన జిల్లా ఎస్పీ ఎస్పీలతో సహా పోలిస్ అధికారులందరినీ సస్పెండ్ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓవైపు గిరిజనుల సేవలు పీక్కు తింటూ మరోవైపు గిరిజన సంక్షేమ పథకాల పేరట కోట్ల రూపాయలు ప్రకటిస్తున్న ప్రభుత్వం కపట నీతి దూరంగా ఖండిస్తున్నామని ఆనాడు ఆ ప్రభుత్వంపై దండెత్తారు. ఇప్పటికీ అదే పరిస్థితి. రగల్ ఇంద్రవెల్లి అమరుల సాక్షిగా ఆదివాసి గిరిజనులకు న్యాయం జరగాలంటే మరోసారి వారి ఆశయాలతో ఉద్యమం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాంజీ గోండు, కొమరం భీమ్ లకు ఇప్పటికీ ఇంకా ప్రభుత్వం గుర్తింపు వలన లేదు అధికారికంగా వర్ధంతి జయంతులు జరుపకపోవడం ఆదివాసులను అవమానించినట్లే కాదా..! అమరులకు నివాళులు అర్పించుకోవాలంటే ఇప్పటికీ పోలీసులు అడ్డుకున్నడమే.. ఐదో షెడ్యూల్లో ఇంకా బానిస బతుకులే... ఇదే నా ఆదివాసులకు స్వేచ్ఛ... ఇకనైనా మేలుకోండి. హక్కులకై ఉద్భవించండి.. (రగల్) ఇంద్రవెల్లి అమరవీరులకు మరోసారి స్కరించుకుందాం రండి.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్
9848559863

# దేశం లోనే అతిపెద్ద గిరిజన తిరుగుబాటు ఇంద్రవెల్లి

## ఆది వాసుల నెత్తుటి గాయనికి 44ఏళ్ళు

అడివి పైన హక్కు కోసం, అటవీ ప్రకృతి, సంపద ఆధారంగా బతికే నైతిక భరోసా కోసం, ఆకు కోసం పోడు కోసం, ఆదివాసీ సాంస్కృతిక జీవనం కోసం చైతన్య వంతులవుతు, ఒక సంఘం పెట్టుకొని ఒక సభ జరుపుకుందా మని సమావేశమైన అడివి బిడ్డలపై అమానుషంగా, నిర్దాక్షిణంగా జరిపిన కాల్పుల ఘటన దేశాన్ని కుదిపేసింది. ఇంద్రవెల్లి లో జరిగిన ఈ మారణ కాండకు నేటికీ 44ఏళ్ళు నిండాయి. ఈ పోరాటం భారత దేశ చరిత్ర లో చెరగని సంఘటన గా మిగిలింది. ఇప్పటివరకు జరిగిన ఆదివాసీ పోరాటాలలో కెల్లా అతి పెద్ద తిరుగు బాటు గా మిగిలింది. ఇంద్రవెల్లి ఖండంతర ఖ్యాతి నీ పొంది పాలక వర్గాల ను వణుకు పుట్టించింది.1981,ఏప్రిల్ 20న ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు తాలూకా లోని ఇంద్రవెల్లి లో ఆదివాసుల సభ కు అనుమతివ్వకుండా అమానుషంగా జరిపిన కాల్పుల వెనుక తర తరాలుగా అణిచి వేయ బడుతున్న గిరిజనుల ఆవేశం,వారి జీవనం కోసం సాగిస్తున్న ఆక్రందన, ఉన్నది. అడివి బిడ్డలు కూడ మానవులే, ఈ దేశ పౌరులే, నని వారికీ కనీసం జీవించే హక్కు కూడ ఉంటుందని అప్పటివరకు గుర్తించ లేని పాలకులు. ముగా జీవుల పై హత్యా కాండ ను సాగించి పదుల సంఖ్య లో పొట్టన పెట్టు కున్నారు.





ఆదిలాబాద్ జిల్లా బూభాగం లో 52శాతనికి పైగా అడవుల తో నిండి ఉంటుంది. స్వతంత్రానికి పూర్వం నుంచే జిల్లాలో గిరిజనుల ధి దుర్భరమైన జీవనం కొండల పైన అడవుల లో దారి కూడా లేని గుడాలు, కరెంట్, రోడ్డు, ఇండ్లు, లేక అటవీ ఉత్పత్తుల పై ఆధార పడి బంక ఇప్ప పువ్వు,తునికి ఆకు, ఏరుకొని బతుకులెల్ల దిస్తారు. అటవీ లో నీ చెట్లు కొట్టి పోడు వ్యవసాయం చేసుకొంటారు. అటవీ లో పండే ప్రతి దానిపై అడివి లో బ్రతికే మాకు హక్కు ఉండాలని ఆదివాసులు కోరుకున్నారు. ఈ అడివిలో సుమారు 7తెగలకు చెందిన గిరిజనులు అడివిని నమ్ముకుని ఆకులు, కందలు,తిని అంబలి, విషపు గడ్డలు తిని జీవితం గడుపు తుండే వారు గోండులు, కోలాం, కోయితుర్, కోయలు,ఉండేవారు. ఆదివాసుల పై ఫారెస్ట్ వారి అధిపత్యం సాగుతుండేది, పోడు ఎవుసం చేయరాదని, ఇప్పపువ్వు ఏర రాదని చెట్టు కొట్ట రాదని చౌకు ధార్లు కేసులు పెడుతుండే వారు. దశబ్దాలు గా అమాయక గిరిజనుల ను శావుకార్లు, సరు కులమ్మి దోచుకునే వారు.1980నాటికీ గిరిజనుల పై ఒకవైపు, దోపిడీ, మరోవైపు ఫారెస్ట్, పోలీస్ దౌర్జన్యాలు పెరిగినయ్. ప్రకృతి మధ్య, సెలయేటి కొండల మధ్య,ఉంటూ మోసం, స్వార్థం లేని అటవీ బిడ్డల పై జరుగుతున్న దౌర్జన్యలను అడ్డుకోనికి, వారి కనీస హక్కుల కోసం వారిని చైతన్య పర్చేందుకు పొరకల దొరలు (అన్నలు )1979నాటికీ గోండు గుడాల్లోకి ప్రవేశం చేసారు.1978 నాటి జగిత్యాల జైత్ర యాత్ర స్ఫూర్తి 1980లో ఆవిర్భవించిన పీపుల్స్ వార్ నేత్రుత్వం లో జిల్లా లో ఆదివాసుల లో రగల్ జెండా రేపరేపలు ఉపందుకుంటున్నాయి. తూర్పున కార్మిక రంగం లో రైతంగం లో, పశ్చిమం లో గిరిజనుల లో అలజడి చైతన్యం మొదలయింది. గిరి పుత్రులు వారి సమస్యల పై, సౌకర్యలపై, సర్కార్ ను ఏదిరించాలనే మాటలు పొరకల సార్ల దగ్గర వింటున్నారు. చదువుకున్న విద్యావంతులు గిరిజనుల దగ్గరికి పోయి వారి బాష నేర్చుకుని, వారి మాట నేర్చుకుని వారిని సంఘటీతం చేస్తూ గుడాలల్ల సంఘాలను ఏర్పరిచిండ్లు. ఈ నేపథ్యం లోనే 1981లో గిరిజన రైతుకూలి సంఘాన్ని ఏర్పరిచిండ్లు. గోండులు పోడు వ్యవసాయం చేసుకుంటే అడ్డుపడుతున్న ఫారెస్ట్ వారిని ఎ దిరిస్తున్నారు. చెట్టుకొడితే, ఆకుల కొస్తే కూలి రేట్ల కోసం అడుగుతున్నారు.ఈ పరిస్థితుల్లో పోడు పై అడ్డుకునే చౌకి ధార్ల కు అడ్డుకట్ట వేశారు.

గోండు గ్రామలైన పిప్పల్దరి ధన్నాపూర్, కేస్లీ గూడ, తిప్పిరి, పిట్ట బొంగారం, ఇంకా పలు గ్రామాలలో గిరిజనుల పోడు ను అడ్డుకొని కేసులు పెట్టారు. అయినా వెనుకడుగు వేయ కుండా, గిరిజనులు జొన్న మక్క, సొయా కందు లు, వేసి పండిస్తుంటే అడ్డుపడుతున్న వాచ్మెన్ లను వెళ్లగొట్టిండ్లు. ఫారెస్ట్ వాళ్ళు గిరిజనుల పోడును అడ్డుకోడానికి పోలీస్ ల కు ఫిర్యాదు చేసారు. గుడాల్లోకి పోలీస్ లను ఉసి గోల్పారు. ఉట్నూరు సమీప గ్రామాల లోకి వచ్చి గిరిజనులపై జులుం చేస్తూ వారి పోడు వ్యవసాయం అడ్డుకున్న 7గురు పోలీస్ లను తరిమికొట్టారు.దీనితో గోండు గ్రామాల ల దాడులు పెరిగాయి.గిరిజను లు అన్నల అండ తోనే ఎదురు తిరుగు తున్నారని,వీరి వెనుక విప్లవ కార్యకలాపాలు జరుగుతున్నాయానే ఉద్దేశ్యంతో ఆదివాసుల పై పోలీస్ దాడులు, నిఘా కుడా ఎక్కువయ్యింది.ఈ నేపథ్యంలో గిరిజనులు తమ హక్కుల పై పోరాడేందుకు, సంఘటీతం అయ్యేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలనీ నిర్ణ యించి గిరిజన రైతు కూలి సంఘాన్ని ఏర్పాటుచేసారు. సంఘానికి తోడుసం కట్టీ నీ కార్యదర్శిగా పెట్టారు. జిల్లాలోని అన్ని తాలూకా లలో గ్రామాల్లో సంఘాన్ని నిర్మించాలనే లక్ష్యం తో గిరిజన రైతు కూలి సంఘం తొలి సభ ను ఇంద్రవెల్లి లో ఏర్పాటు చేయాలనీ ఏప్రిల్ 20 1981 జరుప తలపెట్టారు.ఈ సభను విజయవంతం చేసేందుకు వార్ ముఖ్యనాయకులు కటకం సుదర్శన్, గజ్జల గంగారాం లు మొదటి నుంచి పూర్తి స్థాయి లో కార్యక్రమాలు నిర్వహించారు. నెల రోజుల ముందే సన్నాహాక కార్యక్రమాలు ప్రారంభించారు. పార్టీ ఏర్పడిన ఏడాదిలో ప్రజాసంఘాల నిర్మానాన్ని బలో పేతం చేస్తూ వచ్చారు. కొలబెల్ట్ ఏరియా బెల్లంపల్లి చెందిన 20మంది ముఖ్య నాయకులు కార్య కర్తలను కాగాజ్ నగర్ నుంచి కొందరునిన వీరు ఆదిలాబాద్ పంపించి ఆదిలాబాద్ లో దగ్గర ఉండి ఉండి మొత్తం సభ ఏర్పాట్ల ను పర్యవేక్షించారు. ఉట్నూరు, నిర్మల్, గుడిహేట్నూర్, ఖానాపూర్, బోథ్, జైనూర్ చుట్టుప్రక్క ప్రాంతాలలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేసారు. హిందీ, తెలుగు లో కరపత్రాలు, పోస్టర్లు ముద్రించారు.చందాలు ఉట్నూరు నిర్మల్ లో అడిగితె ఎక్కడ వసూలు కాలేదు ఇంద్రవెల్లిలోనే కొంత వసూల్ అయ్యాయి.ఆదిలాబాద్ ఉట్నూర్ లో వాల్ రైటింగ్, చేసారు. సభకు వక్తలుగా కొబాడ్ గాంధీ, ఎం. రంఘునాథ్, పౌరహక్కుల సంఘం, వరవరరావు, అరెస్యూ అధ్యక్షుడు లింగ మూర్తి, గద్దర్ పేర్లు ముద్రించారు. ఆదిలాబాద్ డిగ్రీ కాలేజీ ముందు ప్రత్యేకంగా ఒక రూమ్ తీసికొని ఇంద్రవెల్లి సభ సన్నాహాలు అక్కడినుంచి చేసారు. సభ కు పర్మిషన్ సంఘం కార్యదర్శిగా ఉన్న కట్టీ నీ 4రోజుల ముందే పంపిం చారు. కరపత్రం లో పోడు ను అడ్డుకున్న పోలీస్ లను గిరిజనుల ను తర్మికొట్టారని కూడ ఉంది. పర్మిషన్ ఇవ్వక పొగా, అనుమతి కోసం వెళ్లిన కటి ని పోలీస్ లు అరెస్ట్ చేసి ఆదిలాబాద్ పోలీస్ స్టేషన్ లో పెట్టారు. ముందునుంచే సభ ను జరగనివ్వరాదని పోలీస్ నిర్బంధ పరిస్థితులు కల్పించారు. 18వ తేదీ ఉదయం పోస్టర్లు వేస్తున్న అరుగురి నీ అరెస్ట్ చేసారు. అదే రాత్రి అద్దె రూమ్ పై దాడి చేసి 15మందిని అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. రెండు రోజుల ముందు నుంచే 144సెక్షన్ విధించి నిషేదా జ్ఞలు విధించారు. సభ గురుంచి ముందే తెలిసిన గిరిజనులు సభకు అనుమతి ఇవ్వలేదన్న సంగతి తెలియదు. 1981,ఏప్రిల్ 20సోమవారం.ఇంద్రవెల్లి సభకు ఆదివాసులు తరలింద్రు, తుడుం మోగించి,బుర్రలు ఉదుతు నృత్యాలు చేస్తూ ఇంద్రవెల్లి చేరుకున్నారు. అదే రోజు గిరిజన జాతర, సంత కూడ ఉంది. గుంపులు గుంపులు గా జనం చేరుకుంటున్నారు. ఇంద్రవెల్లి వచ్చే రహదార్లను జన్నారం, ఆసిఫాబాద్ రూట్ల నుంచి ఎవరు రాకుండా నిలిపివేశారు. తాక తాక మున్నే థాక కోయాదాద అంటూ పాటలు పాడుతూ కొందరు కదులు తున్నారు. చుట్టూ పోలీస్ లు మొహరించారు. అనుమతి లేని సభ దగ్గరకు రాకుండ పోలీస్ నిఘా పెంచారు. ఒక వైపు సంత, ఇందిరాయి దేవత జాతర, మరోదిక్కు గిరిజన రైతు కూలి సంఘం సభ తో ఇంద్రవెల్లి కొల హాలంగా మారింది. చెట్లమీద కూడ పోలీస్ లు కూర్చుని గమనిస్తున్నారు. సభ వైపు వచ్చే వారిని నిలువరిస్తున్నారు. అయితే గిరిజనులు మాత్రం భయపడకుండ అటువైపు వెళుతున్నారు. వెనక్కి నెట్టుతున్న పోలీస్ లను ఎదిరించి మహిళలు, అక్కడికి వచ్చిన గిరిజనులు ముందుకు వెళ్తుండగా అదుపు తప్పి ఆర్డీఓ కాల్పుల కు ఆదేశాలిచ్చారు. దీనితో ఫైరింగ్ మొదలు పెట్టి విచ్చాలవిడిగా కాల్పులు జరిపారు. ఆదివాసులపై తుటాల వర్షం కురిపించారు. చెల్లా చెదరుగా పరుగులు తీశారు. ప్రక్క నున్న చేన్ల లోకి, పొలాల్లోకి, ఉరికిండ్లు. అనేక మంది నేల కొరిగారు. మహిళ చేతిలోని కొడవలికి పోలీస్ బలయ్యా డు. తమ హక్కుల కోసం మీటింగ్ పెట్టుకున్న ఆదివాసులకు అనుమతి ఇవ్వక పోగా 63మందిని కిరాతకంగా పొట్టన పెట్టుకుంది. మూగ జీవాలపై తుపాకీలు ప్రయోగించి రాక్షసత్వాన్ని ప్రదర్శించింది. ఇంద్రవెల్లి లో నెత్తురు ఏరులై పారింది. పచ్చని ఆకులన్నీ నెత్తుటి గాయాలా చిహ్నలైన్నాయి. దేశంలో ప్రజాస్వామిక శక్తులను, నివ్వేర పరిచ్చింది. అనేక మంది తుటా లకు కాళ్ళు చేతులు కొల్పయి అంగవైకల్యం చెందరు. చనిపోయిన 20మంది పేర్లను సేకరించి గిరిజన సంఘాలు ప్రకటించాయి. ప్రభుత్వం 13మంది చనిపో యినట్లు ప్రకటించింది. చనిపోయిన వారిలో పిట్టబొంగరం కు చెందిన మడవి రాము కొట్నాక్ ఘాగ్రు, మంద జంగు, ఎర్నదేవ్ రావు, వెట్టి ఇశ్రు బాయి, వాడగం నుండి కనకం సోము, జాకెట్ గూడ కు చెందిన డోంగు రావు, ఏగోటి రావు, తొడసం బింరావ్ (జోరుపల్లి) కుమ్మరా కొద్దు (ఖానాపూర్)పెంజోర్ దేవ్ రావు, (నిజాం గూడ)ముత్తు గౌరవపూర్, (డొమ్ గలగ్రామ్) హెలే కొమ్రా (భోజర్ గూడ)అరక గంగు (మొహం గూడ )సైడం బాపూరావు (బంగారు గూడా)మెస్రం సురేష్(మామిడి గూడా)పెండూర్ బందు (ఇచోడా)పెందురు గంగు (సిరికొండ)లు ఉన్నారు. గాయపడ్డ వారిని ఆదిలాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఈ దారుణ మారణ కాండ ను చూసి దేశం లోని పౌరు లు, ప్రజాస్వామిక వాదులు గోల్లుమన్నారు. గిరిజనుల వైపు ఎన్నడూ చూడని, వారి సమస్యలు పట్టించు కొని పాలకుల వెన్నులో గిరిజనుల రక్త పాతం వణుకు పుటించింది. 44ఏళ్ళు గడిచిన ఇంద్రవెల్లి లో జరిగిన మహోత్తార పోరాటాన్ని ప్రజలు, ఆదివాసులు ఇంకా మర్చి పోలేదు. అప్పటినుంచి ఇంద్రవెల్లి అమరులకు ప్రతీ ఏటా ప్రజలు నివాళులు అర్పిస్తూనే ఉన్నారు. ఇంద్రవెల్లి మారణ కాండ మానని గాయం గా ఇంకా ఆదివాసీ హృదయాలను తోలుస్తూనే ఉంది. నాటినుంచి ఇప్పటి దాకా ఆదివాసీ ప్రాంతాల పై కేంద్ర ప్రభుత్వాలు అంచివేత సాగిస్తూనే ఉన్నాయి. ఆపరేషన్ కగార్ పేరుతో మధ్యభారత గిరిజన ప్రాంతాలను, దండ కారణ్యాం లో మారణ హోమం సాగిస్తూఅటవీనుంచి గిరిజనులను వేరుచేసి శవాల దిబ్బలు గా కేంద్రం మారుస్తుంది.ఇంద్రవెల్లి నుంచి బస్తర్, మధ్య భారతం దాకా ఈ దేశం లోని అడివి బిడ్డలపై జరుగుతున్న దాడిని అడ్డుకోడానికి మేధావులు, ప్రజా స్వామ్య వాదులు, లౌకిక వాదులు, ఐక్యం కావాల్సినఅవసరం ఏర్పడింది.



వ్యాస కర్త: ఏబూసి
9849157969

## వడదెబ్బకు ఉపాధికూలీ మృతి

**కడప, ఏప్రిల్19(నినాదం న్యూస్):** వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి చెందిన ఘటన వైఎస్ఆర్ కడప జిల్లా సింహాద్రిపురం మండలంలోని గురజాలలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఉపాధి కార్మికుడు బోరెడ్డి ఓబుల్ రెడ్డి(50) రోజులాగే అందరితోపాటు ఉపాధి పనులకు వెళ్లారు. ఎండకు తాళలేక పని చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి చనిపోయారు. తోటి కార్మికులు ఆయనను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించగా.. వడదెబ్బతో మృతి చెందినట్లు- వైద్యులు తెలిపారు. ఓబుల్ రెడ్డికి భార్య ఈశ్వరమ్మతో పాటు- కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఏపీవో జయ భారతి, ఈసీ శ్రీనివాసరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మృతుని కుటుంబానికి ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## టిడిపి స్క్రిప్ట్ చదువుతున్న విజయసాయి

- మాజీ ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాస్



**విజయవాడ, ఏప్రిల్19(నినాదం న్యూస్):** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి నోట టిడిపి పలుకులు వస్తున్నాయని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాస్ సంచలన ఆరోపణలు చేశారు .. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డితో పాటు విజయవాడలోని సిట్ విచారణ కార్యాలయం దగ్గరకు వచ్చిన కోరుముట్ల శ్రీనివాస్ ఈ వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి మా పార్టీ నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి.. ఆయన టీడీపీ స్క్రిప్ట్ చదువుతున్నారు అని ఆరోపించారు.. అయితే, వైఎస్ జగన్ కు సన్నిహితంగా ఉండే వారిపై బురద చల్లాలనే ఉద్దేశ్యంతో ఎంపీ మిథున్ రెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిందని విమర్శించారు.. సిట్ కావాలనే ఇదంతా చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వంలోనే గుడులు, బడుల దగ్గర బెల్ట్ షాపులు పెరిగాయని టీడీపీ తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ చెప్పారని వ్యాఖ్యానించారు.. నేరుగా టీడీపీ ఎమ్మెల్యేనే కూటమి ప్రభుత్వం తీరుపై విమర్శలు చేసిన పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు.. గత ప్రభుత్వంలో లిక్కర్ అమ్మకాలపై కాకుండా.. సిట్ విచారణ కూటమి ప్రభుత్వంలో లిక్కర్ వ్యాపారంపై చేయాలని డిమాండ్ చేశారు.

## కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు

- జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్
- గుంటూరు రేంజ్ అధికారులతో హోంమంత్రి సమీక్ష



**గుంటూరు, ఏప్రిల్19(నినాదం న్యూస్):** కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాని కూడా అన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు హోంమంత్రి.. గుంటూరు, రాజధాని అమరావతి, హైకోర్టు, పొలిటికల్ పార్టీల ఆఫీసులు ఈ ప్రాంతంలో ఉన్నాయని.. పల్నాడులో ఫ్యాక్షన్ కొన్నిచోట్ల ఉంది.. నలభై గ్రామాల్లో ఫ్యాక్షన్ కనిపిస్తుందన్నారు.. ఇక, సైబర్ క్రైమ్ ప్రకాశం జిల్లాలో జీరో వెల్లడించారు. గుంటూరు జిల్లాలో అనేక కేసుల్లో రికవరీ బాగుందన్న ఆమె.. పోలీసుల భద్రత చూడాల్సిన అవసరం ఉంది. గుంటూరు జిల్లాలో పోలీసులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇక, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముప్పై పోక్సో కేసుల్లో శిక్షలు పడ్డాయని హోం మంత్రి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 కోట్లు- ఖర్చు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పబ్లిక్, ప్రైవేట్ ప్లేసులలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు.. మరోవైపు, బాపట్ల సముద్రతీరప్రాంతంలో డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రజల రక్షణే భద్రతగా పోలీసులు పనిచేస్తున్నారు. కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రమోషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి... వాటిపై దృష్టి పెడతామన్నారు.. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా అక్కడ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చీపురు పట్టారు. పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించారు.

## ఈ వేస్ట్ సేకరణలో ముందుండాలి

- అధికారులకు సూచించిన మంత్రినారాయణ
- నెల్లూరు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



**అమరావతి/నెల్లూరు, ఏప్రిల్19(నినాదం న్యూస్):** వైసీపీ ప్రభుత్వం చెత్తపన్నుపై పెట్టిన శ్రద్ధ పారిశుద్ధంపై పెట్టలేదని మంత్రి నారాయణ మండిపడ్డారు. మున్సిపాలిటీ-ల నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. పన్నులతో వచ్చే ఆదాయాన్ని.. మున్సిపాలిటీ-ల అభివృద్ధికే కేటాయిస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛదివస్ కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో శనివారం ఉదయం 6 గంటలకు మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. -టె- లికాన్ఫరెన్స్‌కు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు విదేశీ పర్యటనలో ఉండటంతో మొత్తం ఈ కార్యక్రమం బాధ్యతలు మంత్రి నారాయణకు అప్పగించారు. నెల్లూరులో లాంఛనంగా మంత్రి నారాయణ ప్రారంభించారు. ముందుగా అల్లీపురంలోని డంపింగ్ కేంద్రాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు. ఏపీవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అధికారులకు నారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.... అన్ని మున్సిపాలిటీల్లో ఈ - వేస్ట్ సేకరణ భారీగా చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యేలు, అన్ని శాఖల అధికారులు, ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ - వేస్ట్ సేకరణ నిరంతరం జరిగేలా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ-ల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై ర్యాలీ నిర్వాహణ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. ఈరోజు నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు తనకు పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛంద్ర - స్వచ్ఛ దివస్ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని మంత్రి నారాయణ ఆదేశించారు. ఇదిలావుంటే నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ ఆధ్వర్యంలో శనివారం నాడు స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ తీశారు. వీఆర్సీ కూడలి నుంచి నర్తకి సెంటర్ వరకు ఈ ర్యాలీ సాగింది. ర్యాలీలో నగర ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేస్ట్‌పై పోరాటం చేయాలని నారాయణ పిలుపుకు విశేష స్పందన వచ్చింది. నర్తకి సెంటర్‌లో ఈ వేస్ట్ సేకరణ వాహనాలను మంత్రి నారాయణ ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థులు, ప్రజల చేత మంత్రి నారాయణ స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. మనస్సు స్వచ్ఛంగా ఉండి.. ఇళ్లు, పరిసరాలు స్వచ్ఛంగా ఉంటే అదే స్వచ్ఛత అని మంత్రి నారాయణ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచనలకు అనుగుణంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ కార్యక్రమం చేపట్టారని మంత్రి నారాయణ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశాల్లో ఉండటంతో ఏపీ వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొంటు-న్నారని అన్నారు. 2014 నుంచి 2019 వరకు స్వచ్ఛ కార్యక్రమం సరిగానే జరిగిందని తెలిపారు. 2019 నుంచి గత జగన్ ప్రభుత్వం స్వచ్ఛ కార్యక్రమాన్ని వదిలేసిందని అన్నారు. గత ఐదేళ్లు చెత్తపై చెత్త పన్ను వేసిన చెత్త ప్రభుత్వం నడిచిందని ఆరోపించారు. గత జగన్ ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్త మనకు ఇచ్చి వెళ్లిందని అన్నారు. ముఖ్యమంత్రి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా రాష్ట్రంలో ఉన్న చెత్త శుభ్రం చేయాలని ఆదేశించారని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ఈ వ్యర్థాల అనర్థాలు.. పర్యావరణ రక్షణకు అవరోదాలు..

- ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల భవిష్యత్‌పై తీవ్ర దుష్ప్రభావం
- ఈ- వేస్ట్ సేకరణను ఉద్యమంగా చేపడదాం.. కాలుష్యాన్ని నివారిద్దాం
- కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్





**విజయవాడ, ఏప్రిల్19(నినాదం న్యూస్):** ఈ వేస్ట్ ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల తీవ్రమైన అనర్థాలు పొంచి ఉన్నాయని భవిష్యత్ పై తీవ్ర దుష్ప్రభావం చూపనున్న ఈ వ్యర్థాల సేకరణను ఉద్యమంగా చేపట్టి వ్యర్థాలను రీసైకిలింగ్ చేయడం ద్వారా విలువైన లోహాల వృదాలను అరికట్టడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దెరామ్మోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బెంజ్‌సర్కిల్ సమీపంలోని నారా చంద్రబాబు కాలనీలో ఏర్పాటు చేసిన ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ (స్పెషల్ డ్రైవ్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శాసనసభ్యులు గద్దెరామ్మోహన్, విఎంసి కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్రలు ముఖ్య అతిధిగా హాజరై స్థానిక ప్రజల నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాలుష్య రక్షితంగా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతి నెల ఒక థీమ్‌తో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల ఈ వ్యర్థాల సేకరణ ప్రత్యేక డ్రైవ్‌గా చేపట్టినట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్, లాప్ టాప్, ప్రింటర్, ఫాక్స్, సెల్‌ఫోన్, లాండ్ ఫోన్, ఛార్జర్, మైక్రోవేవ్, ఎలక్ట్రికల్ కుక్కర్, టీవి, డివిడి, రిమోట్, స్టీరియో టేప్ రికార్డర్, ఎసిలు, వాషింగ్ మిషన్లు, ఫాన్, పాత మోటార్లు, కరెంట్ వైర్లు, వాటర్ హీటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం నానాటికి పెరుగుతుందన్నారు. దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగించనిదే ఒక్క క్షణం కూడా గడవని పరిస్థితి ఉందన్నారు. కేవలం విజయవాడ నగరంలో ప్రతి రోజు 700 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రజలు పారవేస్తున్నట్లు వెల్లడవుతుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులలో ఉండే లెడ్, కాడ్మియం, మెర్క్యూరీ, బెరీలియం వంటి మూలకాలు అతి ప్రమాదకరమైనవని తెలిపారు. పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రజలు బహిరంగ ప్రదేశాలలో వ్యర్థ పదార్థాలతో కలిపి పారవేయడం వల్ల రసాయన పదార్థాలు భూమి, నీరు, గాలిలో కలవడం వలన తీవ్ర కాలుష్యమౌతున్నాయన్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి కాన్సర్, గుండె జబ్బు, ఊపిరితిత్తుల వంటి అనేక వ్యాధులతో పాటు తల్లి పాలు కూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. చిన్న ఆలోచన సమాజంలో పెను మార్పులకు దారి తీస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో ఉండే రసాయన పదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగి నిరుపయోగమైన ఎలక్ట్రానిక్ వస్తువులను స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ద్వారా ప్రభుత్వం చేపట్టిన ఈ- వ్యర్థాల సేకరణకు అందించి కాలుష్యరహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ పరిశ్రమలు ఎక్కువగా ఉన్న నగర ప్రాంతాలలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం అధికంగా ఉంటుందన్నారు. నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించేందుకు కలక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ- వ్యర్థాలను రిసైకిలింగ్ చేయడం ద్వారా సేకరించిన మినరల్స్ కెమికల్స్ ద్వారా కోట్లాది రూపాయలు ఆదాయం సమకూర్చుకోవచ్చునని తద్వారా ఆర్థికాభివృద్ధి దోహదపడుతుందన్నారు. నగర పాలక సంస్థ కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ద్వారా నగరాన్ని సుందరనగరంగా తీర్చిదిదేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు ఉద్యోగుల భాగస్వామ్యంతో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి మలేరియా, డెంగ్యూ అంటు వ్యాధుల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. ఈ వ్యర్థాల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా అన్ని వార్డుల పరిధిలో ఈ వ్యర్థాలను సేకరించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల నుండి ఈ వ్యర్థాలను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, మున్సిపల్ కమీషనర్ ధ్యాన చంద్ర సేకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటామని పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తామని ఈ వ్యర్థాల సేకరణలో భాగస్వామ్యులవుతామని కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో తన వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ చంద్రశేఖర్, స్థానిక కార్పోరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ, నగరపాలక సంస్థ జోనల్ కమీషనర్ కె. షమ్మీ, ఇన్‌చార్జి ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ గోపాల కృష్ణ నాయక్, స్థానిక నాయకులు చెన్నుపాటి గాంధీ, నారా చంద్రబాబు కాలనీ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

- ఓటింగ్‌లో పాల్గొన్న 74మంది కూటమి సభ్యులు
- ఎన్నికను బహిష్కరించిన వైకాపా
- మేయర్ రేసులో పీలా శ్రీనివాస్
- అభివృద్ధి కోసమే అవిశ్వాసం అన్న పల్లా శ్రీనివాస్



**విశాఖపట్నం, ఏప్రిల్19 (నినాదం న్యూస్):** విశాఖ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయవంతమైంది. సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరు కావడంతో అవిశ్వాసం నెగ్గింది. శనివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం ప్రారంభమవగా.. హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకున్నాక ఓటింగ్ జరిగింది. ఓటింగ్‌లో 74 మంది సభ్యుల బలంతో కూటమి విజయం సాధించింది. అయితే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని వైసీపీ బహిష్కరించింది. వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై కూటమి నెగ్గడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు సంబరాలు చేసుకున్నాయి. అయితే ముందున్న 74 మెజార్టీలో ఆఖరి నిమిషంలో ఒకరు జారుకోవడంతో కూటమి నేతల్లో ఆందోళన చోటు చేసుకుంది. కానీ ఆఖరి నిమిషంలో మాజీ మంత్రి కూతురు ప్రియాంక చేరికతో విజయం సొంతమైంది. 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ అఫీషియల్ సభ్యుల ఓటింగ్‌తో కూటమి విజయం సాధించింది. ఇక కూటమి నుంచి మేయర్ అభ్యర్థి రేసులో పిలా శ్రీనివాస్ ఉన్నారు. ఎలాగైనా మేయర్ పీఠం దక్కించుకోవాలన్న కూటమి నేతల ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి. 74 సభ్యుల కూటమి బలంతో మేయర్‌పై అవిశ్వాసం నెగ్గారు. నాలుగేళ్ల క్రితం జీవీఎంసీ ఎన్నికలు జరిగాయి. మొత్తం 98 వార్డులకు గాను వైసీపీ 58 వార్డులను గెలుచుకుంది. దీంతో 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరివెంకటకుమారి మేయర్ పీఠంపై కూర్చున్నారు. ఇండిపెండెంట్‌లుగా గెలిచిన నలుగురు, టీడీపీ నుంచి గెలిచిన ఒక్కరు కూడా వైసీపీలో చేరారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీ కార్పొరేటర్లలో చాలా మంది టీడీపీ, జనసేన గూటికి చేరిపోయారు. 19 మంది కార్పొరేటర్లు టీడీపీలో, 9 మంది జనసేనలోకి వెళ్లారు. అలాగే ఇండిపెండెంట్‌లు కూడా టీడీపీ, జనసేన పార్టీలోకి చేరిపోయారు. ఈ క్రమంలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తూ 58 మంది కార్పొరేటర్ల సంతకాలు చేసి గత నెల 21న జీవీఎంసీ ఇన్‌చార్జ్, కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చారు. సంతకాల ధృవీకరణ కూడా జరిగిపోయింది. దీంతోశనివారం అవిశ్వాస తీర్మానంపై కోసం ప్రత్యేకంగా కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. అయితే అవిశ్వాసం నెగ్గాలంటే 74 మంది సభ్యుల మద్దతు అవసరం. ఆ దిశగా వైసీపీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కార్పొరేటర్లను తమ వైపుకు లాక్కునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా వారికి భారీగా నజరానాలు కూడా ప్రకటించినట్లు తెలుస్తోంది. మరోవైపు టీడీపీ కార్పొరేటర్లు అంతా కూడా మలేషియాలోనే ఉన్నారు. అవిశ్వాసం వీగిపోయేలా చేసేందుకు వైసీపీ ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రత్యేక సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో మేయర్‌పై పెట్టి అవిశ్వాస తీర్మానంపై కూటమి విజయం సాధించింది. గ్రేటర్ విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి.. ఇప్పుడు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎవరు..? డిప్యూటీ- మేయర్ ఎవరు అనేదానిపై దృష్టిసారించింది.. మేయర్, డిప్యూటీ- మేయర్ పై టీడీపీ, జనసేన మధ్య చర్చలు సాగుతున్నాయి.. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం.. 96వ వార్డు టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించే ఛాన్స్ ఉంది.. ఇక, డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు లభించే అవకాశం ఉడగా.. డిప్యూటీ- మేయర్ జియ్యానీ శ్రీధర్ పై ఇచ్చిన అవిశ్వాసంపై ఈనెల 26వ తేదీన ఓటింగ్ జరగబోతోంది.. మేయర్, డిప్యూటీ- మేయర్ పదవులు ఖాళీ అయిన తర్వాత ఎన్నికల సంఘానికి.. కొత్త మేయర్, డిప్యూటీ- మేయర్‌పేర్లను పంపించనుంది ప్రభుత్వం.. ఈ ప్రక్రియ పూర్తయ్యే సరికి గరిష్టంగా నెల రోజులు పట్టే అవకాశం ఉందంటున్నారు.. మరోవైపు.. అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపిన కార్పొరేటర్లకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు... జీవీఎంసీ మేయర్ పీఠాన్ని సీఎం చంద్రబాబుకు గిఫ్టుగా ఇచ్చాం.. సంవత్సరకాలం ఉండగా విశ్వాసం ఎందుకు పెట్టారని కొందరు అన్నారు. విశాఖ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అవిశ్వాస తీర్మానానికి వెళ్లామని తెలిపారు.. అవిశ్వాస తీర్మానం విజయానికి జిల్లా ప్రభుత్వ ప్రతినిధులు ఎంతో కృషి చేశారు. అందరం సమిష్టిగా జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటా 3 శాతం

- 2నుంచి 3 శాతానికి పెంచినట్లు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి వెల్లడి



**అమరావతి, ఏప్రిల్19(నినాదం న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు మార్గదర్శకాలను జారీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఏపీ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. క్రీడాకారుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారుల అభివృద్ధికి నిస్వార్థంగా పాటుపడుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్తర్వులతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖలతో సహా యూనిఫార్మ్డ్ సర్వీసుల్లో పోటీ పరీక్షలకు నేరుగా నియామక అవకాశాలు లభించనున్నట్లు- వెల్లడించారు. మొత్తం 65 క్రీడా విభాగాలు ఈ ప్రత్యక్ష నియామకాల్లో భాగస్వామ్యం అవుతాయని మంత్రి పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ప్రోత్సాహంతో క్రీడాకారులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తున్నాయని అన్నారు. క్రీడాకారులకు మంచి భవిష్యత్తే తమ ధ్యేయమని, క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి చెప్పుకొచ్చారు. క్రీడల అభివృద్ధికి ఆంధప్రదేశ్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచుతూ చంద్రబాబు సర్కార్ జీవో జారీ చేయడం శుభపరిణామం అని చెప్పుకొచ్చారు. క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి పట్ల సీఎం చంద్రబాబు మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. జీవో జారీ చేయడంపై క్రీడాకారులంతా సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రవినాయుడు పేర్కొన్నారు. క్రీడాకారుల తరుఫున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. కాగా, ఉద్యోగ్యాల్లో స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు సర్కార్ గతేడాది నిర్ణయిం తీసుకున్నారు.

## అవిశ్వాసం గెలిచినా.. విశ్వాసం కోల్పోయారు

- మేయర్ పీఠంతో భూములు కాజేసే యత్నం
- మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు

**విశాఖపట్టణం, ఏప్రిల్19(నినాదం న్యూస్):** గ్రేటర్ విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి దక్కించుకున్నా ప్రజల మనసుల్లో మాత్రం కూటమి ఓడిందని మాజీమంత్రి వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ అన్నారు. మేయర్ పీఠాన్ని అడ్డం పెట్టుకుని అప్పనంగా భూములు దోచుకునే కార్యక్రమంలో కూటమి నేతలు ఉన్నారని విమర్శించారు. వైసీపీ మేయర్‌పై అవిశ్వాస పరీక్షలో ఓటమిపాలయ్యారు.. అయితే, మేయర్ మీద అవిశ్వాసం గెలిచారు.. కానీ, విశాఖ ప్రజల మనసుల్లో విశ్వాసం కోల్పోయారు అంటూ వ్యాఖ్యానించారు. విశాఖ మేయర్ ఎన్నికల్లో పరిణామాలపై ఆయన స్పందిస్తూ.. బలం లేకుండా అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారని.. ధర్మం, న్యాయం గురించి మాట్లాడే హక్కు కూటమి నాయకులకు లేదని దుయ్యబట్టారు.. అయితే విప్ ఉల్లంఘించిన వారి పదవులు పోవడం ఖాయం అన్నారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళకు మా నాయకుడు జగన్.. మేయర్ పదవి ఇచ్చారు.. కానీ, ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేస్తామని ప్రలోభ పెట్టారని మండిపడ్డారు. ఇక, 99 పైసలకే విశాఖ భూములను ఇష్టానుసారంగా కట్టబడుతున్నారు. ఇదే తరహాలో భూముల కట్టబెడతామని మంత్రి నారా లోకేష్ చెప్తున్నారు.. అసలు టీ-సీఎస్ విశాఖ రాకముందే భూములు అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు.. విశాఖ మేయర్ పీఠం చేతిలో ఉంచుకొని విశాఖను దోచుకోవాలను చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాస పరీక్షపై స్పందించిన వైసీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు.. కూటమి చావు బతుకుల మీద మ్యాజిక్ ఫిగర్ చేరుకుంది. చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు గెలిచారు. కుట్రలు, కుతంత్రాలకు తెర తీశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని మండిపడ్డారు.. విలువలు విశ్వాసనీయత లేని వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళను జగన్ కూర్చోబెట్టారు.. కూటమిని తట్టుకొని నిలబడ్డ వైసీపీ కార్పొరేటర్లకు చేతులెత్తి నమస్కరిస్తున్నాం అన్నారు.. జగన్ సీఎంగా ఉన్నా టీడీపీ గెలిచిన మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ల పదవులు లాక్కోలేదన్నారు కురసాల కన్నబాబు..



## తిరుమల పవిత్రతను కాపాడండి

- చెత్తా చెదారంతో అపవిత్రం చేయవద్దు
- ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని పాటించాలి
- స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ తిరుమలలో అదనపు ఇవో



**తిరుమల, ఏప్రిల్19 (నినాదం న్యూస్):** పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్ లోని కుంకాల పాయింట్ వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు- పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు. చెత్తను శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డుపై చెత్త విసరకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ ఆ డస్ట్ బిన్ లలో చెత్త వేయాలి తప్పా వాహనంలో ప్రయాణిస్తూ రోడ్డుపై చెత్త విసరడం మంచి పద్ధతి కాదని అన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచేందుకు 6వేల మంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, వారి కృషిని, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల నుండి బయటకు చెత్త విసరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని, స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా దిగువ ఘాట్ మార్గంలో ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ- డైరెక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీవోలు సురేంద్ర, సదాలక్ష్మీ, ఇతర పోలీసు అధికారులు, పలు శ్రీవారి సేవకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## పార్టీలో కోటరీ అన్నది లేనేలేదు

- విజయసాయి వ్యాఖ్యలపై మండిపడ్డ వైవి



**విజయవాడ, ఏప్రిల్19(నినాదం న్యూస్):** సిట్ విచారణ తర్వాత మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, వైఎస్ జగన్‌పై సంచలన ఆరోపణలు చేయడం కలకలం రేపుతోంది. అయితే, సాయిరెడ్డి వ్యాఖ్యలకు వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి గట్టిగా కౌంటర్ ఇచ్చారు.. పార్టీ నుంచి వెళ్లిపోయాక ఏదో రకంగా అభియోగాలు మోపాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో కోటరీ ఉందా.. లేదా..? అసలు కోటరీ నడిపిందెవరో ఆయనకు తెలియదా..? అని నిలదీశారు.. మేం అధికారంలో ఉన్నప్పుడు మా అధ్యక్షుడు నాయకులతో, అధికారులతో చర్చించాకే నిర్ణయాలు తీసుకునేవారు అని స్పష్టం చేశారు.. కోటరీ ఉందో లేదో ఆయనకే తెలియాలన్నారు. ఇక, పార్టీ ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆయనే కదా ప్రధానంగా చక్రం తిప్పిందని ప్రశ్నించారు. నంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పోయానని ఆయనే చెబుతున్నాడు.. అసలు మా పార్టీలో నంబర్ 2 స్థానం అనేది ఎప్పుడూ లేదు.. రాబోయే రోజుల్లో కూడా ఉండదని.. మా పార్టీలో 1 నుంచి 100 వరకూ అన్నీ జగన్ మోహన్ రెడ్డే అని స్పష్టం చేశారు.. కూటమి అధికారంలోకి వచ్చాక మా నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు.. లిక్కర్ స్కామ్ అని భూతద్దంలో పెట్టి చూస్తున్నారు.. భయపెట్టి కొంతమందిని లొంగదీసుకునే కార్యక్రమం చేస్తున్నారని ఆరోపించారు.. అయితే, అన్నింటి పైనా న్యాయపోరాటం చేస్తామని వైవి స్పష్టం చేశారు.. మా హయాంలో ఎలాంటి స్కామ్‌లు జరగలేదన్నారు.

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు



**తిరుపతి, ఏప్రిల్19 (నినాదం న్యూస్):** తిరుపతి జిల్లాలోని బాలాయపల్లి మండలం జయంపు సమీపంలో శనివారం తెల్లవారుజామున గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. గూడూరు వైపు వెళ్లే రైలుకు గేదెలు అడ్డురావడంతో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో కొన్ని గేదెలు మృతి చెందాయి. దీంతో గంటన్నరపాటు గూడ్స్ రైలు అక్కడే నిలిచిపోయింది. రైల్వే సిబ్బంది సహాయక చర్యలు చేపట్టడంతో తిరిగి రైలు బయలుదేరింది.

# 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు సదుపాయ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, ఏప్రిల్ 19( నినాదం న్యూస్):** రఘునాథ పాలెం మండలంలో కూరగాయలు పండించుకునే రైతులకు లాభం చేకూర్చేలా మూడు నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సింజెంటా కంపెనీ కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) క్రింద నిర్మిస్తున్న రైతు బజార్ పనులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు సదుపాయాల కల్పన పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతుల ప్రోత్సాహంతో సింజెంటా కంపెనీ అంతర్జాతీయ కంపెనీగా ఎదిగిందని, కార్పోరేట్ సామాజిక బాధ్యత క్రింద రైతులకు అవసరమైన పనులు చేసేందుకు ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలో పేద, గిరిజన రైతులు కూరగాయలు పండించుకుని అమ్ముకుంటున్నారని, వారికోసం చిన్న రైతు బజార్ ఏర్పాటు చేస్తే రైతులకు, వినియోగదారులకు లాభం జరుగుతుందని అన్నారు. 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణ పనులు పూర్తి చేస్తారని వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు.

మండలంలో వేరే ప్రాంతాలలో పండించే రైతులు కూడా అవసరమైతే కూరగాయలు చెడిపోకుండా, ఖమ్మంకు తరలించేలా అదనపు వసతులు కల్పిస్తామని అన్నారు. ఖమ్మం నుండి తాజా కూరగాయలు మంచుకొండ రైతుబజార్ కు వచ్చి కొనుక్కునేలా పేరు తెచ్చుకోవాలని తెలిపారు. మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు మంచుకొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన అదనపు సదుపాయ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, నాయకులు మానుకొండ రాధాకిషోర్, సాదు రమేష్ రెడ్డి, దీప్లా నాయక్, అధికారులు,ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం

### - సన్నబియ్యం లబ్ధిదారిని ఇంట్లో భోజనం చేసిన తుమ్మల యుగంధర్




**ఖమ్మం, ఏప్రిల్ 19( నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి తోలి కలసి సన్నబియ్యం సంబరాల్లో భాగంగా ఖమ్మం నగరంలో 42వ డివిజన్లో సన్నబియ్యం లబ్ధిదారు కొప్పుల విజయలక్ష్మి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా పెద్దలందరూ కడుపు నిండా తినాలనే ఒక మంచి నిర్ణయంతో సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం చరిత్రలో నిలు స్తుంది అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఖాదర్ బాబా, ఆశ్రిఫ్, డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా, సామద్, కుమ్మరి నరేష్ ,మహబూబ్, గౌస్, షోకత్, మైబు, ముజైద్, అశోక్, నాగేంద్ర కుమార్, చక్రి, రషీద్, రమేష్, రాంబాబు, రాజీ, సురేష్, నిర్మల, పర్వీన్, నసీమ,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**ఖమ్మం, ఏప్రిల్19( నినాదం న్యూస్ ):** ఖమ్మం నియోజకవర్గ ప్రజల్లోని రఘునాథపాలెం మండల పరిధిలోని పుటాని తండ గ్రామపంచాయతీలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ నాయకులు నిర్వహించారు.ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన గుగులోతు బుజ్జి 14 వేల చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు, భానోతు నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి, గుగులోతు హరి, గ్రామ నాయకులు, గుగులోతు చిన్న, భూక్య కాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఉంటూ సమస్యలపై పోరాడండి : ఎర్రబెల్లి సంపత్ రావు



**కరీంనగర్, ఏప్రిల్ 19(నినాదం న్యూస్):** ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లోని బూత్ కమిటీలను పరిశీలన జరిపి కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనాడు అధికారంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు.ఏడాదిక్రితం అధికారలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతులకు, యువకులకు, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హా మీలను మర్చిపోవడం ప్రభుత్వానికి తగదని అన్నారు. వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి బిజెపి కార్యకర్త ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూనే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలవడం కోసం ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత బిజెపి కార్యకర్తల పైన వున్నదని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగదీశ్వరాచారి, మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,రామిడి మహేందర్ రెడ్డి, దుంద్ర మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబాలను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్



**ఖమ్మం, ఏప్రిల్19( నినాదం న్యూస్ ):** అనారోగ్యంతో మరణించిన కామేపల్లి మండలం, పండితాపురం గ్రామానికి చెందిన బానోత్ రాములు మరియు రుక్కి తండ గ్రామ పంచాయతీ బండిపాడు గ్రామానికి చెందిన కుర్సం బిక్షంగారి దశదినకర్మ కార్యక్రమాలలో డిసిసిబి డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ యజమానిలేని లోటు ఆ కుటుంబానికి ఎంతో నష్టమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, నేనున్నాను అంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, బానోతు భీముడు, బానోత్ వీరన్న, బాసు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, మేకల మల్లికార్జునరావు, కుర్సం రవి కుర్సం నాగేశ్వరరావు, కుర్సం శ్రీనివాస్, గుగులోత్ రవి జాటోత్ మంగుతు,, ముత్తెబోయిన సత్యనారాయణ, జాటోత్ సుక్కో, నాగరాజు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవి కుమార్ జన్మదిన వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్) :** బిసి ఉపాధ్యాయ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవి కుమార్ జన్మ దిన వేడుకలను ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య , గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ అం జిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్సీలు మాట్లాడుతూ బిసి టియు చేపడుతున్న కార్యక్రమాలను అభినందిం చారు. కార్యక్రమంలో బిసిటియు జిల్లా అధ్య క్షులు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవా పురం గోపాలకృష్ణ, మోహన్, బాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు తొలగించేందుకు కేంద్రం కుట్ర చేస్తుంది

### అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్



**కరీంనగర్, ఏప్రిల్ 19(నినాదం న్యూస్):** మండలంలోని ఖాజీపూర్, ఐలోనిపల్లి గ్రామాలలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యంగ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసకు వచ్చిందని, పార్టీ ఆదేశాల ప్రకారం మండల కేంద్రాలలో గల ప్రతీ గ్రామంలో భా రత రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు. పేదలు బడుగు బలహీన వర్గాలు అనుభవించే రిజర్వేషన్లు తొలగించేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ గొప్పతనం తెలిపేందుకు జై బాపు, కేంద్ర హోం మంత్రి నిండు లోక్ సభలో రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ని అవమానించేలా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై భీం ,రాజ్యంగ పరిరక్షణకు జై సంవిధాన్ నినాదాలు ఎత్తుకున్నట్టు తెలిపారు. ఓవైపు కేంద్రంలోని బీజేపీ కుట్రలను ఎండగడుతూనే మరోవైపు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.అలాగే ఈ సం దర్భంగా ఖాజీపూర్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిధారులకు, చెక్కులు అందించి అనంతరం, ఐలోలిపల్లి గ్రామంలో.. సిసి రోడ్డును ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో ఆసంపల్లి శ్రీనివాస్ వాసు, కొత్త పల్లి మండల కోఆర్డినేటర్ కర్ర సత్యప్రసన్న రెడ్డి, కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, ఖాజీపూర్ గ్రామశాఖ అధ్యక్షులు అవడగోని శ్రీనివాస్, మడుపు మోహనా చారి, సుంకె రాజు, పట్టెం లక్ష్మీ నారాయణ, దుర్గం అంజయ్య, పెంట శేఖర్, పర్వతం మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారం అక్షరాస్యత సంబురాలు



**ఆళ్లపల్లి ఏప్రిల్ 19 నినాదం న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం, మర్కోడు అంగన్వాడి సెంటర్లో పోషకాహారం అక్షరాస్యత సంబరాలను సూపర్వైజర్ విజయ, సౌభాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణి, బాలింతలు, చిన్నారులకు క్రమం తప్పకుండా పోషకాహారాన్ని అందించాలని తెలిపారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు పెట్టవలసిన ఆహారం గురించి తెలియజేశారు. పిల్లల్లో పోషకాహార లోపంపై టీచర్లకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఏ ఒక్కరిలోనూ పోషకాహారం లోపం ఉండకూడదని తెలిపారు. తదనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు రేవంత్ పిల్లలకు హెల్త్ చెకప్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుగుణ, రత్తమ్మ, కృష్ణకుమారి, దేవ కుమారి, అంగన్వాడి టీచర్లు జయశ్రీ, విజయ, సుభద్ర, జయచిత్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబూలాల్, ఉపాధ్యాయులు చందరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అవగాహన



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నగరంలోని చంద్రశేఖర్ కాలనీలోని పిహెచ్ సీ కేంద్రంలో మహిళ ఉద్యోగులకు, సిబ్బందికి అగ్నిమాపక శాఖాధికారి నర్సింగ్ రావు అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా శనివారం పీహెచ్ సీలోని మహిళ ఉద్యోగులకు సిలెండర్ కు మంటలు వ్యాపించినప్పుడు మంటలను ఎలా అదపు చేయాలో వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది సుమన్, కిరణ్ కుమార్, ప్రశాంత్ గౌడ్, సురేందర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకులకు తీవ్ర గాయాలు



**జమ్మికుంట, ఎప్రిల్ 19 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ మండలంలోని తోకలపల్లి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు యువకులు డివైడర్లు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు.హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడకు చెందిన హరి చరణ్, రాజశేఖర్ అనే ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై వస్తుండగా తోకలపల్లి గ్రామ సమీపంలో డివైడర్ను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ కు తరలించారు. కాగా గాయపడ్డ ఇద్దరు యువకులు కూడా మైనర్లు గా స్థానికులు తెలుపుతున్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని అధికారులు పదేపదే తల్లిదండ్రులకు చెప్పినప్పటికీ కొంతమంది పిల్లలకు వాహనాలను ఇచ్చే బయటకు పంపడంతో అనుభవం లేకుండా ద్విచక్ర వాహనాన్ని నడిపి ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు చెప్తున్నారు. ఇప్పటికైనా వేసవి సెలవులు ఉండడంతో పిల్లలు ఇంటి వద్ద ఉంటారని అలాంటి వారికి తల్లిదండ్రులు తమ ద్విచక్ర వాహనాలను ఇవ్వకుండా జాగ్రత్త పడాలని అధికారులు సూచిస్తున్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో నారాయణ ప్రభంజనం



**కరీంనగర్, ఏప్రిల్ 19(నినాదం న్యూస్):** శనివారం రోజున విడుదలైన, జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కరీంనగర్ విద్యార్థులు విజయ డంకా మోగించారు, 10వేల లోపు ముగ్గురు విద్యార్థులు, 20 వేల లోపు నలుగురు విద్యార్థులు ర్యాంకులు సాధించారని, కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలియజేశారు, సాధారణ విద్యార్థులతో, అసాధారణ ఫలితాలు సాధించామని, కళాశాల అసోసియేట్ డీన్ రమేష్ రెడ్డి, ఏజీఎం తిరుపతి సంతోషాన్ని వ్యక్తపరిచారు, అత్యుత్తమ ర్యాంకులు, సాధించడానికి సహకరించిన అధ్యాపకులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు, స్థాపించిన మొదటి సంవత్సరం ఉండే అత్యుత్తమ ఫలితాలతో నారాయణ తుఫాను సృష్టిస్తుంది అని డీన్ రమేష్ అన్నారు, పరిమిత సీట్లతో, నాణ్యమైన విద్యను, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో శిక్షణ ఇవ్వడం కారణంగానే ఈ ఫలితాలు వచ్చాయని ఏజీఎం తిరుపతి అన్నారు, కరీంనగర్లో కార్పొరేట్ పేరు చెప్పుకొని కొన్ని విద్యాసంస్థలు, తల్లిదండ్రులని మోసం చేస్తున్నారని, నారాయణ విద్యాసంస్థలు దేశవ్యాప్తంగా 700, తెలంగాణ రాష్ట్రంలో 150 కి పైగా విద్యాసంస్థలు ఉన్నాయని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవి అన్నారు.

## స్పీడ్ స్కేటింగ్లో మూడు పతకాలు సాధించిన ఆదివాసీ బిడ్డ తేజస్వినీ

### స్కేటింగ్ విభాగంలో నేషనల్ కాంపిటీషన్కు ఎంపిక



**దమ్మపేట, ఏప్రిల్ 19(నినాదం న్యూస్):** మండల పరిధిలోని అంకంపాలెం గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన బిడ్డ, కోండ్రు శ్రీరాములు ముని మనువరాలు బెజ్జర తేజస్వినీ ఇటీవల చెన్నైలో కేంద్రియ విద్యాలయంలో జరిగిన రీజినల్ స్పోర్ట్స్ మీట్ 2025 లో స్పీడ్ స్కేటింగ్ స్పోర్ట్స్ సబ్ జూనియర్ విభాగంలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి మూడు పతకాలు సాధించింది. అందులో భాగంగా మొదటగా వన్ ల్యాప్ రోడ్డులో స్వర్ణపథకం సాధించి, రెండవ భాగంలో రెండువేల మీటర్ల విభాగంలో రజతం సాధించింది. అలాగే మూడవది వెయ్యి మీటర్ల విభాగంలో రజత పతకాలను సాధించి నేషనల్ లెవెల్ కాంపిటీషన్ కు ఎంపికైంది. ఈ క్రమంలో మూడు పతకాలు సాధించిన తేజస్వినీకు తల్లిదండ్రులకు అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అభినందనలు తెలిపారు. భవిష్యత్ లో ఇటువంటి మరెన్నో పతకాలు సాధించి ఉన్నత శిఖరాలను అవరోదించాలని ఆశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా తమ ఊరి ఆదివాసీ గిరిజన బిడ్డ తేజస్విని మూడు పతకాలు సాధించడం పట్ల గ్రామంలో పలువురు నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# భూ భారతి చట్టంతో రెవెన్యూ వ్యవస్థకు కొత్త జీవం

- భూ భారతి చట్టం నిబంధనల మేరకు నడుచుకుంటాం
- వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు




**ఖమ్మం, ఏప్రిల్ 19( నినాదం న్యూస్ ):** రెవెన్యూ వ్యవస్థ చరిత్రలో భూ భారతి చట్టం ఒక నూతన అధ్యాయమని పలువురు ప్రముఖులు స్పష్టం చేశారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గరికే ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం నూతన ఆర్ఓఆర్ చట్టం, జీపీల విధులు, బాధ్యతలు, అవగాహన అనే అంశంపై గరికె ఉపేంద్ర రావు అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం, భద్రాది జిల్లాతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా... టి జి టి ఏ ఖమ్మం, భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవి కుమార్, రెవెన్యూ చట్టంపై అనుభవం ఉన్న ప్రముఖులు వెంకటేశ్వరరావు , ఆదిరాజు సీతారామ రాజు, సీనియర్ జర్నలిస్ట్ వనం నాగయ్య, గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి మనందరం కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, వారి రాష్ట్ర బృందం, గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు సారధ్యంలో ప్రభుత్వ సూచనల మేరకు, ప్రభుత్వం అండతో భూ భారతి చట్టం విజయవంతం చేద్దామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అండతో, రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చన్న సారధ్యంలో మందడుగేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం నిబంధనల మేరకు నడుచుకుంటామని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు స్పష్టం చేశారు. గత పాలనలో ఆత్మ గౌరవాన్ని చంపుకుని ప్రజా ప్రభుత్వం పాలనలో రెట్టించిన ఆత్మగౌరవంతో రెవెన్యూ శాఖలోకి వచ్చేందుకు పూర్వ విఆర్వోలు అంతా ఆనందంగా ఉన్నారని గరికె ఉపేంద్ర రావు తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం నిబంధనల మేరకు పని చేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల చైర్మన్ లచ్చి రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉద్యోగులు అంతా ఐక్యంగా కలిసి ప్రభుత్వ లక్ష్యం కోసం పనిచేస్తామని గరికె ఉపేంద్ర రావు తెలిపారు. జీపీఓలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని రెవెన్యూ ఎక్స్ పర్ట్ కే. వెంకటేశ్వరరావు అన్నారు. 1954, 55 కాస్రా పహణీలు 1981లో మార్పులు చేశారని వెంకటేశ్వరరావు తెలియజేశారు.

విధులను, వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవాలిని వ్యక్తిత్వ వికాస నిపుణులు, మాజీ విశ్రాంత ఎంపీడీఓ ఎండి నవాబ్ పాషా అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని విధులతో పాటు వ్యక్తిగత ఆరోగ్యాన్ని కుటుంబాన్ని కాపాడుకోవడంలో పూర్వ విఆర్వోలు బాధ్యతగా పనిచేయాలని నవాబ్ పాషా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పూర్వ వీఆర్వోలు ఆత్మగౌరవంతో ముందడుగు వేయాలని ప్రిలాన్స్ జర్నలిస్ట్ వనం నగయ్య సూచించారు. అవినీతి మరకలు అంటకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గం నిర్దేశాలను పాటించి ఉత్తమ అధికారులుగా గుర్తింపు పొందాలని వనం నాగయ్య సూచించారు. చట్టాలను పూర్తిగా అవపోసన పట్టాలని మాజీ తహసీల్దార్ అదిరాజు సీతారామ రాజు సెమినార్లో తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన పూర్వ వీఆర్వోలు ఏ మాత్రం అనుమానాలకు తావు లేకుండా వ్యవస్థలోకి వచ్చేందుకు ఆప్షన్లు ఇవ్వాలని కోరారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించి చట్టం విజయవంతంగా ముందుకెళ్లేలా ప్రతి ఒక్కరు క్రమశిక్షణగా పని చేయాలని వారు సూచించారు. జిపిఓలుగా గ్రామస్థాయిలో భూ భారతి చట్టంలో ప్రాథమిక క్రియాశీలక అధికారులుగా జిపిఓలు ప్రత్యేకంగా కార్యాచరణతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడంతో జిపిఓలుగా గ్రామస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం అసోసియేట్ అధ్యక్షులు బోళ్ల శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాఘవేందర్, మహిళా అధ్యక్షురాలు తాటి ఇందిరమ్మ, కొమరం కృష్ణవేణి, వసంత భాయి, శ్రీవాణి, పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కాక శ్రీను, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కె జానిమియా, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ధరావత్ భాస్కర్, రాష్ట్ర నాయకులు వజ్జా రామారావు, కిషోర్, బంక కృష్ణయ్య, వాంకుడోత్ వెంకన్న, మక్కాల శ్రీనివాస్, వివిధ ప్రాంతాలకు చెందిన వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



**దమ్మపేట, ఏప్రిల్ 19(నినాదం న్యూస్):** మండలంలో గండగులపల్లి గ్రామంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల ఎంపిడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు, గ్రామపంచాయతి సెక్రటరీలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ త్వరలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు అందించే ప్రక్రియలో భాగంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలనీ సూచించారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**నర్సంపేట, ఏప్రిల్ 19(నినాదం):** ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయుటకై నర్సంపేట మున్సిపాలిటీ 13 మరియు 14 వ వార్డు ల సన్నాహక సమావేశం శనివారం పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగింది.సమావేశంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు నేతృత్వంలో250 పడకల దవాఖానాగా అప్ గ్రేడ్ చేయటం జరిగిందన్నారు.డయాలసిస్ సెంటర్,రక్తనిల్వల కోసం బ్లడ్ బ్యాంక్ కరోనా కష్ట కాలంలో పెద్ది పిలుపుతో రాష్ట్రానికే నర్సంపేట రక్తదాతగా నిలిచిందన్నారు.పెద్ది చొరవతో నర్సంపేటలో అంతర్గత బీటీ రోడ్లు, సిసి రోడ్లు, మిషన్ భగీరథ పథకం, ద్వారా ఇంటింటికి తాగునీరు సౌకర్యం కల్పించిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డికి దక్కుతుందన్నారు.6 గ్యారంటీలు,420 హామీలు, ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా ప్రజలు,బీఆర్ఎస్ మీ వెంట పడుతూనే ఉంతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాబీ సైనికులుగా మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గులాబీ జెండా ఎగరవేయాలన్నారు.బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. ఈ నెల 27 న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు 13, 14 వార్డులలో నుండి అధిక సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలి వచ్చి సభను విజయ వంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. 13 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మండల వినోద్ తల్లి మండల కమల హార్ట్ సర్జరీ కాగా వారి ఇంటికి వెళ్ళి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, సీనియర్ నాయకులు వాసం సాంబయ్య, 13 మరియు 14 వ వార్డు అద్యక్షులు ఆబోతు రాజు, నాయిని వేణు చాంద్, మున్సిపల్ మాజీ కోప్షన్ మెంబర్ నాయిని సునీత, పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, పట్టణ ప్రచార కార్యదర్శి మెడిద శ్రీనివాస్, 1 వ వార్డు అధ్యక్షులు కొల్లాపురం రాజేష్, 13 మరియు 14 వ వార్డు పార్టీ నాయకులు బాల్నె సుభాష్, దండు రాజేష్ మండల వినోద్, మంద అశోక్, దామెర రాజు, గొల్లపెల్లి లింగయ్య, రమేష్, కళాధర్,గాలి శ్రీనివాస్, మడ్లపెల్లి శ్రీనివాస్, కిష్టం వీరప్రతాప్, ఎండి.నిజాం, కొండబాతుల సారంగం, గన్నారపు శ్రీనివాస్, జానీ హుస్సేన్, కొందూరి సత్యనారాయణ. వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్




**నూతనకల్ ఏప్రిల్ 19 నినాదం న్యూస్:** మండల కేంద్రంలోని నాగార్జున పాఠశాలలో శనివారం ఫ్రీ ప్రైమరీ విద్యార్థులల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ గోల్డ్ మెడల్స్ ను పాఠశాల చైర్మన్ మారగాని వెంకట్ గౌడ్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఫ్రీ ప్రైమరీ పిల్లల్ని సైతం ఆట,పాట, మాటల్లో తర్ఫీదు ఇవ్వాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లుగా తెలిపారు.

## మద్యం అమ్మితే రూ.2 లక్షల జరిమానా..



**నూతనకల్ ఏప్రిల్ 19 నినాదం న్యూస్:** మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో గత కాలం జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని శనివారం తాసిల్దార్ శ్రీనివాసరావు ఎదుట బెల్ట్ షాప్ నిర్వాహకులను సంతోష్ , ప్రవీణ్, వెంకటేష్ లను సత్ప్రవర్తన కొరకు బైండోవర్ చేయడం జరిగింది.ఆ ఊళ్ళో బెల్ట్ షాప్ నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా మద్యం అమ్మిన రూ.2 లక్షల జిరిమానా విధిస్తామని మద్యం మత్తులో విచక్షణ తీరుతో వ్యక్తుల మధ్య గొడవలు జరుగుతాయని తాసిల్దార్ విక్రయదారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందులు ఉన్నారు.

## వ్యక్తిత్వ వికాసంతోనే..
## విద్యార్థుల్లో సంపూర్ణ అభివృద్ధి



**నేరేడుచర్ల, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** స్థానిక నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో శనివారం రోజు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం అనే అంశం కార్యక్రమం లో భాగంగా ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ వీరవెల్లి శ్రీలత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రతి విద్యాలయాల్లో కూడా పిల్లల మార్పు కోసం డిజిటల్ క్లాసెస్ ని కండక్ట్ చేస్తున్నాం అని,టెక్నాలజీని ఎంతగానో పిల్లల ముందుకు తీసుకువస్తున్నారు,చదువుకునే విద్యను కష్టంతో కాదు ఇష్టంతో నేర్చుకోవాలని చెప్పారు.విద్య యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.తల్లిదండ్రుల్ని గురువుల్ని ఎల్లవేళలా గౌరవించాలని, మోరల్ ఎథిక్స్,మెమొరీ టెక్నిక్స్,వేసవి సెలవులు సమయాన్ని వృధా చేసుకోకుండా స్టడీ స్కిల్స్ ని పెంపొందించుకోవాలని,సమయాన్ని ఎప్పుడు వృధా చేయవద్దని,విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలు సాధించాలి అంటే ప్రణాళిక బద్ధంగా చదువుకున్నప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు. ఇంపాక్ట్ కోట్రైనర్ మాసెట్టి విశాల విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు,పాటలు, ఆరోగ్యము,తినే ఆహారము ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పిల్లలకు వివరించారు.శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంపాక్ట్ లో ట్రైనర్స్ వ్యక్తిత్వ వికాసం గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం ఎంతో బాగుందని కొనియాడారు.కార్యక్రమం లో ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ డీన్ విజయ్ కృష్ణ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన



**చింతపల్లి, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ శాఖ వారు పోలేపల్లి రాంనగర్ గ్రామంలో మిషన్ త్రిబుల్ ఆర్. లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ, జాగ్రత్తలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని, మోటార్ వాహనాల డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలని సూచించారు. సైబర్ క్రైమ్ మోసాలు, మిషన్ పరివర్తన్, 108 సిబ్బంది సహకారంతో సిపిఆర్ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై భీమనమోని యాదయ్య మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్, సీటు బెల్ట్ అవసరాల గురించి, డ్రగ్స్ వినియోగం, సిపిఆర్.లపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో డి టి ఆర్ బి, హెడ్ కానిస్టేబుల్ రాజు, విపిఓ ఆర్. సైదయ్య, పోలేపల్లి రాంనగర్ విపిఓ, చిరంజీవి పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, గోడుకొండ్ల గ్రామ క్రూజర్, ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం పంపిణీ

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, ఏప్రిల్ 19(నినాదం):** పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం సన్న బియ్యం ప్రవేశ పెట్టిందని ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి అన్నారు.నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల ముద్దునూరు గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో ముద్దునూరు గ్రామానికి చెందిన చింత సురేష్-ఇంద్ర ఇంట్లో ఏర్పాటు చేసిన భోజనం తిన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ,ఆర్డిఓ కృష్ణ వేణి, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తోపాటు గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం... తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందన్నారు.ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని పేర్కొన్నారు.పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే మాధవరెడ్డి వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయడం,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని,ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గడువులోగా పుష్కరపనులు పూర్తి చేయాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాహుల్‌శర్మ



**మహాదేవపూర్ ఏప్రిల్ 19, (నినాదం న్యూస్):** మే 15 నుండి కాళేశ్వర క్షేత్రంలో జరిగే సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశించారు. శనివారం కాలేశ్వరం క్షేత్రంలో జరుగుతున్న సరస్వతి నది పుష్కరాల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. విఐపి గాట్ వద్ద నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలని వాటర్ ప్యూరింగ్ చేయాలని అధికారులకు సూచించారు. విఐపి గాట్ వద్ద జరుగుతున్న ర్యాంపు మరుగుదొడ్ల నిర్మాణం సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న పనులను, అక్కడినుండి ప్రధాన ఘాట్ వద్దకు చేరుకొని ప్రధాన గాటు వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ చేపట్టిన పనులను పరిశీలించి విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు పనుల్లో వేగం పెంచాలని మే 15 నుండి 25 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున తాత్కాలిక,శాశ్వత ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు నిర్వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు ఇరిగేషన్,విద్యుత్, పంచాయతీరాజ్,ఆర్ డబ్ల్యుఎస్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** నూతన భూ చట్టం భూభారతితో భూసమస్యలు పరిష్కారమవుతాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ వడ్డేపల్లి సమీపంలోని వీ ఆర్ బాంక్వెట్ హాల్ లో హనుమకొండ మండల స్థాయి భూభారతి చట్టం, రైతుల చుట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సమస్యలను తెలుసుకునేందుకు, భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం గురించి తెలియజేసేందుకే భూ భారతి చట్టం అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వడ్డేపల్లికి చెందిన రైతుల సమస్యలను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా భూభారతి చట్టంలోని అంశాలను ముద్రించిన గోడప్రతులను ఆవిష్కరించారు. రైతులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శాలువాతో సత్కరించారు. రైతులు, భూయజమానులు అడిగిన ప్రశ్నలకు భూభారతి చట్టం ద్వారా వాటికి ఉన్న పరిష్కారాలను తెలియజేస్తూ హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ సమాధానాలిచ్చారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో చదివి వినిపించారు. చట్టంలోని వివరాలను తెలియజేసే కరపత్రాలను రైతులు, భూ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, ఇతర అధికారులతో పాటు హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాల రైతులు, భూయజమానులు పాల్గొన్నారు.

## పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ నంబర్ వన్

- తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ ఏర్పాటు
- బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** పదేండ్ల కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం కేటి దొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జోగులాంబ గద్వాల బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ లో ఈ నెల 27న జరిగే గులాబీ జాతరకు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు తరలివచ్చి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, ప్రతి పల్లెలో పార్టీ జెండాలను ఎగరవేయాలని కోరారు. ప్రజలకు గులాబీ జెండా ఎల్లప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజల ప్రయోజనాల కోసమే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, ప్రజల సంక్షేమ కోసం కేసీఆర్ అహర్నిశలు పాటుపడుతున్నారని చెప్పారు. రాష్ట్ర సాధన కోసం పదవులను లెక్క చేయలేదని, చావు దాకా వెళ్లి తెలంగాణను సాధించుకున్నట్లు గుర్తు చేశారు. ముందుగా పాగుంట శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీల నుండి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో మాజీ మంత్రి సమావేశంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, చక్రధర్ రావు, మోనేష్, శేఖర్ నాయుడు, వెంకటేష్ నాయుడు, శ్రీరాములు, రాము నాయుడు, రాయపురం వీరేష్, రాజు నాయుడు, కృష్ణారెడ్డి, బాసు బొజ్జయ్య, టవర్ ముక్బాల్, ముని మౌర్య, మల్లాపురం రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి..
# ప్రభుత్వ పాఠశాలలే మేలు



- ఎంఈఓ నీరుడు అంజయ్య

**చింతపల్లి, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో మాత్రమే చేర్పించాలని మండల విద్యాధికారి నీరుడు అంజయ్య అన్నారు. మండలంలోని హొమంతాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు జరుగుతున్న సమయంలో ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి తో కలిసి ఉపాధి హామీ కూలీలతో కలిసి బడిబాట ప్రాధాన్యతను సమగ్రంగా వివరించారు. అనంతరం మండల విద్యాధికారి నీరుడు అంజయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రమావత్ లక్ష్మి, యుపిఎస్ ప్రధానోపాధ్యాయుడు ధూపాటి రమేష్ లు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో చదివించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో మాత్రమే అత్యున్నత చదువులు చదివిన ఉపాధ్యాయులతో బోధనతో పాటు రెండు జతల స్కూల్ డ్రెస్సులు, పుస్తకాలు వారానికి మూడు గుడ్లతో భోజనం, రాగి జావ, తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలలో తరగతి గదులు ఇరుకుగా ఉంటాయని తెలిపారు.అదే ప్రభుత్వ పాఠశాలలలో విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం,గ్రంథాలయం, తదితర సౌకర్యాలతో పాటు మంచి క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అందిస్తారని వారు తెలిపారు. 8, 9, 10, తరగతుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేరిపించినట్లయితే హాస్టల్ వసతి కూడా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగ్రామ్, మల్లేశం, వెంకటయ్య, ఉషారాణి, నాగరాజు, జయశ్రీ, సంధ్య, వరలక్ష్మి, గ్రామస్తులు చంటి,మల్లేష్, సైదులు,లాలు, జంగయ్య పాల్గొన్నారు.

## నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక





**నేరేడుచర్ల, ఏప్రిల్ 19(నినాదం న్యూస్):** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారులుగా పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి,చల్లా ప్రభాకర్ రెడ్డి,బట్టు మధు నేతృత్వంలో ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా గుండ్రెడ్డి సైదిరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా షేక్ యూసుఫ్,కోశాధికారిగా సరికొప్పుల నాగేశ్వర రావు ఎంపికయ్యారు.ఉపాధ్యక్షులుగా గుండా సత్యనారాయణ, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి,కీత కనకయ్య,యారవ సురేష్ ఎన్నికయ్యారు.జీఎటి కన్వీనర్లుగా రాచకొండ శ్రీనివాసరావు, చిలకరాజు శ్రీను,చిత్రం విశ్వనాథ్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కొణతం కృష్ణారెడ్డి,క్రాంతి కుమార్,ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి,ములగుండ్ల వెంకటరెడ్డి,ఉప్పల లక్ష్మారెడ్డి, రాచకొండ విజయలక్ష్మి, కోటేశ్వరరావు, శంకరాచారి,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్స్ ఫలితాలలో రేస్ ప్రభంజనం

- ఉమ్మడి జిల్లాలోనే అత్యుత్తమ ర్యాంకులు సాధించిన రేస్ ఐఐటి అకాడమీ
- రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంతా రెడ్డి



**కోదాడ,ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 2025 సెషన్2 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం విడుదల చేసింది. పర్సంటైలతోపాటు ర్యాంకులను ప్రకటించారు. ఈ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన ఎస్.డి హుజైఫా ఆల్ ఇండియా స్థాయిలో 3,469 వ ర్యాంకు, టి రోహిత్ రెడ్డి 4,160, ఎస్ దీక్షిత 4,635వ ర్యాంకు, పి సూర్యప్రకాష్ 6,253వ ర్యాంకు, సిహెచ్ కుషాల్ సాయి స్వరూప్ రెడ్డి 8,241 ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను మెరుగుపరిచి వారి నుండి ఉన్నతమైన ర్యాంకులను సాధించడమే రేస్ కళాశాల లక్ష్యం అని పేర్కొన్నారు. విద్యా ప్రమాణలలో ఎక్కడ రాజీపడకుండా విద్యార్థులకు మంచి బోధనను అందించే ఉపాధ్యాయుల చేత విద్యను అందిస్తున్నామన్నారు. ఇదే లక్ష్యంతో భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నతమైన ర్యాంకులు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో పోలీస్ శాఖ పాత్ర అభినందనీయం

- ఎమ్మెల్యే, నేనావత్ బాలు నాయక్



**చింతపల్లి, ఏప్రిల్ 19( నినాదం న్యూస్):** నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజాసేవలు అందిస్తున్న పోలీస్ శాఖను స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అభినందించారు. దేవరకొండ నియోజకవర్గంలో చందంపేట మండలంలోని పోలేపల్లిలో నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సమాజ సేవలో పోలీసులు ముందుంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యం రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మారుమూల గ్రామాల్లోని గిరిజనులు అనారోగ్యం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారని గుర్తించి పోలీసు శాఖ తరుపున వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గిరిజనులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా అందించే వైద్య సేవల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు ప్రభుత్వం పెంచడంతో పాటు, ఈ పథకం కింద అందించే చికిత్సల సంఖ్యను పెంచిందని అన్నారు.త్వరలో దేవరకొండలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి 100పడకల నుంచి 200 పడకల ఆసుపత్రిగా మార్చబోతున్నామని అన్నారు. అనంతరం వైద్య శిబిరంలో వైద్యులు చేస్తున్న పరీక్షలను ఆయన పరిశీలించారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించి మెమంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక, ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

## ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపాం

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్) :** గత పదేళ్ళుగా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపామని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టంతో రైతులకు ఉన్న భూ సమస్యలను గ్రామీణ స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డా.మల్లురవి ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారు. భూ భారతి చట్టంతో గ్రామాల్లో నెలకొన్న ప్రతి భూ సమస్యను పరిష్కరించుకోవచ్చని, సమస్యలున్న ప్రతి రైతు స్థానికంగా ఉండే తాహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూముల సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి

- ధరణితో నష్టపోయిన వారికి మేలు జరుగుతుంది
- మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్





**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్19(నినాదం న్యూస్):** ప్రభుత్వం ఎవరి లాభం కోసం అయితే ఆలోచించి భూ భారతి చట్టం రూపొందించిందో వారినే అతిథులుగా పిలవడం, వారికిఈ చట్టం పై అవగాహన కల్పించడమన్నది ఒక మంచి మార్పుకు శ్రీకారమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలో గల సూపర్ సంగీత్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సుకు కలెక్టరు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచించి ధరణిలోని సమస్యలను తొలగించి భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, దీని వలన ప్రతి ఒక్కరి భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుందని అన్నారు. ధరణిలో సమస్యలను, దాని వల్ల నష్టపోయిన వారికి మేలు చేయాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతో కృషి చేసిఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. అనుభవం కలిగిన రిటైర్ ఉద్యోగులు, నిపుణులు ఎంతో మందితో చర్చించి ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందిందన్నారు. ధరణిలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారలు, హక్కులు లేకుండా, ప్రతి సమస్యకు కోర్టుకు వెళ్లవలసి ఉండేదని, ప్రతి ఒక్కరు కోర్టుకు వెళ్లలేనందున అధిక సంఖ్యలో సమస్యలు మిగిలిపోయాయని కలెక్టరు తెలిపారు. కోర్టులకు వెళ్లకుండా రెవెన్యూ అధికారులు సమస్యలను పరిష్కరించే విధంగా భూభారతి చట్టంలో తహాసీల్దారు స్థాయి నుండి సిసిఎల్ఎ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే వెసలుబాటు కల్పించడం జరిగిందన్నారు. ధరణిలో భూ కొనుగోలు, అమ్మకాలే కాకుండా భూరికార్డులలో పేర్ల మార్పులకు కూడా చాలా ఇబ్బంది కలిగిందని అన్నారు . ధరణిలో నష్టపోయినవారు ఇప్పటికి కొత మంది కి న్యాయం జరగలేదని, భూ భారతి చట్టం ద్వారా భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ధరణిలో విఆర్ఓ వ్యవస్థను తీసివేయడం ద్వారా గ్రామాలలో రైతుల చిన్న చిన్న భూసమస్యలు పెరిగిపోయాయన్నారు. ఇప్పుడు గ్రామ పరిపాలనాధికారి నియామకాలతో గ్రామ సమస్యలను తహాసీల్దారు దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా భూభారతిలో ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యతులో శాటిలైట్ ఆధారంగా భూమికి సంబంధించి సర్వే చేసిన కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని, తద్వారా చాలా పకడ్బందీగా మ్యాపింగ్ ఉంటుందని కలెక్టరు తెలిపారు. ఈ భూధార్ విజయవంతమైతే భవిష్యత్తు తరాలకు ఏలాంటి భూ ఆక్రమణ సమస్యలు ఉండబోవన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇందుకుగాను అధిక సంఖ్యలో సర్వేయర్లు అవసరమని, త్వరలోనే వేల సంఖ్యలలో సర్వేయర్లను నియమించేందు ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. ఉదాహరణకు ధరణి వల్ల లక్ష్మాపూర్ లోనే చాలా భూసమస్యలు ఉన్నాయని, భూ భారతి ద్వారా ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తామని కలెక్టరు అన్నారు. ఈ అవగాహన సదస్సులో నిపుణులు భూభారతి చట్టం పై మీకందరికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని, తర్వాత చట్టంలో ఏమి ఉన్నది అనే విషయాన్ని మీ ఊర్లో ప్రతి క్కరికి అర్థమయ్యేలా మీరు మిగిలిన వారికి చెప్పాలన్నారు. అంతే కాకుండా జన సమూహాలుగా ఉండే కార్యక్రమాలలోఈ చట్టం గురించి మీరు మాట్లాడుకోవాలని కలెక్టరు కోరారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు 18 నిబంధనలున్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు. కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ చిక్కులు లేని హక్కుల భూరికార్డులు ఉన్నరాష్ట్రాలలోనే వాణిజ్య, వ్యాపార రంగాలలో పెట్టుబడులు ఎక్కువగా వస్తాయని, తద్వారా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. 1989 ఆర్ఓ ఆర్ చట్టం లోని అంశాలు భూభారతి లోని అంశాలు కొంత వరకు సిమిలర్ గా ఉన్నాయని, అంతే కాకుండా రెవెన్యూ అధికారులకు ధరణీలో లేని అధికారాలు భూభారతిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు, మూడుచింతలపల్లి తహాసీల్దారు నర్సింహారెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది,రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక మహిళలను గుడి నుండి బహిష్కరించారు

- కల్లుగీత కార్మిక సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వెంకటనర్సయ్య



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్19(నినాదం న్యూస్):** నిజామాబాద్ జిల్లా తాళ్లరాంపురం గ్రామంలో శ్రీరామనవమి రోజున గౌడ కల్లుగీత కార్మిక మహిళలను బహిష్కరించి గెంటివేసిన విలేజ్ డెవలప్మెంట్ కఠినంగా శిక్షించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వృత్తి సంఘాల కమిటీ డిమాండ్ చేయుచున్నది. శ్రీరామనవమి రోజున గౌడ మహిళలను బహిష్కరించి గుడిలో నుంచి గెంటివేసిన వారిని చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా పది ఎకరాలలో ఉన్న ఈత వనాన్ని తగులు పెట్టి గీతా కార్మికుల జీవనోపాధి ని లేకుండా చేయటం జరిగింది. ఈ వీడీసీ వాళ్ళ అరాచకాలు మితిమీరి రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కి సమాంతర ప్రభుత్వాన్ని నడిపిస్తున్నట్టుగా ఉంది. ఈ కమిటీ వారికి నచ్చని వారిని బహిష్కరించటం జరిమానాలు వేయటం డబ్బులు వసూలు చేయడం జరుగుతున్నది. దాన్ని వ్యతిరేకించినందుకు గీతా కార్మిక కుటుంబాలను వృత్తిని నష్టపరుస్తూ ఆర్థికంగా కృంగదీస్తూ సాంఘికంగా బలహీనపరచటం వారి పెత్తందారీ తనానికి నిదర్శనం. ఇటువంటి వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ నిరసన కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు వి వెంకట నరసయ్య, కార్యదర్శి కప్పల లింగం గౌడ్, జిల్లా కోశాధికారి సట్ల ప్రభాకర్ గౌడ్, పంజాల యాదగిరి గౌడ్, చరణ్ గౌడ్ మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మామిళ్ల జగదీష్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

- కార్పొరేటర్ ప్రభుదాస్



**నాచారం, ఏప్రిల్19 (నినాదం న్యూస్) :** మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధి ఎన్టీఆర్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా సమస్యలపై కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి పైప్ లైన్లు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేసున్నామని అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీకి అవసరమైన అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. కాలనీవాసులు సమస్యలేమైనా ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కార దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యకులు వాసుచారి, నరేష్, అరుణ్, శ్రీకాంత్ గౌడ్, రవి, శంకర్ గౌడ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్‌లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



**నాచారం, ఏప్రిల్19 (నినాదం న్యూస్) :** ఏఐసీసీ, టీపీసీసీ, డిసిసి పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నాచారం లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కోర్డినేటర్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. కృష్ణారెడ్డి, వి. ఎస్ ప్రకాష్ రెడ్డి, గద్ద క్రాంతి కిషోర్, సేవాలాల్ వెంకటేశ్, వి.మహేశ్ యాదవ్, టి.రాకేష్ , మహమ్మద్ షాహిద్, ఎన్. సునీల్ రెడ్డి, అజీమ్, రాజేష్, చంద్రశేఖర్, నర్సింహ రావు, గడ్డం శ్రీనివాస్, అబ్రహం, శ్రావణ్ గౌడ్, ఎం. సంతోష్ రెడ్డి, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, ఉమా, షాహీన్, లీలావతి, భారతమ్మ, రజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జెర్రిపోతుల ప్రభుదాస్



**నాచారం, ఏప్రిల్19 (నినాదం న్యూస్) :** యునైటెడ్ హెచ్ బీ కాలనీ, మల్లాపూర్, నాచారం పాస్టర్స్ అండ్ బిలీవర్స్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని హెచ్ బీ కాలనీ నుండి జెండా ఊపి ప్రారంభించిన మీర్పేట్ - హెచ్ బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెర్రీ పోతుల ప్రభుదాస్. ఈ ర్యాలీ నాచారం వరకు రన్ ఫర్ జీసస్ నినాదాలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**అల్వాల్, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** శ్రీ సాయిరాం సాయి సేవా సమితి,అల్వాల్ ఆధ్వర్యంలో లోతుకుంట బస్ స్టాప్ లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సుల తో లోతు కుంట బస్టాప్ నందు చలివేంద్రం ఉదయం 9 గంటలకు ప్రారంభించారు.. ఈ మహత్తర కార్యక్రమము లో 19 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ రోజు మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు ఈ రోజు చల్లని పానీయములు దాహార్తులకు అందిస్తున్నారు.

## తల్లిదండ్రుల నమ్మకాన్ని నిజం చేశాం

- జేఈఈ మెయిన్స్‌లో ర్యాంక్రిడ్జ్‌కు 18 ర్యాంకులు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్) :** విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేశామని ర్యాంక్రిడ్జ్ కళాశాల డైరెక్టర్ సతీష్ తెలిపారు. కెపిహెచ్బి లోని కళాశాలలో శనివారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జేఈఈ మెయిన్స్ లో టాప్ ఇండియాలో తమ కళాశాలకు సంబంధించిన విద్యార్థులకు 100 లోపు 18 ర్యాంకులు వచ్చాయని తెలిపారు. కళాశాల సిబ్బంది కృషి, తల్లి తల్లిదండ్రుల మద్దతు, విద్యార్థుల నిర్విరామ కసరత్తు ఫలితంగానే ఈ విజయం సాధ్యమైంది అన్నారు. ఆరవ తరగతి నుండి ఐఐటి ఉంటేనే జేఈఈ లో మంచి ఫలితాలు వస్తాయి అనేది అపోహ మాత్రమే అన్నారు. గ్రామీణ ప్రాంతాలు ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులకు తమ వద్ద కోచింగ్ ఇచ్చి అతికొద్ది కాలంలోనే కనీవిని ఎరుగని విజయాన్ని సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఇతర విద్యాసంస్థల మాదిరిగా వేలాది లక్షలాది మంది విద్యార్థులు కాకుండా, తాము శిక్షణ ఇచ్చిన కొంతమందిలోనే 99 శాతం విజయం సాధించడం గర్వంగా ఉందన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉత్తమ విద్యార్థులను తయారు చేసి వారి చేతుల్లో పెడుతున్నామని తెలిపారు. ఐఐటి నీట్, ఇంటర్ ఎడ్యుకేషన్ ఉన్నంతవరకు ఈ విజయ పరంపర కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంబిబిఎస్, జేఈఈ మెయిన్స్, ఐఐటి లకు కేరాఫ్ అడ్రస్ గా తెలుగు పేరెంట్స్ తన వైపు చూస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ ఇతర సంస్థలతో పోల్చుకుంటే తాము సాధించిన ఫలితాలు ఎంతో గర్వకారణం అన్నారు. సమిష్టి కృషివల్లే ఇది సాధ్యమవుతుందని, ఇదే ఒరవడిని భవిష్యత్తులో కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ర్యాంక్ సాధించిన విద్యార్థులను కళాశాల సిబ్బంది ఘనంగా సత్కరించింది.

## ప్రజలు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



**మహేశ్వరం, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** నేటి ఆధునిక ప్రపంచంలో దూరా లోచనల కు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకొ ని భగవంతునికి చేరువ కావాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి యన్. లావణ్య అన్నారు. శనివారం చంపాపేట్ డివిజన్ శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానంలో నూతన తెలుగు సంవత్సర ఉగాది, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా వార్త పత్రికలకు స్వామివారి ప్రత్యేక పూజలు, శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాతల సహకారంతోనే స్వామివారి ఆలయం దిన దిన అభివృద్ధి చెందాలన్నారు. నేటి సమాజంలో ఆధ్యాత్మికతకు చేరువ కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆలయ అభివృద్ధి స్వామివారికి భక్తులకు చేరువ చేయడానికి భక్తి పరమైన కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు సహకారాలు అందజేయడం గొప్ప విషయమన్నారు. ప్రజలందరూ భక్తిని అలవర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రపంచ దేశాలు పేరు ప్రఖ్యాతి గాంచిన కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయం స్వామివారి, భక్తులు స్వామివారి కృపతో చేరువ కావాలని కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులందరూ సామాజిక సేవతో ప్రశాంతత లభిస్తుందన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ దినదిన అభివృద్ధి కావాలని సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామివారికి, మొక్కులు తీర్చుకున్నారు. ప్రశాంతత వాతావరణంలో భక్తులు స్వామివారి దర్శనం ప్రతి బాధ్యతగా జాతర సాగుతుందన్నారు. భక్తులందరూ అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాల్లో స్వామివారికి ఆశీర్వాదాలు తీసుకోవాలన్నారు. నిత్యం పూజా కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిత్యం జరుగుచున్న వియన్నారు. ఈ కార్యక్రమంలో పండితులు అర్చకులు సిబ్బంది వెంకటయ్య అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

- పాలకుల నిర్లక్ష్యంపై పోరాటం తప్పదు
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడిసోమయ్య



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో పాలకులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తృతీయ మహాసభ సూరారంలోని వీఐపి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కెసిఆర్ ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పట్ల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తే పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక, మరోవైపు దాడులు,అవమానాలు పెరిగిపోతున్నా యని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వ హణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల,పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మ రించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పాలకుల పక్షం కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కె సలీమా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ సీనియర్ నాయకుడు దామెర జగదీశ్వర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి శంకర్, కోశాధికారి గోవిందరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక...**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందునూరి నాగరాజుగౌడ్(జెమిని నాగరాజు), కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడుగా పిట్ల శంకర్ (విశాలాంధ్ర), వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి.శివకుమార్ (శనార్తి తెలంగాణ),కార్యదర్శిగా ఏ. గోవిందరావు (వార్త), ఉపాధ్యక్షులుగా ఈ. మంజుల, (ప్రజా వినికిడి), ఎం. దివాకర్, కావలి మోహన్ ముదిరాజ్, ప్రచార కార్యదర్శిగా పి. బ్రహ్మచారి (తెలుగు ప్రభ),సహాయ కార్యదర్శిగా కొండ సంజీవ్ కుమార్ (ఆంధ్రప్రభ),కోశాధికారిగా మన్నే వినోద్ (నవతెలంగాణ), కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి (సాక్షిత), సుస్మిత (ప్రజాకలం), రాజు (ప్రజాదర్బార్) తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

**ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ....**

తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్(టీబీజేఏ) కన్వీనర్ గా రాజేష్, కో-కన్వీనర్లుగా కోటేశ్వరరావు, దుర్గారావు, శ్రీనివాస్, సత్య, సత్యం తదితరులు ఎన్నికయ్యారు.

## అన్నప్రసాద వితరణ



**అల్వాల్, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుభ శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తదనంతరం అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

- పంచాయతీ కార్యదర్శి శోభరాణి



**కొడంగల్,ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** వేసవికాలం సందర్భంగా ఎక్కడ చూసినా ఎండలు మండుతున్నాయి.ప్రజలు వేసవి తాపాన్ని తట్టకోవాలంటే గుక్కెడు నీళ్ళకోసం తహతహలాడుతుంటరు. ఇలాంటి ప్రజల దాహార్తి తీర్చేందుకు నావంతు కృషిచేయాలని ఆలోచించి బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ అధికారి శోభరాణి చలివేంద్రం ఏర్పాటు చేశారు. నాందార్ పూర్ గ్రామం చుట్టుపక్కల నాలుగు గ్రామాలు, తాండాలకు కూడలిలాంటిది. తుంకిమెట్ల, పరిగి, కోస్గి, కొడంగల్ వంటి పట్టణాలకు వెళ్ళాలంటే ప్రజలు నాందార్ పూర్ గ్రామం నుంచి వెళు ంటారు. వెళ్ళే సమయంలో ఆటోలు, బస్సులు, వంటి వాహనాల కోసం నాందార్ పూర్ గ్రామంలో వేచి ఉంటారు. ఇలాంటి సమయంలో ప్రజలు దాహం తీర్చుకోడానికి చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఉద్యోగస్తులు ఎవరైనా తమ పరిధి వరకే విధులు నిర్వహించడం జగమెరిగిన సత్యం. కానీ శోభరాణి తన విధులు నిర్వహిస్తూ... ప్రజల దాహార్తి తీర్చడం పై దృష్టి పెట్టి చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్పవిషయం అంటూ పంచాయతీ కార్యదర్శి శోభరాణి ని గ్రామస్థులు అభినందించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ గౌడ్, పని వెంకటయ్య, తట్టి అనంతయ్య, సాయిలు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్‌కు వినతి



**నాచారం ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** నాచారం డివిజన్ సావర్కర్ నగర్ లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం రోడ్డు పూర్తిగా గుంతల మయమైందని కొత్త సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సావర్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ నివాసంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నాచారం చౌరస్తా లో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల డ్రైనేజీ నీళ్లు సావర్కర్ నగర్ కు వస్తున్నాయని ఈ సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది. కార్పొరేటర్ అనుకూలంగా స్పందించి నెల లోపల పరిష్కరిస్తామని సావర్కర్ నగర్ లో కొత్త సిమెంట్ రోడ్డు కూడా వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కాలనీ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, లక్ష్మారెడ్డి, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో రైతు భూములకు పూర్తి భరోసా

## అవగాహన సదస్సులో కలెక్టర్ పమేలా సత్పతి






జమ్మికుంట ఏప్రిల్ 19 (నినాదం న్యూస్): రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై శనివారం హుజురాబాద్ లోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచాలని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో అర్థం కాకుండా ఉండేదని అన్నారు. భూభారతిలో 4 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.

హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, తహసీల్దార్ కనకయ్య, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి ఫెడరేషన్ అధ్యక్షుడికి ఘన సన్మానం




జమ్మికుంట, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్) : కరీంనగర్ జిల్లా ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ నూతన అధ్యక్షుడిగా నియమకమైన అంబాల శ్రీనివాస్ ను కరీంనగర్‌లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఆర్ఎంపీ డాక్టర్ అసోసియేషన్ కరీం నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అంబాల శ్రీనివాసుకి అభినందనలు తెలియజేశారు. ఆత్మీయ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మురహరి బుద్దారం , ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు , ముఖ్య అతిథులుగా రావడం జరిగింది.శ్రీనివాస్ ని ఘనంగా సన్మానం చేసి, ప్రశంసలు తెలియజేశారు. అలాగే ఇ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మణికంఠ, ఉపాధ్యక్షులు రాజు, మహిళా విభాగం అధ్యక్షులు మన్నే శరణ్య రెడ్డి, ఆర్.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆర్.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్, మరియు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే గాంధీ కుటుంబం పై బీజేపీ కేసులు



కరీంనగర్, ఏప్రిల్ 19(నినాదం న్యూస్): రాహుల్ గాంధీ, సోనియా గాంధీ గార్ల మీద బిజెపి కుట్ర పూరితంగా ఈడి అక్రమ కేసులతో గొంతు నొక్కే ప్రయత్నాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ అదేశానుసరం తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోనీ ఈడి ఆఫీస్ ను ముట్టడి కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి తో కలిసి పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ, కరీంనగర్ జిల్లా మెంబర్ పడాల రాహుల్ ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ, గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కి పెరుగుతున్న ఆదరణ చూసి బిజెపి ఓటమి భయంతోనే ప్రజలను తప్పు దోవ పట్టించడానికి రాహుల్ గాంధీ, సోనియా గాంధీ మీద తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందికి గురి చేస్తూన్నారని మండి పడ్డారు, ఈడి లాంటి ఎన్ని ఏజెన్సీలను ఉసగొల్పిన రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ప్రజల కోసం చేస్తున ఫోరాటాన్ని ఆపే లేరు, భారత దేశ యువత రాహుల్ గాంధీతో ఉన్నారు, బిజెపి ఎన్నికల హామీలో నిరుద్యోగులకు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అని చెప్పి 11 సంవత్సరాల గడుస్తున్నాయి, సుమారు 22 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చినారో బీజేపీ నాయకత్వం చెప్పాలి అన్నారు, నల్ల ధనం తెచ్చి ప్రతి పేదవాడికి 15లక్షలు ఇస్తా అన్న మాట గాలికి వదిలేసింది నిజం కదా అని ప్రశ్నించారు, అబద్దాల పునాదుల మీద ఏర్పడ్డ బీజేపీ ప్రభుత్వానికి గుజరాత్ ఎన్నికలో ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, అసెంబ్లి అధ్యక్షులు పంజలా కృపా సాగర్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రెడ్డిపెల్లిలో అలరించిన ప్రీ స్కూల్ మేళా

- అంగన్వాడి కేంద్రాలు మహిళల ఆరోగ్యానికి వరాలు
- ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి





జమ్మికుంట,ఏప్రిల్ 19 (నినాదం న్యూస్): వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్-1, అంగన్వాడి సెంటర్ -2లు సంయుక్తంగా కలిసి, అంగన్వాడి సెంటర్ -1లో శనివారం ప్రీ స్కూల్ మేళ కన్నుల పండుగగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీణవంక సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి హాజరై మాట్లాడుత మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు , బాలింతలకు, అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లల (3 నుండి 6 సంవత్సరాలు)అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచిత పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన, శ్రీమంతాలు, బర్తే లు చేయటం జరుగుతుందని, అలాగే గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహార లోపం లేకుండా గుడ్లు, పాలు, బాలామృతం, పోషక విలువలు కలిగిన భోజనం,కురుకురేలు అందిస్తూ, ఆరోగ్యవంతులుగా మారుస్తున్నామని, ప్రీస్కూల్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ప్రత్యేకించి ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలందరూ చురుకుగా తయారయ్యారని, పిల్లల్లో పోషకాహార నివారణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, అనారోగ్య సమస్యలకు కూడా ఆర్ బి ఎస్ కే వారి సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు వరంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓ దాత అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు కుర్చీలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రశాంత, సరిత, గర్భిణీలు, బాలింతలు,ఆయా సెంటర్ల ప్రీస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథానికి మోక్షం ఎప్పుడు...?

నిరుపయోగంగా వైకుంఠ రథం

ఎంపీ ఈటల రాజేందర్ ఆశయాలకు తూట్లు



జమ్మికుంట, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్) : ఇల్లందకుంట మండల కేంద్రానికి వైకుంఠ రథం తీసుకొని వచ్చి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికే దానికి మోక్షం లభించలేదు.గ్రామీణ ప్రాంతంలోని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ మండలానికి ఒక వైకుంఠ రథం చొప్పున దాతల సహకారంతో అందజేశారు. మిగతా గ్రామాలలో వైకుంఠ రథాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఉన్న వైకుంఠ రథం వాడకపోవడం వల్ల టైర్లు పూర్తిగా చెడిపోయి వాహనంలో మూలకు పడేశారు. దీనికి తోడు కొంతమంది గుర్తు తెలి యని వ్యక్తులు పాత టైర్లను బిగించి కొత్త టైర్లను ఎత్తుకొని వెళ్ళినప్పటికీ అధికారులు మాత్రం స్పందిం చడం లేదు. ఇల్లందకుంట వైకుంఠ రథంకు మోక్షం ఎప్పుడు అని అధికారులను ప్రశ్నించినప్పటికీ వారు ఏమీ మాట్లాడకపోగా వైకుంఠ రథం టైర్లకు సంబంధించిన విషయాన్ని మాకు తెలియదంటే మాకు తెలియదని అధికారులు దాటవేస్తున్నారు. ఉపయోగంగా ఉన్న వైకుంఠ రథాన్ని ఇల్లంతకుంట గ్రామపంచాయతీ వాహనానికి అప్పజెప్పి అందుబాటులోనికి తీసుకొని రావాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మండల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాలలో వైకుంఠ రథం ఉంటే చనిపోయిన కుటుంబానికి ఉపయోగకరంగా ఉంటుందని ఈటల రాజేందర్ గ్రామ గ్రామానికి వైకుంఠ రథాన్ని దాతల సహాయంతో అందించగా ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తూ వైకుంఠ రథాన్ని మూలన పడేసి అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి అంగన్వాడి సెంటర్లో పోషణ పక్వాడా కార్యక్రమాలు నిర్వహిస్తాం



కరీంనగర్, ఏప్రిల్ 19(నినాదం న్యూస్): శనివారం రోజున కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు సంతోష్నగర్ సెక్టార్ లోని మార్కండేయనగర్ ఐసిడిఎస్ మెప్మా ఆధ్వర్యంలోలో పోషణ పక్కవాడలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ . స్వప్న మాట్లాడుతూ, పోషణ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని పిల్లలు వయసుకు తగిన బరువు, బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలియజేశారు. పిల్లలు లోపపోషణం అధికమించడానికి బాలామృతం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని పుట్టిన గంటలోపు ముర్రుపాలు పిల్లలకు తాగించాలని అన్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. తల్లిదండ్రులకు పోషకాహార కౌన్సిలింగ్ ఇంట్లో ఆరోగ్యకరమైన ఆహారం ఎంపికలను ప్రోత్సహించడం మరియు రోజువారి వ్యాయామం యొక్క ప్రాముఖ్యత గురించి కూడా తెలియ జేశారు.పిల్లల్ని వీలైనంతవరకు ఫోన్లకు సోషల్ మీడియాకి దూరంగా ఉంచాలని వాటి వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువగా ఉంది అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ . స్వప్న, మెప్మా సిఓ రమణ, అంగన్వాడి టీచర్లు , సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమే

- ప్రభుత్వ ఉపాధ్యాయునిగా రాజిరెడ్డి సేవలు వెలకట్టలేనివి
- జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు



జమ్మికుంట, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్): ప్రభుత్వ ఉపాధ్యాయునిగా అంతం రాజిరెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివని, ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు అన్నారు.జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న అంతం రాజిరెడ్డి శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైనజిల్లా విద్యాధికారి జనార్ధన్ రావుతో పాటు మండల విద్యాధికారి హేమలత శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ 36 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది పౌరులను తయారు చేయడంతో పాటు అత్యుత్తమ ఉద్యోగాలు పొందే విధంగా తీర్చిదిద్దిన వ్యక్తి రాజిరెడ్డి అని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరికి విర మణ తప్పదని వారి మిగతా శేష జీవితాన్ని ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలని కోరుకున్నారు. అనంతరం పదవీ విరమణ చేస్తున్న అంతం రాజిరెడ్డి మా ట్లాడుతూ వివిధ పాఠశా లలలో పనిచేయడం జరిగిందని అన్ని పాఠ శాలలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులతో సన్నిహితంగా మెలిగి అందరితో కలిసి ఉండే వానినని, ఉపాధ్యాయులతో గడిపిన స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం ఇన్చార్జి హెచ్ఎం దెబ్బెట రవీందర్ మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యా యుడు విద్యార్థుల యొక్క భవి ష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి బంగారు జీవితానికి బాటలు వేయడమే లక్ష్యంగా పని చేస్తారని పేర్కొన్నారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులతోపాటు అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు రాజిరెడ్డిని ఘనంగా సన్మానించారు.

## టెట్ అభ్యర్థులకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ తరగతులు ప్రారంభం

ఉచిత ఆన్ లైన్ యాప్ ఆవిష్కరణ చేసిన డాక్టర్ ప్రసన్న హరికృష్ణ




కరీంనగర్, ఏప్రిల్ 19(నినాదం న్యూస్): కరీంనగర్ లో డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో తెలంగాణలో టెట్ పరీక్ష కోసం స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీ చే రూపొందించిన ఆన్లైన్ క్లాసెస్ కు సంబంధించిన విన్నర్స్ ఆన్లైన్ ఆప్ ను టెట్ అభ్యర్థుల కోసం ఉచితంగా ప్రారంభించడం జరిగింది. ఈ విన్నర్స్ ఆన్లైన్ ఆప్ రాష్ట్రస్థాయిలో టీచింగ్ చేసే నిపుణుల చేత క్లాసులు చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణలో 33 జిల్లాల్లో గల టెట్ అభ్యర్థులు ఈ ఆప్ ద్వారా 80 లక్షల విలువ చేసే క్లాసులు ఉచితంగా విని సద్వినియోగపరచుకోవాలని అదేవిధంగా అభ్యర్థుల సందేహాలకు సబ్జెక్టు నిపుణులు ఆన్లైన్లో అందుబాటులో ఉంటారని తెలియజేశారు.ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని ఎన్నిసార్లయినా, ఎక్కడినుండయినా క్లాసులు వినొచ్చని తెలిపారు .తాను ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాడుతానని, నిరుద్యోగులకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీం ప్రసన్న హరికృష్ణ సభ్యులు , టెట్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## మానేరు రివర్ ఫ్రంట్ పనులకు కాంగ్రెస్, బిజెపి అడ్డంకులు

అవినీతితో నిండిన చరిత్ర సునీల్ రావుది

బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్




కరీంనగర్, ఏప్రిల్ 19(నినాదం న్యూస్): మానేరు రివర్ ఫ్రంట్ పనులను అడ్డుకు నేందుకు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ మండిపడ్డారు. శనివారం జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, కరీంనగర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు మానేరు నది గొప్ప ఆస్తిగా ఉందని, ఈ లక్ష్యంతోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బొయినిపల్లి వినోద్ కుమార్ కృషి చేశారని తెలిపారు. 542 కోట్ల రూపాయలతో ప్రారంభమైన రివర్ ఫ్రంట్ పనులు గంగుల కమలాకర్, వినోద్ కుమార్ చొరవతో సాఫీగా సాగాయని, అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి ఆరోపణలతో పనులను నిలిపివేసిందని ఆరోపించారు.. మాజీ మేయర్ ఊసరవెల్లి సునీల్ రావు కమీ షన్ కోసం కాంట్రాక్టర్‌ను బెదిరించి, బ్లాక్‌మెయిల్‌కు పాల్పడు తున్నారని, ఆయన మేయర్‌గా ఉన్న సమయంలో అవినీతితో నిండిన చరిత్ర ఉందని హరిశంకర్ ఆరోపించారు. సునీల్ రావు పదవి తరగతి ఫెయిలైన వ్యక్తిగా, నిపుణులైన ఇంజనీర్లు రూపొందించిన రివర్ ఫ్రంట్ డిజైన్‌పై మాట్లాడటం విడ్డూరమని వ్యాఖ్యానించారు. కరీంనగర్ అభివృద్ధి పట్ల సునీల్ రావుకు చిత్తశుద్ధి ఉంటే, కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో అదనంగా 200 కోట్లు తీసుకురావాలని, మానేరు వద్ద డంపింగ్ యార్డును తొలగించాలని సవాల్ విసిరారు.రివర్ ఫ్రంట్ పూర్తి కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుతలో 200 కోట్లు కేటాయిం చాలని, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపాలిటీలో 50కి పైగా స్థానాలు గెలుచుకొని, మూడోసారి బీఆర్ఎస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

విలేకరుల సమావేశంలో నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు షౌకత్, యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, ఉపాధ్యక్షులు బొంకురి మోహన్, డివిజన్ అధ్యక్షులు అరె రవి, చేతి చంద్రశేఖర్, రాజ్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ హుజురాబాద్‌గా మార్చాలి

- మున్సిపల్ సిబ్బంది సేవలు అభినందనీయం
- స్వచ్ఛ ఎగ్జిబిషన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్): హుజురాబాద్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ హుజురాబాద్‌గా మార్చాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. శనివారం హుజరాబాద్‌లోని సాయి రూప గార్డెన్లో ఏర్పాటుచేసిన స్వచ్ఛ ఎక్సిబిషన్ కార్యక్రమంలో మాట్లాడారు. హుజరాబాద్ లోని 30 వార్డులను అందంగా తీర్చిదిద్దాలని అన్నారు. అలాగే ప్రజలు కూడా స్వచ్ఛ హుజురాబాద్ కోసం సహకరించాలని అన్నారు. చెత్తను సాధ్యమైనంతవరకు బయట వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అప్పగించి తమ పరిసరాలతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. అనంతరం పట్టణంలోని వివిధ పాఠశాల విద్యార్థుల సైన్ స్వేర్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మాజీ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు కిషన్ రావు, అనిత, ఫైర్ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులతో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



దమ్మపేట, ఏప్రిల్ 19(నినాదం న్యూస్): మండల కేంద్రం లోని మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మాజీ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రావు జోగేశ్వరరావు ఆధ్వర్యంలో వారి నివాసంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, వగ్గేల పూజా, అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ సున్నం లలిత, మండల ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, గాజుబోయిన ఏసుబాబు, వేముల హరీష్ , నాగమణి, రామ్మూర్తి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో సప్తగిరి హాస్పిటల్ సీజ్

- నకిలీ బిల్లులు సృష్టించి సీఎంఆర్ఎఫ్ ఫండ్ కాజేసిన యజమాన్యం
- నోటీసులు జారీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్వో




జమ్మికుంట, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్): పేషంట్లకు చికిత్స చేయకుండానే చేసినట్లు నకిలీ బిల్లులు సృష్టించి సీఎం రిలీఫ్ ఫండ్ కాజేసిన వ్యవహారంలో జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి ఆసుపత్రి లైసెన్సు రద్దు చేస్తూ ఆసుపత్రిని సీజ్ చేశారు.జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి ఆసుపత్రి లో వైద్యము చేయకుండానే వైద్యము చేసినట్లు పేషంట్ల పేరిట దొంగ బిల్లులు సృష్టించి సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ దరఖాస్తుచేశారు.సీఎం ఆర్ ఎఫ్ దరఖాస్తు చేస్తున్న కొందరు పేషంట్ల బిల్లులపై అనుమానం రావడంతో 2023 సెప్టెంబర్ లో ఉద్యోగులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా ప్రాథమికంగా ఎంక్వయిరీ చేసిన పోలీసులకు జిల్లాలో ఎటువంటి వ్యవహారాలు జరిగాయని గుర్తించి ఈ కేసును సిఐడి కి బదిలీ చేయగా అధికారులు వారి స్థాయిలో ఎంక్వయిరీ చేసి ఆసుపత్రి సిబ్బందిని ప్రశ్నించడంతోపాటు పలు పేపర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ బిల్లులు కాజేసిన ఆసుపత్రిలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా ఉన్నతాధికారుల ఫిర్యాదు మేరకు హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో చందు జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి ఆసుపత్రికి నోటీసులను జారీ చేశారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారా లేరా అని గుర్తించి ఆసుపత్రి యొక్క లైసెన్స్ ను రద్దు చేయడంతో పాటు ఇకనుండి ఆసుపత్రిలో ఎలాంటి సేవలు అందించ కూడదని ఒకవేళ అందించి నట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు.



# కాలేయ వ్యాధులు నివారించాలంటే



.నేటి బిజీ జీవితంలో మనం తరచుగా మన ఆహారపు అలవాట్లపై శ్రద్ధ చూపము.. కానీ.. అవే పలు సమస్యల బారిన పడేలా చేస్తాయి.. అయితే.. నేడు మన ఆహారపు అలవాట్లను మెరుగుపరుచుకుంటే, కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని 50% తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.శరీరంలో కాలేయం ముఖ్యమైన అవయవం.. ఇది ఎన్నో విధులను నిర్వహిస్తుంది.. కాలేయ (లివర్) ఆరోగ్యం గురించి అవగాహన కల్పించేందుకు ఏటా ఏప్రిల్ 19న ప్రపంచ కాలేయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం 2025 ప్రపంచ కాలేయ దినోత్సవం ఉద్దేశం.. "ఆహారమే ఔషధం".. ఇది మనం తినే ఆహారం కడుపు నింపుకోవడానికి మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి నిజమైన రక్షకుడని ఆలోచించేలా చేస్తుంది.

**కాలేయ వ్యాధులు - మన జీవితం..**

.కాలేయం మన శరీరంలో చాలా ముఖ్యమైన అవయవం.. ఇది 500 కంటే ఎక్కువ విధులను నిర్వహిస్తుంది. ఇది మన శరీరాన్ని డీటాక్స్‌పై చేయడమే కాకుండా, జీర్ణక్రియ, జీవక్రియ, రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. కానీ సరైన ఆహారం లేకపోవడం, ప్రాసెస్ చేసిన ఆహారం, మద్యం, పేలవమైన జీవనశైలి దాని ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి.మన ఆహారంలో మార్పులు చేసుకుంటే, కాలేయ వ్యాధి ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. మీ ఆహారంలో తాజా పండ్లు, ఆకుపచ్చ కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లను చేర్చుకోవడం ద్వారా, కాలేయాన్ని మళ్ళీ ఆరోగ్యంగా మార్చుకోవచ్చు. కాలేయం తనను తాను నయం చేసుకునే అద్భుతమైన శక్తిని కలిగి ఉందని, దానికి కావలసిందల్లా సరైన ఆహారం, జీవనశైలి అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే కాలేయ వ్యాధులు..**

.నేడు, కాలేయ వ్యాధులు మద్యం సేవించేవారికి మాత్రమే పరిమితం కాలేదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇప్పుడు ఊబకాయం, శారీరక శ్రమ లేకపోవడం, అధిక చక్కెర ఆహారం కూడా నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ కు కారణమవుతున్నాయి. ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్ జర్నల్‌లో ఇటీవల ప్రచురితమైన ఒక అధ్యయనంలో, శోథ నిరోధక ఆహారం తినే వ్యక్తులు అంటే, వాపును పెంచే ఆహారాలు.. దీర్ఘకాలిక కాలేయ వ్యాధి అభివృద్ధి చెందే ప్రమాదం 16% ఎక్కువగా ఉందని కనుగొన్నారు.


**పిల్లలలో కూడా పెరుగుతున్న ప్రమాదం..**

.నేటి పిల్లలలో కూడా కాలేయ సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయి. ప్రాసెస్ చేసిన ఆహారాలు, తీపి పానీయాలలో లభించే ఫ్రక్టోజ్ ఊబకాయం ఉన్న పిల్లలలో కొవ్వు కాలేయ వ్యాధికి దారితీస్తుందని న్యూట్రియంట్స్ జర్నల్‌లో జరిగిన ఒక పరిశోధన సూచిస్తుంది. దీని వలన తల్లిదండ్రులు పిల్లలకు తాజా, ఇంట్లో వండిన ఆహారాన్ని ఇవ్వడం, స్వీట్లు మరియు ప్యాక్ చేసిన స్నాక్స్‌కు దూరంగా ఉంచడం చాలా ముఖ్యం.

**అవగాహన - పోషకాహారం..**

.పోషకమైన, ఇంట్లో వండిన భోజనం తినడం, హైడ్రేటెడ్ గా ఉండటం, మితంగా తినడం, వ్యాయామం చేయడం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటివి నిపుణులు సూచిస్తున్నారు.

## వింత వ్యాధి.. ఎటువంటి లక్షణాలు కనిపించవు.. కంటి చూపు కోల్పోతారు!



.మనలో చాలా మంది కంటి సమస్యలను తరచుగా విస్మరిస్తూ ఉంటారు. అవి కొన్నిసార్లు దృష్టి కోల్పోవడానికి దారితీసే తీవ్రమైన సమస్యగా మారే ప్రమాదం కూడా ఉంది. నిద్రలేమి, కలుషితమైన గాలి, అలెర్జీలు, మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్‌ను ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల కళ్ళు పొడిబారి, అలసిపోవడం వల్ల కళ్ళు ఎర్రగా మారడం చాలా సాధారణం. కనీసం సంవత్సరానికి ఒకసారి పూర్తి కంటి పరీక్ష చేయించుకోవడం ముఖ్యం. ముఖ్యంగా గ్లాకోమా ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు లేకుండానే దృష్టి కోల్పోయేలా చేస్తుంది , కాబట్టి ముందుగానే పరీక్షలు చేయించుకుని నివారించడం మంచిది.గ్లాకోమా అనేది కంటి నరాలను ప్రభావితం చేసే తీవ్రమైన కంటి వ్యాధి. ఇది తరచుగా కళ్ళలో ఒత్తిడి పెరగడం వల్ల వస్తుంది. ఆ ఒత్తిడి పెరిగితే, దృష్టికి సహాయపడే నరాలు నెమ్మదిగా దెబ్బతినడం ప్రారంభిస్తాయి. ప్రారంభంలో, లక్షణాలు గుర్తించబడకపోవచ్చు. కానీ తరువాత, దృష్టి నెమ్మదిగా క్షీణించడం ప్రారంభమవుతుంది.

**గ్లాకోమా లక్షణాలు**

.ప్రారంభ దశలో నొప్పి, అసౌకర్యం లేదా దృష్టి లోపం ఉండదు. వ్యాధి ముదిరిన తర్వాతే లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. ముఖ్యంగా మనం నేరుగా ముందుకు చూస్తే, ఎటువంటి సమస్య ఉండదు. కానీ కుడి లేదా ఎడమ వైపుల నుండి చూసినప్పుడు అది స్పష్టంగా ఉండకపోవచ్చు. రాత్రిపూట దృష్టి లోపం సంభవించవచ్చు. ముఖ్యంగా రాత్రిపూట వాహనం నడుపుతున్నప్పుడు, ఎదురుగా వస్తున్న వాహనం నుండి వచ్చే వెలుతురు దృష్టిని మరల్చుతుంది. చాలా తక్కువ సంఖ్యలో ప్రజలు కళ్ళు ఎర్రబడటం, నొప్పి, తలనొప్పి, తలతిరగడం వంటి లక్షణాలను కనిపిస్తాయి.

**గ్లాకోమాను ఎలా నివారించాలి?**

.లక్షణాలు లేకుండా దృష్టిని ప్రభావితం చేసే ఈ వ్యాధిని నివారించడానికి ఏకైక సురక్షితమైన మార్గం, దీనిని ముందుగానే నివారించడం. మన దైనందిన అలవాట్లను మార్చుకుంటే దీనిని నివారించవచ్చు. ఇది ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలను చూపించని వ్యాధి కాబట్టి, సంవత్సరానికి ఒకసారి పూర్తి కంటి పరీక్ష చేయించుకోవడం చాలా ముఖ్యం. 40 ఏళ్లు పైబడిన వారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి. మీ కుటుంబంలో ఎవరికైనా గ్లాకోమా ఉంటే, అది వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉంది. అలాంటి వారిని ప్రతి 6 నెలలకు ఒకసారి పరీక్షించుకోవాలి. అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ గ్లాకోమాకు కారణమవుతాయి. కాబట్టి మీరు దీన్ని అదుపులో ఉంచుకుంటే, మీ కళ్ళను కాపాడుకోవచ్చు. అలాగే, రోజువారీ నడక, యోగా, పోషకమైన ఆహారాలు కంటి ఒత్తిడిని నియంత్రించడంలో సహాయపడతాయి. కానీ కొన్ని యోగా ఆసనాలు కంటి ఒత్తిడిని పెంచుతాయి కాబట్టి మీరు జాగ్రత్తగా ఉండాలి. ధూమపానం, అతిగా మద్యం సేవించడం మానేయడం మంచిది ఎందుకంటే అవి కళ్ళలోని నరాలను దెబ్బతీస్తాయి.

### వేడి వేడి పాలలో

## కుంకుమ పువ్వు కలుపుకుని తాగుతున్నారా..?

.వివిధ రకాల సుగంధ ద్రవ్యాల్లో కుంకుమ పువ్వు చాలా ఖరీదైంది. ఇది రుచిలోనే కాకుండా ఆరోగ్యపరంగా అద్భుతమైన ప్రయోజనాలు కలిగి ఉంటుంది. కుంకుమ పూవు వాసన కొద్దిగా తీయగా, ఘాటుగా ఉంటుంది.కొద్దిగా చేదు కూడా ఉంటుంది. ఇందులో కేలరీలతో పాటు ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్ సి, మాంగనీస్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగితే



చాలా మంచిదని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు, పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే, కుంకుమ పువ్వు కలిపేందుకు వేడి పాలు తీసుకోవాలా..? లేదంటే చల్లటి పాలలో కుంకుమ పువ్వు కలిపి తాగితే ఏమౌతుందో తెలుసుకోవటం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. వేసవిలో కుంకుమ పాలు తాగవచ్చా లేదా అనేది తెలుసుకుందాం...

కుంకుమ పువ్వు పాలతో పోషక విలువలు పెరుగుతాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. శరీరానికి అంతర్గతంగా బలం చేకూరుతుందని చెబుతారు. కుంకుమ పువ్వు చర్మ సంరక్షణకు చాలా మంచిది. పాలలో కలుపుకుని తాగుతుంటారు. జలుబు దగ్గు సమస్య ఉంటే వేసవిలో కూడా కుంకుమ పాలు తాగవచ్చు. అయితే కుంకుమ పువ్వును ఎప్పుడూ చల్లనిపాలలోనే కలిపి తాగాలి. వేడి పాలలో కలిపి తాగితే ఎసిడిటీ సమస్య రావచ్చురాత్రి వేళ పాలు జీర్ణమవడం కష్టం. అందుకే ఉదయం వేళ తాగితే మంచిది. మీ శరీర స్వభావాన్ని బట్టి ఎప్పుడు తాగాలా నిర్ణయించుకోవచ్చు. చల్లని పాలలో కుంకుమ పువ్వు కలిపి తాగితే చర్మంపై నిగారింపు వస్తుంది. మెదడుకు కూడా మంచిది.

## మార్కెట్

### మధ్యతరగతి వారికి పీడకలలా లక్షా అనే ఆ రెండక్షరాలు




బంగారు ఆభరణాలకు నెక్స్ట్ లెవల్ ఏంటంటే డైమండ్ జ్యూయెలరీ. అల్ట్రా రిచ్ ఫ్యామిలీలు ఎక్కువగా మోజుపడేది వజ్రాభరణాల మీదే. ఎంగేజ్‌మెంట్స్‌కి మినిమమ్ డైమండ్ రింగు తొడక్కపోతే వాళ్లకు నామోషీ.మిడిల్ క్లాస్, ఎబౌ మిడిల్‌క్లాస్ కుటుంబాలకు నిన్నటిదాకా డైమండ్ అనేది ఒక ఫాంటసీ.. చాలా ఖరీదైన సమాచారం. కానీ.. రేపటిరోజున మధ్యతరగతి వర్గానికి బంగారం కూడా ఫాంటసీగానే మారబోతోందా..? లక్ష దాటుతున్న పదిగ్రాముల పసిడి.. మిడిల్‌క్లాస్ ఫ్యామిలీకి అందని ద్రాక్షగానే మిగలబోతోందా..?ఎందుకంటే.. ఇవాళున్న పరిస్థితుల్లో ఫంక్షన్లొస్తే టెన్షన్లే. సగటు తండ్రి గుండెల్లో గులకరాయి పడ్డట్టే. ఇకమీదట కాసుబంగారమైనా స్టేటస్ సింబలే. ముఖ్యంగా ఆడపిల్ల పెళ్లికి పూనుకుంటే.. ఆ కుటుంబం బడ్జెట్ లెక్కలు పూర్తిగా మారిపోతాయి. అమ్మాయి నగలకు ఎన్ని లక్షలు ఖర్చు పెట్టావని చూడరు.. మీ అమ్మాయికి ఎన్ని తులాలు పెడుతున్నావనే లెక్కలే ఆరా తీస్తారు అవతలివాళ్లు. అందుకే పెళ్లికి జ్యూవెలరీ షాపింగ్ అంటే ఆషామాషీ కాదు.పైగా.. బంగారం ధరలు పెరిగినంత వేగంగా మధ్యతరగతి కుటుంబాల ఆదాయం పెరగడం లేదు. వేతన జీవుడి జీతభత్యాలు ఏటా పది లేదా పదిహేను శాతమే పెరుగుతాయి. ముఖ్యంగా అల్పాదాయ వర్గాలవారైతే అంతకంతకూ ఆర్థికంగా కుంగిపోతూనే ఉన్నారు. పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్జ్యూమర్ ఎకానమీ.. అనే సంస్థ చేసిన సర్వే ప్రకారం ఒక మధ్యతరగతి కుటుంబం సగటు వార్షికాదాయం 5 లక్షలకు అటూఇటూనే. లోయర్ మిడిల్ క్లాస్ మంత్లీ యావరేజ్ ఇన్‌కమ్ 33 వేలు. వీటిలో 19 వేల దాకా నెలవారీ ఖర్చులు పోనూ మిగతాది పొదుపు చేసుకోవడమో.. బంగారం కొనిపెట్టుకోవడమో చేసేవాళ్లు. కానీ.. అంతంత మాత్రంగా నడిచే అనేక రంగాల్లో శాశ్వత ఉపాధి అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. పడుతూ లేస్తున్న రియలెస్టేట్ లాంటి కొన్ని సెక్టార్స్‌లో ఐతే కూలీనాలీ చేసుకుని బతికేవాళ్లు, చిన్నసైజు జీతగాళ్లు ఆర్థికంగా అంతకంతకూ చితికిపోతున్నారు. ఒక నెల్లో వచ్చిన రాబడి మరుసటి నెల్లో వస్తుందన్న గ్యారంటీల్లేవు. సో.. పదోపదిహేనో వేలకు నెలంతా పని చేసుకుని ఆ జీతంరాళ్ల మీదే బతుకుబండిని లాగే వాళ్లు.. బంగారం వైపు చూసే అవకాశాలే లేవిప్పుడు.

### ఐటీ రిటర్న్స్ ఫైల్ చేసేటప్పుడు

## పన్ను విధానం మార్చవచ్చా..?

ఆదాయపు పన్ను విధానం మార్పు అనేది మీ ఆదాయ వనరుపై ఆధారపడి ఉంటుంది. పన్ను చెల్లింపుదారులలో రెండు వర్గాలు ఉంటాయి.జీతం పొందే వ్యక్తులు (లేదా పెన్షనర్లు), వ్యాపారం లేదా వృత్తిపరమైన ఆదాయం ఉన్న వ్యక్తులు.అయితే జీతం పొందే వ్యక్తులు, పెన్షనర్లు ప్రతి సంవత్సరం తమ ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు పన్ను విధానాలను మార్చుకోవచ్చు. టీడీఎస్ ప్రయోజనాల కోసం ఒక నిర్దిష్ట విధానాన్ని ఎంచుకోవడం గురించి మీరు మీ యజమానికి తెలియజేసినప్పటికీ వారు మార్చకపోతే మీరు మీ రిటర్న్ దాఖలు చేసే సమయంలో దానిని మార్చవచ్చు. మీరు మీ యజమానితో కొత్త విధానాన్ని ఎంచుకుంటే కానీ తరువాత అన్ని తగ్గింపులను లెక్కించిన తర్వాత పాత విధానం మరింత ప్రయోజనకరంగా అనిపిస్తే మీరు ఐటీఆర్ దాఖలు చేసే సమయంలో పాత విధానానికి మారవచ్చు. వ్యాపారం లేదా వృత్తి నుంచి ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారులు తమ పన్ను విధానాలను ఒక్కసారి మాత్రమే మార్చుకోవచ్చు. కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్న తర్వాత వారు జీవిత కాలంలో ఒకసారి మాత్రమే పాత విధానానికి తిరిగి వెళ్లవచ్చు. పాత విధానానికి తిరిగి మారిన తర్వాత వారు భవిష్యత్



అంచనా సంవత్సరాల్లో కొత్త విధానాన్ని మళ్లీ ఎంచుకోలేరు. ఐటీ రిటర్న్ దాఖలు చేసేటప్పుడు మిమ్మల్ని సెక్షన్ 115 బీఏసీ కింద కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవాలనుకుంటున్నారా? అని డిస్‌ప్లే అవుతుంది. మీరు కొత్త విధానాన్ని ఎంచుకోవాలనుకుంటే "అవును" లేదా పాత విధానాన్ని కొనసాగించడానికి "లేదు" ఎంచుకోవాలి. ఈ ఎంపిక మీ పన్ను గణన, చెల్లించాల్సిన మొత్తాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది. మీరు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకుంటూ వ్యాపార ఆదాయం కలిగి ఉంటే 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి మీ ఐటీఆర్‌ను దాఖలు చేయడానికి ముందు మీరు ఫారమ్ 10-ఐఈఏను దాఖలు చేయాలి.

ఐటీఆర్ ఫైలింగ్ ఎప్పుడు?

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ అప్‌డేటెడ్ ఫారమ్స్‌ను విడుదల చేసిన తర్వాత ఐటీఆర్ ఫైలింగ్ ప్రక్రియ సాధారణంగా ఏప్రిల్‌లో ప్రారంభమవుతుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఫారమ్‌లు ఈ నెలలో తెలియజేసే అవకాశం ఉంది. గత సంవత్సరం ఐటీఆర్ ఫామ్స్ ఫిబ్రవరిలో తెలియజేశారు. అలాగే ఏప్రిల్‌లో ఈ-ఫైలింగ్ ప్రారంభమైంది. ఈ-ఫైలింగ్ పోర్టల్ ఏప్రిల్ నెలాఖరుకు తెరిచే అవకాశం ఉంది. కానీ జీతం ద్వారా ఆదాయపు చెల్లించే ఉద్యోగుల్లో ఎక్కువ మంది సాధారణంగా జూన్ మధ్యలో దాఖలు చేయడం ప్రారంభిస్తారు.

### మీ పట్టణంలో విజయవంతం అయ్యే ఉత్తమ వ్యాపారాల గురించి మీకు తెలుసా?

తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి పొందే మార్గాలు ఉన్నాయి. మార్కెట్లో రకరకాల వ్యాపారాలు ఉన్నాయి. వాటి ద్వారా రెట్టింపు ఆదాయం పొందవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారాలు ప్రారంభించడం ద్వారా చాలా మందికి ఉపాధి లభిస్తుంది.ఆ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుంది.

**పిండి మిల్లు:** చాలా ధాన్యాలు గ్రామాల్లో పండిస్తున్నప్పటికీ రైతులు తమ ఉత్పత్తులకు విలువను జోడించడానికి పట్టణ మిల్లులపై ఆధారపడతారు. గ్రామంలో ఒక మిల్లు ఉంటే, రైతులు తమ ఉత్పత్తుల కోసం నగరానికి వెళ్లవలసిన అవసరం ఉండదు. మీరు మరింత మంది కస్టమర్లను కూడా పొందుతారు. ఇక్కడి నుండి మీరు నగరాల్లో కూడా వస్తువులను అమ్మవచ్చు.

**సూపర్ మార్కెట్:** మీ రోజువారీ అవసరాలకు అవసరమైన కొన్ని వస్తువులను కొనడానికి మీరు వేరే నగరానికి చాలా దూరం ప్రయాణించాల్సి వస్తే అది కష్టంగా ఉంటుంది. చాలా మంది గ్రామస్తులు ఈ సమస్యను ఎదుర్కోవలసి వస్తుంది. వారికి అవసరమైనవన్నీ దొరికే దుకాణం ఉంటే, వారు బయటకు వెళ్లాల్సిన అవసరం లేదు. గ్రామస్తుల సౌకర్యం, మీ లాభం ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి.

**జనపనార సంచుల ఉత్పత్తి:** జనపనార ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యంత శక్తివంతమైన సహజ ఫైబర్‌లలో ఒకటి. జనపనార ఫైబర్ జీవఅధోకరణం చెందేది. అందువల్ల, మీరు గ్రామంలో ఒక చిన్న వ్యాపారాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే, జనపనార సంచుల తయారీ ఒక గొప్ప ఎంపిక కావచ్చు. గ్రామీణ ప్రాంతాల్లోని గృహిణులు, ఇతర మహిళలకు ఇది ఒక అద్భుతమైన చిన్న తరహా వ్యాపారం.

**బట్టల దుకాణం:** మారుతున్న ఫ్యాషన్‌కు అనుగుణంగా గ్రామీణులు కూడా సిద్ధంగా ఉన్నారు. బట్టలు కొనడానికి వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సిన అవసరం లేకపోతే, వారు ఖచ్చితంగా ట్రెండీ, కొత్త ఫ్యాషన్ దుస్తులను ధరిస్తారు. అందుకేఒక గొప్ప బట్టల దుకాణం మంచి వ్యాపార ఆలోచన కావచ్చు. దీని వలన అక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి.

**పురుగుమందులు, ఎరువుల వ్యాపారం:** గ్రామాల్లో, రైతులు తరచుగా ఎరువులు, పురుగుమందులు కొనడానికి పెద్ద నగరాలకు వెళతారు. రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఎరువులు విక్రయించే దుకాణం ఏర్పాటు చేస్తే, వ్యాపారానికి లోటు ఉండదు.

### మంచి పెట్టుబడి

## పథకాల కోసం చూస్తున్నారా..?


సాధారణంగా బ్యాంకులు అందించే ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలలో ఎక్కువ మంది పెట్టుబడి పెడతారు. ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్స్ లపై కూడా ఆసక్తి పెరిగింది. అలాగే ఎక్స్ఛేంజ్ ట్రేడింగ్ ఫండ్స్ (ఈటీఎఫ్) కూడా అందుబాటులోకి వచ్చాయి.ఈ మూడింటిలో ఏది మంచిదో, ఏది ఎక్కువ ఆదాయం ఇస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఫిక్స్ డ్ డిపాజిట్లు (ఎఫ్ డీలు)**

వివిధ బ్యాంకులు, బ్యాంకేతర సంస్థలు అందించే ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలకు ప్రజల ఆదరణ ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే నిర్ణీత కాలానికి అసలుతో సహా వడ్డీని అందుకునే అవకాశం ఉంటుంది. మార్కెట్ ఒడిదొడుకులతో సంబంధం లేకుండా వడ్డీ అందిస్తారు. ఎలాంటి రిస్క్ లేకుండా ఆదాయం కోరుకునే వారికి చాలా బాగుంటాయి. దాదాపు రిస్కు లేని, ఆర్థిక భద్రత కలిగిన పథకాలు అని చెప్పవచ్చు. అయితే అత్యధిక రాబడి సంపాదించాలనుకునే వారికి సరిపోదు.

**మ్యూచువల్ ఫండ్స్**

ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టేవారు



పెరుగుతున్నారు. ఇవి పెట్టుబడిదారుల నుంచి డబ్బును సేకరించి ఈక్విటీలు, డెట్, హైబ్రిడ్ సాధనాలలో ఇన్వెస్ట్ చేస్తాయి. వీటిలో సిస్టమాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ (సిప్‌) ద్వారా ప్రతి నెలా తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టవచ్చు. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కూడా వీలుగా ఉంటాయి. ఈ ఫండ్స్ మేనేజర్లుగా అనుభవం కలిగిన వ్యక్తులు ఉంటారు. అనేక విధాలుగా ఆలోచించి మంచి స్టాక్స్ పై ఇన్వెస్ట్ చేస్తారు. దీర్ఘకాలంలో అత్యధిక రాబడి కోరుకునేవా రికి మ్యూచువల్ ఫండ్స్ మంచి ఎంపిక. అయితే ఇవి మార్కెట్ ఒడిదొడుకులకు లోబడి ఉంటాయి.

### క్రెడిట్ కార్డ్ బిల్లు చివరి రోజున

## చెల్లించడం వల్ల మీ క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుందా?

నేటి కాలంలో క్రెడిట్ కార్డులను ఉపయోగించే వారి సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు మెట్రో నగరాలతో పాటు, టైర్ టూ, టైర్ త్రీ నగరాల్లో కూడా క్రెడిట్ కార్డుల ట్రెండ్ కనిపిస్తుంది.షాపింగ్ బిల్లుల నుండి ప్రయాణ, టిక్కెట్ల బుకింగ్ వరకు ప్రతిదానికీ ప్రజలు క్రెడిట్‌ను ఉపయోగిస్తున్నారు. అయితే, క్రెడిట్ కార్డుల వాడకం పెరిగిన వేగంతో బిల్లుల ఆలస్యం లేదా డిఫాల్ట్‌ల సంభవం కూడా పెరిగింది. దీని కారణంగా చాలా మంది క్రెడిట్ స్కోరు దెబ్బతింటుంది.

**క్రెడిట్ కార్డుల గురించి చాలా ప్రశ్నలు:**

క్రెడిట్ కార్డుకు సంబంధించి ప్రజల మనస్సులో చాలా ప్రశ్నలు ఉంటాయి. వీటిలో ముఖ్యమైనది బిల్లింగ్ సైకిల్ చివరి రోజున క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించడం వల్ల క్రెడిట్ స్కోర్‌కు హాని కలుగుతుందా లేదా ఏదైనా ప్రభావం ఉంటుందా? మీరు కూడా కార్డు ఉపయోగిస్తే ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉంటుంది.

**గడువు తేదీ తర్వాత క్రెడిట్ స్కోరు ప్రభావితం:**

మీరు మీ క్రెడిట్ బిల్లును గడువు తేదీ చివరి రోజున చెల్లిస్తే అది మీ క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేయదు. ఇది ప్రజల



మనస్సులలో ఉన్న ఒక అపోహ మాత్రమే. మీరు గడువు తేదీ తర్వాత క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లిస్తే మీ క్రెడిట్ స్కోరు ఖచ్చితంగా ప్రభావితమవుతుంది.

**లోన్ :** ఇప్పటివరకు మొబైల్, విద్యుత్ బిల్లులను సిబిల్ స్కోర్‌లో చేర్చ లేదు. సిబిల్ స్కోర్‌లో క్రెడిట్ బిల్లు మాత్రమే చేర్చబడుతుంది. క్రెడిట్ బిల్లు అంటే గృహ రుణం, కారు రుణం, వ్యక్తిగత రు ణం ఈఎంఐ. ఒక వ్యక్తి ఏదైనా రుణ ఈఎంఐ లేదా క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులో ఆలస్యం చేసినా లేదా విఫలమైనా అతని సిబిల్ స్కోరు పేలవంగా మారుతుంది.

# నిష్పక్షపాతంగా వార్తలు రాయాలి

- మంథని డివిజన్ మీడియా అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్
- డివిజన్ మీడియా క్లబ్ పూర్తిస్థాయి కమిటీల నియామకం






**మంథని టౌన్ ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** పాత్రికేయులు నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కథనాలపై దృష్టి కేంద్రీకరించాలని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం డివిజన్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల ఏర్పాటు చేయనట్టు చెప్పారు.ప్రతి ఒక్క పాత్రికేయుడు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు. సమాజంలో మన డివిజన్ ప్రెస్ క్లబ్ తటస్థంగా వ్యవహరిస్తూ అందరి మెప్పు పొందడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ ఈ సందర్భంగా క్లబ్ పూర్తి స్థాయి కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. ఇందులో క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తాటి వాసు గౌడ్, ఆధ్యాత్మిక సాంస్కృతిక,,సేవా కమిటీ డివిజన్ అధ్యక్షులుగా మహావాది సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడిగా రామడుగు సాయి శ్రీనివాస్, మంథని మండల కన్వీనర్ గా సిలివేరు మహేందర్, రామగిరి మండల కన్వీనర్ గా పొన్నం శ్రీనివాస్ గౌడ్, ముత్తారం మండల కన్వీనర్ గా అక్కల నారాయణ, కమాన్పూర్ మండల కన్వీనర్ గా గాదె బాలయ్య, ప్రెస్ క్లబ్ నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా చీరాల రవీందర్, సభ్యులుగా మంథని లక్ష్మణ్, నాంపల్లి శ్రీనివాస్, మాదేశి శ్రావణ్ కుమార్, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులుగా పి ఎస్ అశోకన్, దాగామ సద్వాల్, అరిగెల నారాయణ, కాశిపేట శ్రీకాంత్, ప్రచార కమిటీ కార్యదర్శిగా తూర్పాటి రాము, దాడుల వ్యతిరేక కమిటీ అధ్యక్షుడుగా కాచెర్ల శంకర్, సభ్యులుగా ఏగోలపు సంతోష్ గౌడ్, ఆకుల రాజు.. సుబుద్దీన్.. .రాజ్ కుమార్.. ప్రెస్ క్లబ్ సలహాదారునిగా నాగేల్లి రాజబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో డివిజన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జబ్బర్ ఖాన్, కోశాధికారి గడి పెల్లి అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, సహాయ కార్యదర్శులు మాదర బోయిన కిషన్.. మాటేటి కుమార్.. గువ్వల రమేష్ పాల్గొన్నారు.

## పూర్వ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గీట్లకు ఘన నివాళి



**సుల్తానాబాద్, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** పెద్దపల్లి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృ ద్ధి పరిచిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గీట్ల ముకుం ద రెడ్డి11వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఎలి గేడు మండలకేంద్రంలో ఎలిగేడు పూర్వ ప్రజాప్రతినిధులు, ఆయన అభిమానులు శనివారం గ్రామపం చాయతీ ఆవరణలోనివాళులు అర్పించిన అనం తరం వృద్ధులకు బ్రెడ్ పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఎలిగేడు పూర్వ ఉపసర్పంచ్ గుడు గుల మహేందర్ మామిడాల రమేష్ నేత కవ్వంప ల్లి దుర్గయ్య, ముత్కల మల్లేశం, తాటి పెల్లి సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివరాహస్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం

### -పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** శ్రీ ఆదివారహస్వామిని దర్శించుకోవడం పూర్వ జన్మసుకృతం అని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సం స్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. శనివారం ఆయన కమాన్పూర్ మండ ల కేంద్రంలోని శ్రీ ఆదివరహాస్వామినీఅన్నయ్య గౌ డ్ సతీమణి పుష్పలత,కోడలు మౌనిక సాగర్ గౌ డ్, కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శ్రీ ఆదివ రాహస్వామి మహిమగల దేవుడని ప్రతి ఒక్కరి న మ్మకం అని పేర్కొన్నారు. స్వామివారిని దర్శించు కోవడం ఆనందకరంగాఉందని పేర్కొన్నారు. ఇం తటి మహిమలు గల దేవుడైన శ్రీ ఆదివాహాస్వా మి పెద్దపల్లి జిల్లాలోనే ఉండడం మన అందరి అదృష్టకరమని అన్నారు.ఆయన వెంట మాజీ ఎం పీపీలు కోలేటి మారుతి, మల్యాల రామ్ చంద్రం గౌడ్ తోపాటు గౌడ సంఘ నాయకులు తదితర లు పాల్గొన్నారు. అలాగే గ్రంథాలయ చైర్మన్ గా మొదటిసారి వచ్చిన సందర్భంగా ఆయనను ప లువురు శాలువలతో సత్కరించారు.

## శ్రీపాద ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**మంథని ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** మంథని మండలం పుట్టపాక గ్రామంలో శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో శ్రీపాద ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సందర్శించి రోగు లకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు గ్రామాల్లో శ్రీపాద ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాట్లపల్లి సంతోష్, సవాయి గట్టయ్య, ఎడ్ల శ్రావణ్, కన్నూరి రాజబాబు, సుదర్శన్, మారిశెట్టి కుమార్, రేపాక లక్ష్మణ్, హుస్సేని, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీల అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**మంథని ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** ముత్తారం శాసన సబ ఏన్నికల ముందు ప్రజలకు ఇచ్చినా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని మిత్రపక్షమైనా సిపిఐ ఏమ్మేల్యే తో ప్రబుత్వం పూటకో ప్రకటన చేస్తుందని ముత్తారం బి అర్ ఎస్ మండల శాఖ అద్యక్షుడు పోతుపేద్ది కిషన్ రేడ్డి శనివారం ఒక ప్రకటనలో అరోపించారు. పేదింటి యువతుల వివాహనికి కళ్యాణ లక్ష్మి పథకం లో లక్ష 116 రూపాయలతో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని మహిళలకు నేలకు 2500 వారి ఖాతలలో జమ చేస్తామని ఎన్నికల ముందు హమి ఇచ్చారని ప్రస్తుతం కాంగ్రేస్ మిత్రపక్షమైనా సిపిఐ ఎమ్మేల్యే కూనంనేని సాంబశివ రావు కోత్తగూడేం లో కల్యాణ లక్ష్మి చేక్కులు పంపిణి చేసి తులం బంగారం ప్రబుత్వం ఇప్పట్లో ఇచ్చే అలోచన లేదని ప్రకటిం చడం హస్యస్పందంగా ఉందని అన్నారు. మహిళలకు 25 వందల ఊసే లేదన్నారు. సిపిఐ పార్టీకి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడినా చరిత్ర కలిగిన పార్టీ ని నేడు ప్రజలలో చీప్ గా తయారు చేసారని ఆయన విమర్శించారు.

## ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ



**మంథని టౌన్ ఏప్రిల్ 19 (నినాదం న్యూస్ ) :** మంథని పట్టణంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. లోక రక్షకుడైన ఏసుక్రీస్తు మరణ పునరుత్థానమును ఆయన ప్రేమను చాటి చెబుతూ మంథని పట్టణంలో ఎం సి పి ఎఫ్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ కార్యక్రమాన్ని క్రైస్తవ సోదరులు ఎంతో ఉత్సాహంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం సి పి ఎఫ్ అధ్యక్షులు ఐతు ఎలీషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో నడవాలని, ఇతరుల పట్ల ప్రేమానురాగాలను కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఐతు. డేవిడ్, ఉపాధ్యక్షులు దైవ కృపాకర్, కార్యదర్శి అశోక్, కోశాధికారి జయరాజ్, కమిటీ సభ్యులు నవీన్, సుదర్శన్, జోసెఫ్, రాజ్ కుమార్ , జాన్ వెస్లీ ,మంథని రామగిరి ముత్తారం కమాన్పూర్ పాస్టర్స్ , క్రైస్తవ సోదర ,సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మమతబెనర్జీపై అనర్హత వేటువేసే ప్రభుత్వాన్ని రద్దుచేయాలి

### -కలెక్టరేట్ ఎదుట విశ్వహిందూ పరిషత్ నిరసన



**పెద్దపల్లి, ఏప్రిల్19(నినాదం న్యూస్):** పశ్చిమబెంగాల్లో హిందువులపై జరుగుతున్న దాడుల వెనకున్న ముస్లీములపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్, నాగులమల్యాల సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్వహిందూ పరిషత్ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం పెద్దపల్లి కలెక్టరేటు ముందు నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ పశ్చిమబెంగాల్లో హిందువులకు రక్షణ కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లీములు తీవ్రస్థాయిలో అల్లర్లకు, హింసకు దిగడంతో పాటు హిందువులపై మూకుమ్మడి దాడిచేసి చంపడం జరుగుతుందని ఆందోళన వెలిబుచ్చారు. ఏప్రిల్ 8న లైబ్రరీ సర్వీసెస్ మంత్రి మౌలానాసిద్ధికి నేతృత్వంలో జమాతే ఉలామా సంస్థ ఆధ్వర్యంలో ముషీరాబాద్ జిల్లాలో ఘోరకలి చోటుచేసుకుందన్నారు.

## రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**మంథని ఏప్రిల్ 19( నినాదం న్యూస్):** రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని మండలంలోని అక్కేపల్లి, మహాబూబ్ పల్లి, నగరంపల్లి, పుట్టపాక, శ్రీరాంనగర్, లక్కేపూర్ గ్రామాల్లో శనివారం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మైదుపల్లి కేంద్రాన్ని డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, గుమ్నూరు కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, గాజులపల్లి కేంద్రాన్ని ఆర్టీఐ మెంబర్ మంథని సురేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అనేక విదేశి పర్యటనలు చేస్తూ మన రాష్ట్రానికి అనేక కంపెనీలు, పెట్టుబడులు తీసుకువస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. రైతులకు రైతు భరోసా, రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు దళారుల బారినపడి మోసపోకుండా ఉండేందుకు, ధాన్యం అమ్ముకోవడానికి వెళ్లే దూర భారాన్ని తగ్గించేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలోనే మంత్రి శ్రీధర్ బాబు ఊరూర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు మాచిడి రాజుగౌడ్, ఆకుల రాజబాబు, లెక్కల కిషన్ రెడ్డి, దేవళ్ల విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నక్క నాగేంద్ర, నాయకులు బూడిద శంకర్, మంథని రాకేష్, పోరెడ్డి తిరుపతి రెడ్డి, గద్దల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, రమేష్ బాబు, సాదుల శ్రీకాంత్, తొగరి ఓదెలు, వేల్పుల రాజు, దాది క్రాంతి, పెంటరి రాజు, నరిగె శ్రీను, చాట్లపల్లి సంతోష్, పోయిల గట్టయ్య, పెయ్యాల సురేష్, శంకర్, శీలం ప్రభాకర్, సవాయి గట్టయ్య, హుస్సేన్ భీ, మాదాసి పద్మ. సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికోసం వినతి



**మంథని ఏప్రిల్ 19(నినాదం న్యూస్):** ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవేందర్ ఆధ్వర్యంలో మంథని ఫీల్డ్ అసిస్టెంట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసిల్దార్, ఎంపీడీవో డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వేల్పుల దేవేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గత 20 సంవత్సరాలుగా ఉపాది హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు చాలీచాలని వేతనాలతో జీవితాలను గడుపుతున్నామని మా సేవలను గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఫీల్డ్ అసిస్టెంట్లకు పే స్కేల్ వర్తింపజేస్తూ వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామన్నారు. ప్రభుత్వ హామీని అమలు చేయాలని అలాగే జనవరి మాసం నుండి మూడు నెలలు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని కోరారు.ఉపాధి హామీలో పనిచేస్తున్న మిగతా అన్ని స్థాయిల ఉద్యోగుల మాదిరిగానే ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా ఎఫ్ టి ఈ లుగా కన్వర్ట్ చేసి కనీస వేతనం 25వేల రూపాయలు ఇవ్వాలని విధి నిర్వహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలకి పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధులలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని మండల ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జెట్టి అర్జున్, తూండ్ల రాజమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రమేష్,మొగిలి, ప్రవీణ్ దేవేందర్ రెడ్డి,రమాదేవి పోచయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వంశీకృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం



**పెద్దపల్లి,ఏప్రిల్19(నినాదం న్యూస్):** పెద్దపల్లి పట్టణంలో పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణిలో పదవి విరమణ చేసిన కార్మికులకు140 కోట్ల నిధులు విడుదల చేయించిన ఘనత ఎంపీ వంశీకృష్ణదేనని అనారు.మాజీ కేంద్ర మంత్రి కాక వెంకటస్వామి 35 సంవత్సరాల క్రితం ప్రారంభించిన సింగరేణి కార్మికుల పెన్షన్ పథకం,గతంలో ఉన్న పెన్షన్ సరిపోవడం లేదంటూ పార్లమెంటులో మాట్లాడి సింగరేణిలో పదవి విరమణ పొందిన ప్రతి కార్మికునికి నెలవారీగా రూ,10 వేలు ఇవ్వాలనీ డిమాండ్ చేస్తున్నా ఎంపీ వంశీకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సబ్జాట్ బండారి సునీల్ గౌడ్,గంగుల సంతోష్,బాలసాని సతీష్ గౌడ్,కొండి సతీష్,అడ్డగుంట శ్రీనివాస్,కీర్తి రాజయ్య,బొంకురి కైలాసం,కొమ్ము అభిలాష్ పల్లె ప్రశాంత్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు
- రైతు సంక్షేమమే ధ్యేయంగా కొనుగోలు కేంద్రాలు
- కందునూరిపల్లెలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు,తేమ పేరిట కోతలు విధించకుండా ధాన్యం కొనుగోళ్ళు చేపడు తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు రైతులకు పిలుపునిచ్చారు. శని వారం సుల్తానా బాద్ మండలం కందునూరిపల్లె గ్రామంలో సుల్తానాబాద్ సింగిల్ విండో ఆధ్వర్యం లో దాన్యంకొనుగోలు కేంద్రాన్ని స్థానిక ప్రజా ప్రతిని ధులు నాయకులతో కలిసి ప్రారంభించారు.అనం తరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలకు 5వందల బోనస్ ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ పంటలకు సై తం సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్ అం దించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధాన్యం కొ నుగోలు కేంద్రాల్లో ఎలాంటి తరుగు తేమ పేరిట కోతలు విధించడం లేదని చెప్పారు.ఈకార్యక్రమం లో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పన్నాల రా ములు, పన్నాల తిరుపతి, చిలుక సతీష్, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కమ్మరి, వడ్రంగి పనివారికి ఉచిత విద్యుత్ ఇవ్వాలి

### -విద్యుత్ లోడు పెంపుపై విశ్వకర్మ పరిషత్ హర్షం



**పెద్దపల్లి, ఏప్రిల్19(నినాదం న్యూస్):** కమ్మరి,వడ్రంగి కుల వృత్తుల పని చేసుకునే వారికి 25 హెచ్పి లోడు వరకు విద్యుత్ కెపాసిటీని పెంచడం సంతోషంగా ఉందని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శివపల్లి రాజేషం అన్నారు. శనివారం జెండా కూడలి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో విశ్వకర్మ వృత్తులను కుటీర పరిశ్రమలుగా గుర్తించి, 4వ కేటగిరిలోకి మార్చుచేసి 10హెచ్పి విద్యుత్ కెపాసిటీ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని గుర్తు చేశారు. అదేవిధంగా రైతులకు అందిస్తున్నట్లే కమ్మరి, వడ్రంగి కార్మికులకు ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేసి తమను ఆదుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు గర్రెపల్లి నారాయణ స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్, నారాయణ చారి, నూతినందం, సంపత్, ముమ్మడి స్వామి, శ్రీధర్, శంకర్, రాజేందర్, సుధాకర్, రాజన్న, చారీ, గర్రెపల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో భూ సమగ్ర సమాచారం



**ధర్మారం ఏప్రిల్ 19 ( నినాదం న్యూస్):** ఇకపై గ్రామస్థాయిలో భూ సమగ్ర సమాచారం ప్రతి ఒక్క రైతు చేతిలో ఉంటుందని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు ఈరోజు నంది మేడారం రైతు వేదికలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొని పై విధంగా అన్నారు. గత పాలకులు తీసుకొచ్చిన ధరణి చట్టంతో రైతులు అనేక ఇబ్బందులు పాలయ్యారని ఇబ్బందులు తొలగించడానికి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మండలంలోని బంజరు పల్లె గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ఇందిర మహిళను చేపట్టి ఈరోజు జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైపు అల్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ వైస్ చైర్మన్ లింగయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలి



**మంథని ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్ డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ముత్తారం తహశీల్దార్ ఉద్యమకారులు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు కోసం 2001 నుఏంచి 2014 వరకు అనే పోరాటాలు చేసి, ఆర్థికంగా నష్టపోయామ ని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 250 గజాల ఇంటి స్థలం తోపా టు, 25వేల పెన్షన్, హెల్త్ కార్డులు, బస్, రైలు పాసులు అందించాలనని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యమకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలన్నారు.

# దేశంలో జమిలి.. ఎన్నికలు తక్షణావసరం

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- ఒకే దేశం ఒకే ఎన్నికపై నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో అవగాహన సదస్సు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ శ్రీకృష్ణ గార్డెన్లో వన్నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశం పై మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వక్తగా తీపి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ 'పాలనలో నిరంతరాయత్వాన్ని ప్రోత్సహించడం, విధాన నిర్ణయాల్లో జాప్యాలను నివారించడం, వనరులను వేరువేరు చోట్ల ఉపయోగించాల్సిన అవసరం తగ్గించడం, ప్రాంతీయ పార్టీల ప్రాముఖ్యతను పరిరక్షించడం, రాజకీయ అవకాశాలు పెంపొందించడం, పరిపాలనపై దృష్టిని కేంద్రీకరించడం, ఆర్థిక భారం తగ్గడం' వంటి దేశ ప్రయోజనాలపై కాకుండా వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనేది దేశాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్నికల ఖర్చులను తగ్గించాలనే లక్ష్యంతో దేశంలోని అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే లక్ష్యంతో కేంద్రంలోని ప్రభుత్వం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టడం దానికి దాదాపు 269 మంది ఎంపీలు అనుకూలంగా ఓటు వేయడం ఎంతో శుభపరిణామం అన్నారు. గతంలో 1952, 57, 62, 67 సంవత్సరాల్లో నాలుగు సార్లు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని, జమిలి ఎన్నికలు మనకు కొత్తకాదు' అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈజమిలి ఎన్నికల విధానం ప్రపంచ దేశాలైన స్వీడన్ ,జర్మనీ వంటి దేశాలలో జెమిని ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వన్నెషన్ వన్ ఎలక్షన్ నిర్వహించడం వలన లక్షల కోట్ల ప్రజాధనం వృధా కాకుండా కాపాడడమే కాకుండా ప్రజల, అధికారుల సమయ భారాన్ని కూడా తగ్గించవచ్చని ఆయన వాపోయారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై ఈటల రాజేందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి కొల్లి మాధవి, జయశ్రీ, జిల్లా కార్యదర్శులు గిరివర్ధన్ రెడ్డి, విఘ్నేశ్వర చారి, స్థానిక బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజు, బిక్షపతి యాదవ్, నిజాంపేట కార్పొరేషన్ బిజెపి నాయకులు విజయలక్ష్మి సుబ్బారావు, సుమన్ రావు, డాక్టర్ రాజు, చక్రధర్, సుబ్బారావు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ వృత్తులకు సంబంధించిన మేధావులు, వివిధ అసోసియేషన్ ప్రెసిడెంట్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- రూ.500 రూపాయల బోనస్‌తో పెరిగిన సన్న బియ్యం సాగు
- సన్న బియ్యం పంపిణీతో రేషన్ బియ్యం రీసైక్లింగ్‌కు అడ్డుకట్ట
- రఘునాథపాలెం మండలంలో సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన చేసిన మంత్రి తుమ్మల, కలెక్టర్, సీపీ





**ఖమ్మం, ఏప్రిల్19( నినాదం న్యూస్):** దేశంలో పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా శనివారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో లబ్ధిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పోలీసు కమీషనర్ సునీల్ దత్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూలీ చేసుకునే కుటుంబం నేడు సంతోషంతో సన్న బియ్యం భోజనం చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రేషన్ కార్డుల ద్వారా అందించే దొడ్డు బియ్యం బయట మార్కెట్ లో 10 రూపాయలకు అమ్ముకొని, కూలీ చేసిన డబ్బులతో సన్న బియ్యం కొనుక్కోవాల్సి వచ్చేదని తెలిపారని, ప్రస్తుతం ప్రతి సభ్యునికి ప్రభుత్వం అందించే సన్న బియ్యంతో సంతోషంగా భోజనం చేస్తున్నారని మంత్రి అన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా రైతులకు కూడా లాభం జరగాలని ప్రభుత్వం క్వింటాల్ సన్న ధాన్యంపై మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ చెల్లించి రైతుల నుంచి కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో దిగుబడి అధికంగా వస్తుందని రైతులంతా దొడ్డు బియ్యం మాత్రమే సాగు చేసేవారని, నేడు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కారణంగా 20 శాతం ఉన్న సన్న వడ్ల సాగు ఇప్పుడు 80 శాతం వరకు పండిస్తున్నారని అన్నారు. పేదలు కూడా ధనవంతులు లాగా సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, సన్న బియ్యం పంపిణితో రీసైక్లింగ్ కు అడ్డుకట్ట వేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీ అర్హులకు మాత్రమే అందాలని ఎక్కడా పక్క దారి పట్టకుండా అధికారులు జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని పేదలు సక్రమంగా వాడుకోవాలని మంత్రి కోరారు. అంతకుముందు రఘునాథపాలెం మండలం బూడిదంపాడు -పుటాని తండా జెడ్పి రోడ్డు నుంచి వాంకుడోత్ తండా రోడ్డు వరకు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి రోడ్డు నిర్మాణం, బూడిదంపాడు ఎస్సీ కాలనీ నందు 80 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, ఆర్ అండ్ బి రోడ్డు నుండి బూడిదంపాడు గ్రామం వరకు రూ. 150 లక్షల అంచనాలతో నిర్మించనున్న అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆత్మ చైర్మన్ దిరి శాల చిన్ని వెంకటేశ్వర్లు, వివిపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు, నాయకులు మానుకొండ రాధాకృష్ణ, సాదు రమేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫలితాలేవైనా ఆల్ఫోర్సే ప్రథమం

- జేఈఈ మెయిన్స్‌లో అద్భుత ర్యాంకులు
- చైర్మన్ వీ.నరేందర్ రెడ్డి








**కరీంనగర్, ఏప్రిల్ 19(నినాదం న్యూస్) :** శనివారం రోజున విడుదలైన, జేఈఈ మెయిన్స్ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు విజయ ఢంకా మోగించారని అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, వేయి లోపు 11ర్యాంకులు, రెండు వేయిలు లోపు 21 ర్యాంకులు, ఐదు వేల లోపు 40 ర్యాంకులు, 459 మంది విద్యార్థులు ఐఐటీ అడ్వాన్స్ పరీక్ష కు అర్హత సాధించడం విశేషం. ఎన్ శరణ్య 49వ ర్యాంకు తో మొదటి స్థానం లో నిలువగా పి శ్రీహర్ష 244 ర్యాంక్, ఎన్ అనూరుద్ సాయి 272,డి విశాల్ 329,జె వామిక 350 ర్యాంక్ లు సాధించారని విద్యార్థులు, ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింప జేశారన్నారు. రాబోయే ఐఐటీ అడ్వాన్స్ పరీక్షలో మా విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి ప్రతిష్టత్మక ఐఐటి లో సీట్లు సాధిస్తారని విశ్వాసిస్తున్నని తెలిపారు. ప్రతి సంవత్సరం నీట్ పోటీ పరీక్ష లలో అల్ఫోర్స్ విద్యార్థులు రానిస్తూనందుకు తనకెంతో ఆనందంగా వుందని ఐఐటీ, జెఈఈ, మెయిన్స్ 2025 ఫలితా లో జాతీయ స్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులను, తల్లి తండ్రులనుఇంతటి విజయం సాధించుటకు తోడ్పాడిన అధ్యాయపక బృందానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

NINADAM CINEMA

## శ్రీవారిని దర్శించుకున్న సమంత

**- శుభం చిత్రబృందంతో కలిసి రాక**



స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణంలో రాబోతున్న తాజా చిత్రం 'శుభం'. 'చచ్చినా చూడాల్సిందే' అనేది క్యాప్షన్. ఈ సినిమాకు 'సినిమా బండి'ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా.. హర్షిత్‌రెడ్డి, శ్రీయా కొంతం, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 9 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ట్రాలాలా బ్యానర్‌పై నిర్మాతగా సామ్ ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు న్నాయి. అయితే ఈ సినిమా విజయం సాధించాలని తాజాగా సామ్‌తో పాటు- చిత్రయూనిట్ అంతా కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సామ్‌తో పాటు శుభం చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. సామ్ క్రిస్టియన్ కావడంతో దర్శనంకి ముందు డిక్లరేషన్‌పై సంతకం చేసిన ఆమె అనంతరం స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్ర పటం అందజేశారు.


## ఓటిటిలోకి రానున్న మ్యాడ్‌స్క్వేర్




ఇటీవల విడుదలైన యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ మూవీ 'మ్యాడ్ స్క్వేర్' ఎలాంటి విజయం అందుకుందో చెప్పక్కర్లేదు. ఉగాది కానుకగా మార్చి 28న గ్రాండ్‌గా వరల్డ్ వైడ్ రిలీజైన ఈ మూవీ కామెడీ, లవ్, ఫ్రెండ్షిప్ అంశాలతో యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్..లు హీరోలుగా నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు వసూలు చేసింది. 'మ్యాడ్' మూవీకి కొనసాగింపుగా రూపొందడంతో 'మ్యాడ్ స్క్వేర్' మూవీ పై మొదటి నుండి తెలుగు ప్రేక్షకుల మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఆ అంచనాలకు తగినట్లుగా ముగ్గురు హీరోలు తమ టాలెంట్ తో మంచి టాక్ తెచ్చుకున్నారు. ముఖ్యంగా లడ్డు యాక్టింగ్, కామెడీ టైమింగ్ బాగా ఆకట్టుకుంది. ఎన్టీఆర్ సక్సెస్ మీట్‌కి రావడం కూడా ఈ మూవీకి కొంత హెల్ప్ అయింది. ఇక ఈ చిత్రం థియేటర్స్‌లో రన్‌ని దాదాపు కంప్లీట్ చేసుకోవచ్చింది. దీంతో తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్‌కి రెడీ అవుతున్నట్టుగా తెలుస్తోంది. అయితే ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్నది. ఈ చిత్రం ఈ ఏప్రిల్ 25 నుంచి అలరించేందుకు వచ్చేస్తుంది అని తెలుస్తుంది. అయితే పాన్ ఇండియా భాషల్లో కాకుండా కేవలం తెలుగులోనే ఈ చిత్రం రానున్నట్టు టాక్.

## అనుష్క, ప్రభాస్‌ల జంట ఫోటోలు

**- ఎఐతో రూపొందించినట్లు ప్రచారం**



ప్రభాస్- అనుష్క ఈ జంట పలు సినిమాలలో నటించి బెస్ట్ పెయిర్‌గా మంచి పేరు తెచ్చుకుంది. వారు సినిమాలలోనే కాదు నిజ జీవితంలోను జట్టు కడితే చూడాలని ఎంతో మంది ఫ్యాన్స్ అనుకుంటున్నారు. కొన్నాళ్లుగా వారిద్దరి రిలేషన్ గురించి నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. వారిద్దరు ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్లి పీటలు కూడా ఎక్కబోతున్నా రని ప్రచారం జరిగింది. అంతేకాదు ఇటీవలే ఏఐతో వీరిద్దరి పెళ్లి ఫొటోలను క్రియేట్ చేయడంతోపాటు వారికి పిల్లలు కూడా ఉన్నట్లు సృష్టించారు. ఇలా ప్రభాస్ అనుష్కలకి సంబంధించి నెట్టింట ఏదో ఒక ప్రచారం నడుస్తూనే ఉంటుంది. అయితే తాజాగా ప్రభాస్, అనుష్క క్లోజ్ ఫొటోలని తెగ వైరల్ చేస్తున్నారు. ఇందులో ప్రభాస్ , అనుష్క హగ్ చేసుకున్నట్టుగా ఉంది. ఏఐ సాయంతో ఈ ఫొటోలని రూపొందించినట్టు చెబుతున్నారు. ఇది చూసిన నెటిజన్స్.. ఎందుకు రా ఇలా తయారయ్యారు. ఫేక్ ఫొటోలని క్రియేట్ చేసినందుకు అభిమానులు మండిపడుతున్నారు. ఏది ఏమైన ఈ పిక్స్ మాత్రం సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఇక ఇప్పటికే ఎన్నోసార్లు డార్లింగ్ పెళ్లి గురించిన చర్చ సోషల్ మీడియాలో వైరలయ్యింది. గత పదేళ్లుగా ప్రభాస్ పెళ్లి గురించి ఏదోక వార్త వస్తూనే ఉంది. ప్రభాస్, అనుష్క జోడి తెలుగు చిత్రపరిశ్రమలో సూపర్ హిట్. వీరిద్దరు కలిసి మిర్చి, బాహుబలి చిత్రాలలో నటించి మంచి పేరు ప్రఖ్యాతలు అందుకున్నారు. త్వరలో ప్రభాస్ స్పిరిట్ అనే చిత్రం చేయనున్నాడు. ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఇందులో కూడా అనుష్కని హీరోయిన్‌గా తీసుకున్నట్టు టాక్ నడుస్తుంది. ఇటీవల అనుష్క సోలో హీరోయిన్‌గా సినిమాలు చేస్తుంది. ఇప్పుడు ప్రభాస్‌తో జత కట్టేందుకు సిద్ధమైనట్టు- తెలుస్తుంది.





## ఎవ్వరినీ నొప్పించే ఉద్దేశం లేదు

సన్నీడియోల్ హీరోగా గోపిచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. ఇటీవల విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇందులో ఓ సన్నివేశం విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. రణ్‌దీప్ హుడా కనిపించే సన్నివేశంపై కొన్ని ప్రాంతాల్లో కేసు నమోదు చేశారు. దీనిపై దర్శకుడు తాజాగా స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయడం తమ ఉద్దేశం కాదన్నారు. ఈ సినిమా –ట్రైలర్ కట్‌లోనే ఈ సీన్ ఉంది. దానిపై సెన్సార్ బోర్డ్ ఏ అభ్యంతరం తెలుపలేదు. అయితే సినిమాలో ఈ సన్నివేశం ఉన్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్ బ్లర్ చేయాలని సూచించింది. ప్రేక్షకులు అభ్యంతరం చెప్పకముందే దీన్ని బ్లర్ చేశాం. బ్లాక్‌బస్టర్ సినిమాను ప్రతి ఒక్కరూ చూస్తారని తెలిసినప్పుడు.. వారి మనోభావాలను దెబ్బతీయాలని ఏ దర్శకనిర్మాత సినిమాలు తీయరు. మేం ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటున్నాం. అందుకే దాన్ని తొలగించాం అని తెలిపారు. ఇక ఈ సినిమాలో విమర్శలకు దారితీసిన సన్నివేశాన్ని చిత్రబృందం తొలగించింది. ఆ సీన్ విషయంలో క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేసింది. 'జాట్' చిత్రంలోని ఓ సన్నివేశంపై నెగెటివ్ రియాక్షన్ వచ్చింది. ఆ సీన్ విషయంలో మేం బాధపడుతున్నాం.

## పెళ్లి ఎప్పుడో చెప్పలేను

- దానిపై అంతగా ఆసక్తి కూడా లేదు
- థగ్‌లైఫ్ ప్రమోషన్‌లో నటి త్రిష కామెంట్స్



నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా.. నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు. త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండించారు. పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను. పెళ్లి చేసుకొని విడాకులు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితి నాకు ఎదురుకాకూడదని ఓ సందర్భంలో చెప్పారు. థగ్ లైఫ్' విషయానికి వస్తే.. మణిరత్నం - కమల్ హాసన్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రమే ఇది. సుమారు 38 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రమిది. శింబు, త్రిష కీలక పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ సినిమా నుంచి పెళ్లి సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో చిత్రబృందం పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాన్ ఇండియా స్థాయిలో జూన్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు- చెప్పారు. ఇందులో పాల్గొన్న త్రిష.. థగ్ లైఫ్'లో అవకాశం వచ్చినందుకు సంతోషంగా భావిస్తున్నా. కమల్‌హాసన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ పంచుకోవడం నా అదృష్టం అని తెలిపారు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741